ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 107 పేజీలు : 10+4 వెల : 6.50


హిందూజా గ్రూప్ చైర్మన్ పరమానంద్ కన్నుమూత

డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఊరట

5లో

# 105 సీట్లు గెలుస్తాం



బుధవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

## సిట్టింగ్‌లకే అధికశాతం ఎమ్మెల్యే టిక్కెట్లు

చేసింది చెప్పుకుంటే గెలుపు మనదే

ఎమ్మెల్యేలు పిల్లల కోడి లెక్క ఉండాలి.. అందరినీ కాపాడుకోవాలి

దేశానికి తెలంగాణ రోల్ మోడల్

జూన్ 2 నుంచి 21 రోజులు దశాబ్ది ఉత్సవాల నిర్వహణ

బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే17:** రాష్ట్రంలో మనమే అధికారంలోకి వస్తున్నాం, ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం అక్కరలేదు. సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయి. మనం కచ్చితంగా 95 నుంచి 105 స్థానాలు గెలువబోతున్నాం. నేను చెప్పినట్లు ఎమ్మెల్యేలు అందరూ పనిచేస్తే కచ్చితంగా ప్రతీ ఒక్కరికీ 50వేల కన్నా అధిక మెజారిటీ వస్తుంది' అని బిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెల్లడించారు. మాగ్జిమం (ఎక్కువ శాతం) సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సీట్లు ఉంటాయి. పదేండ్ల కాలంలో మనం అద్భుతమైన ప్రగతిని సాధించాం కాబట్టే ఇవ్వాళ తెలంగాణ మోడల్‌ను దేశం కోరుకుంటుందని సిఎం తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, బిఆర్‌ఎస్ పార్టీ కార్యవర్గం, జెడ్పీ చైర్మన్లు, డిసిసిబి,డిసిఎంఎస్ చైర్మన్లు సహా పలువురు ముఖ్య నాయకులతో కూడిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందు,వచ్చిన పదేండ్ల కాలంలో తెలంగాణ వివిధ రంగాలలో ప్రగతిని వివరించారు. తెలంగాణ వజ్రపు తునక, తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకొని అద్భుతంగా ముందుకు సాగుతున్నామని, ఇవాళ ఏపీ పరిస్థితి ఏంటీ? అని ప్రస్తావించారు. ఈ సందర్భంలో జూన్ 2 నుంచి 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలనునిర్వహించుకుందామని దిశానిర్దేశం చేశారు. దశాబ్దిఉత్సవాలను దేదీప్యమానంగా నిర్వహించాలని ≫2



ఎటపాక మండలంలో బుధవారం జరిగిన ముఖాముఖిలో విజ్ఞాపన పత్రాలు తీసుకుంటున్న గవర్నర్ తమిళిసై

## ఆ 5 పంచాయతీలు మళ్లీ తెలంగాణలో కలపాలి

గవర్నర్ తమిళిసైకి విన్నవించిన ప్రజలు

విభజన సమయంలో అన్యాయం జరిగిందని ఆవేదన

**చింతూరు మే 17 ప్రభాతవార్త:** రాష్ట్రవిభజనలో పోలవరం పేరుతో ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన ఏడుమండలాల ప్రజలకు విభజన శాపం నిత్యం వెంటాడుతూనే ఉంది. 2015, 2016ల్లో ఎటపాక మండలంలోని ఎటపాక, పిచుకలపాడు, పురుషోత్తంపట్నం, కన్నాయిగూడెం, గుండాల పంచాయితీలను తెలంగాణాలో కలపాలనే డిమాండ్ తెరపైకి రావటం,నిరాహారదీక్షలు వంటి ≫2

## కాంగ్రెస్‌కు 100సీట్లు పైనే

కర్ణాటకకు మించిన ఫలితాలు వస్తాయి: సీఎల్పీ నేత భట్టి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే17, ప్రభాతవార్త:** తెలంగాణలో 100సీట్లకు పైగానే గెలిచి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని గురుకుంట, వెంకటేశ్వర తండా గ్రామాల గుండా కొనసాగింది. రాత్రికి అక్కడే బస చేశారు. పలు చోట్ల కార్నర్ మీటింగ్, సభలు ≫2

## ఖరీఫ్‌లో రూ.1.08 లక్షలకోట్ల ఎరువుల సబ్సిడీ

కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,మే 17:** కేంద్ర కేబినెట్ బుధవారం ఎరువుల సబ్సిడీకింద 1.08 లక్షలకోట్ల రూపాయలు మంజూరుచేసింది. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2023:24 ఖరీఫ్ సీజన్‌కుగాను ఈసబ్సిడీని ఆమోదించింది. దీనివల్ల ఎరువుల రిటైల్‌ధరలు పెరగడానికి అవకాశం ఉండదని కేబినెట్ అభిప్రాయం వ్యక్తంచేసింది. కేంద్ర మంత్రిమన్సుక్ మాండవీయ మాట్లాడుతూ 70వేల కోట్లరూపాయలు యూరియా ఎరువుకోసం, 38వేల కోట్లు డిఏపి ఇతర ఎరువులకు సబ్సిడీగా ఇవ్వాలనినిర్ణయించినట్లు ≫2



## తెలంగాణ- ఎపి సరిహద్దులో రోడ్డు ప్రమాదం

ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఆరుగురు కూలీలు దుర్మరణం

8 మందికి గాయాలు

మృతులంతా నల్లగొండ జిల్లావాసులు

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన సిఎం కెసిఆర్

**దామరచర్ల, మే 17 ప్రభాతవార్త:** నిర్లక్ష్యం, అతివేగం ఆరుగురు కూలీల నిండు ప్రాణాలు బలితీసుకోగా మరికొందరిని క్షతగాత్రులుగా మార్చివేసింది. పొట్టకూటి కోసం పొద్దు పొడవక ముందే కూలీకోసం పక్క రాష్ట్రానికి తరలిపోతున్న గిరిజన కూలీల ఆటోను లారీరూపంలో మృత్యువు కబళించింది. బుధవారం తెల్లవారుజామున ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (S-CNG- variant only). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass shade on the vehicle is due to lightning effect. Images used are for illustration purposes only. #As certified by test agency under rule 115(G) of central motor vehicle rule, 1989. Creative visualization. Colors shown may vary from actual body colors due to printing on paper. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.



ఎటపాక మండలంలో బుధవారం గిరిజనులతో కలిసి భోజనం చేస్తున్న గవర్నర్ తమిళిసై

# మళ్లీ తెలంగాణలో కలపాలి

≫ కార్యక్రమాలు చేపట్టినా కలక్రమేళ ఆ సమస్య చల్లారినట్టె కనిపించింది.కాని తాజాగా బుధవారం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళిసై భద్రాచలం పట్టణంలో గిరిజనులతో ముఖముః కార్యక్రమం నిర్వహించారు.దాంతో తమ సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకొని వెళ్ళాలన్న సంకల్పంతో కొందరు ఆదివాసిలు వీలీన మండలాల నుంచి ఆ కార్యక్రమానికి హాజరై విభజనతో తమకు జరిగిన అన్యాయాన్ని అక్కడి వేధికపై వివరించటంతో పాటు గవర్నర్‌కు 5పంచాయితీలతో పాటు ఎటపాక మండలాన్ని తెలంగాణాలో కలిపాలని డిమాండ్ చేశారు.పోలవరం ముంపు పేరుతో ఎపిలో కలిపి,ఖమ్మం జిల్లా నుండి విడదీసి తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు మండలాలను కలిపారు.దాంతో కాకినాడ జిల్లా కేంద్రంతో అనేక అవస్థలు పడటంతో పాటు అనేక సందర్భాల్లో రాష్ట్ర విభజన తెచ్చిన తంటా ఇక్కడి ప్రజలను నేటికి పట్టిపీడిస్తూనే ఉంది. ఇప్పుడు పాకేజిలకు మంగళం పాడటం కోసం ముంపు లేదు,కాంటూరు పాయింట్స్ పేరుతో ముంపు భాధిత గ్రామాల్లో ప్రశాంతత లేకుండా చేశారు. తూర్పుగోదావరి జిల్లా అంటెనే, ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన ప్రజలు పెనం మీద అట్టులా కాగిపోతుంటె ,మళ్ళి జిల్లాల విభజ పేరుతో విలీన మండలాలను పాడేరు జిల్లాలో కలపటంతో ఇక్కడి ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పోయిలో పడ్డట్టు ఉంది.పుట్టినప్పటి నుండి భద్రాచలం పట్టణాన్ని ఆనుకోని విద్య,వైద్యం,ప్రతి పనికి,ప్రతి వ్యాపారాని,ప్రతి పండగగకు పబ్బానికి,షాపింగ్‌కి అన్నంటికి విలీన మండలాల ప్రజల బంధం భద్రాచంతో విడిదీయరానిది.పాలకుల స్వార్ధ ప్రయోజనాల కోసం ఇక్కడి ప్రజలను నట్టేటా పోలవరంలో ముంచటం కోసం పాలకులు ఆడుతున్న నాటకంలో ఇక్కడి ప్రజలు పావులుగా మారారు.పోలవరం పేరుతో సాగదీస్తున్నారు తప్ప ఇది చివరి అంకానికి ఎప్పటికి చేరుతుందో అర్ధం కాని పరిస్దితి. గత ఏడాది వరదలు సృష్టించిన భీభత్సకాండ మరువక ముందే,మళ్ళి జూన్ నెల దెగ్గర పడుతుంది.ఎప్రిల్ ,మే నెలల్లో కురిసిన వర్షాలకే కూనవరం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం రెండు అడుగులు పెరిగింది అని ప్రచారం జరుగుతుంది. గత ఏడాది గోదావరి,శబరి నదులకు వచ్చిన వరద, వేల కుటుంబాలను నిరాశ్రయులను చేసింది.సర్వం కోల్పోయి ,ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతుకు జీవుడా అని బండిని లాగుతున్న ఇక్కడి ప్రజల అంతరాత్మలోకి తోంగి చూస్తె ,కన్నీటి పర్యంతమవుతున్న కళ్ళు,మండిపోతున్న గుండెలు కనిపి స్తాయి.నిజంగా పోలవరం పూర్తి అయ్యిదేప్పుడు.ప్యాకేజి ఇచ్చేది ఎప్పుడు.ప్రతి ఏడాది పోలవరం బ్యాక్ వాటర్ వరదలతో మన బ్రతుకులు చిత్రమేనా అని ప్రతి కుటుంబం భయపడుతుంది.ముంపులో ఉన్న గ్రామాలకు త్వరగా ఆర్ అండ్ ఆర్ చెల్లిస్తె ఎగువ ప్రాంతాలకు వలసపోవటం లేదా ప్రభుత్వం ఇచ్చేకాలనీలకు వెళ్ళటం లేదా దూరపు ప్రాంతాలకు వలసపోయి కొత్త జీవితాన్ని ప్రారంభించటం ఇలా అనేక సవాళ్ళు ఇక్కడి ప్రజల మదిని మెలిపెడుతున్నాయి.గత ఏడాది వరదలను దృష్టిలో పెట్టుకొని ముంపు గ్రామాల్లో ప్రస్తుతానికి సర్వేలు కొనసాగుతున్నాయి.అవి పూర్తి అయ్యేది ఎప్పుడు,ఆర్ అండ్ ఆర్ ఇచ్చేది ఎప్పుడే అనే ప్రశ్న మాత్రం ఇక్కడి ప్రజలను పట్టి పీడిస్తుంది.సరే ఆర్ అండ్ ఆర్ పక్కన పెడితె నిజంగా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్దాయిలో నిర్మాణం పూర్తి అయితే ముంపు మండలాల ప్రజలను ఎన్నో సమస్యలు పట్టి పీడిస్తాయి.ముంపు కారణంగా దాదాపు నాలుగు వీలీన మండలాల్లో సగభాగం పోలవరం ముంపులో కనుమరగవుతుంది. దాంతో మునిగిన వాళ్ళు గ్రామాలను ఖాళీ చేసి వెళ్ళిపోతారు. ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ఇస్తె కొంతలో కొంతైనా వారి జీవితాలకు చేదోడు వాదోడుగా నిలిచి ఎక్కడికో వలస పోతారు.మరి మిగిలిన గ్రామాల పరిస్దితి ఆగమ్య గోచరమే.అదేంటి మునగని గ్రామాల పరిస్దితి ఆగమ్యగోచరం ఎంటా? అనుకుంటున్నారా ?వరదలు వస్తేనే రరహదారులన్ని నీటమునిగి రవాణ వ్యవస్ద దెబ్బతింటుంది.మరి ప్రాజెక్టులో నీళ్ళు నిలిపి ఉంచితె ఎక్కడ నుండి ఎక్కడి వెళ్ళాలన్న ఖచ్చితమైన రహదారి సౌకర్యం ఉండదు.పడవలు,లాంచీలు ఎక్కటం,వాగులు వంకలు ,మునిగిన ప్రాంతాలు దాటటం గమ్యం చేరటం అనేది సర్వసాధారణంగా జరిగే అంశం.అంటె ఇప్పుడు ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి ఎంత సునాయసంగా రహదారి సౌకర్యం ఉందో ప్రాజెక్టులో నీళ్ళు నింపితె రహదారి సౌకర్యం అంత కఠినంగా ఉంటుంది. ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా ,మారుమూల ఉన్న పోలవరం ముంపులేని కుగ్రామాలు అవకాశం కలిసి వస్తె అభివృద్ధి వైపు పరుగులు పెడతాయి.కాని సుమారు 2లక్షల మంది జనాభా ఉన్న చింతూరు ,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక మండలాల్లో సగ భాగం ఖాళీ అయితె దాదాపు అభివృద్ధి కుంటుపడినట్టె .రాష్ట్ర విభజన పేరుతో తెలంగాణా నుండి విడిపోయిన నాలుగు మండలాల్లో చలా గ్రామాల మద్య ఎటువంటి సౌకర్యాలు లేకుండా పోతాయి.ఆ గ్రామాల కోసం కిలోమీటర్ల కొద్ది వంతెనలు నిర్మించే పరిస్దితి ఉండదు. ఇక్కడ గ్రామాలు ఉన్నాయి,అటవిప్రాంతం ఉన్నది తప్ప భారీ పరిశ్రమలు లాంటివి లేవు.అలాంటి పరిస్దితిల్లో వందల వేలకోట్లు వెచ్చించి ముంపులో మునిగిన గ్రామాలు పోను మిగిలిన గ్రామాలకు పూర్వ వైభవం కల్పించటం అనేది ప్రభుత్వాలకు కూడా సాధ్యం అయ్యే పరిస్దితి కాదు.భద్రాచలం నుండి చింతూరుకు 65కిలోమీటర్లు ,పోలవరంలో చింతూరు మునిగిపోతె భద్రాచలం నుండి సుమారు 12కిలోమీటర్లు చింతూరు వైపు,చింతూరు నుంచి భద్రాచలం వైపు 12కిలోమీటర్లు రహదారి మొత్తం మునిగి పోతుంది.అంటె ఎటువంటి రహదారి సౌకర్యం కూడా కష్టమే.చింతూరు ఆనుకొని ఎగువ గ్రామాలు ఉంటాయని కొందరి భావన,కాని చింతూరుకు 41.5కాంటూరు పాయింట్ వర్తిస్తె మరి ఎగువ ప్రాంతానికి 45.1కాంటూరు పాయింటె వర్తిస్తె అప్పుడు ఆ ప్రాంతాలు కూడా జలసమాదే.కాబట్టి పోవలరంలో పూర్తి స్దాయిలో నీటిని నిల్వచేసే వరకు పూర్తి స్దాయిలో ఎంజరుగుతుంది అనేది స్పష్టం అయ్యేది.అయితె ముంపు ప్రాంత ప్రజలకు మాత్రం పొలవరం పెద్ద శాపమే.అయితె భద్రాచలం నుంచి పెద్దగా ముంపుకు గురికాని 5పంచాయితీలను తిరిగి తెలంగాణాలో కలపాలనే డిమాండ్‌లో కూడా వాస్తవమే ఉంది.ప్రజలకు సౌకర్య వంతంగా భద్రాచలం పట్టణం దగ్గరగా ఉండటం,విద్య ,వైద్యం,వ్యాపారం అనే సౌకర్యాలు భద్రాచలంలో అక్కడి ప్రజలకు చేరువలో ఉండాలని కోరుకోవటంలో తప్పులేదు.దాంతో పాటు భద్రాచలం పట్టణం ఎటువిస్తరించాలన్న ఈ 5పంచాయితీలతో కలుపుకొని ముందుకు పోతె అక్కడ మరింత అభివృద్ధికి చేరువ అవ్వవచ్చు అనేది అక్కడి ప్రజల వాదన.పాలకులు వాస్తవాలు పరిశీలించి ప్రజలకు, ఇబ్బంది కలగకుండా వారి జీవితాలు సాఫీగా సాగించటానికి అనువైన పరిస్దితులు కలిపించగలిగితె అదే పదివేలు.ఆ ఆలోచనతోనే తమ గోడును తెలంగాణా గవర్నర్ ముందు వాపోవటం హర్షించదగ్గ పరిణామమే.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 746918
2nd Prize Rs.7000/- 46827
3rd Prize Rs.3500/-
36839 56683 60272 61240 68927
73837 77296 78643 79598 92545
4th Prize Rs.200/-
0389 2065 2621 2901 3405 4846 6246
6815 7467 7796
5th Prize Rs.100/-
0880 1507 2206 2798 3187 3794 4429
4456 7132 7262
6th Prize Rs.50/-
0091 1214 2576 4369 5290 6607 8898
0246 1396 2640 4410 5296 6609 8921
0331 1514 2704 4491 5343 6714 9109
0335 1646 2853 4504 5508 6756 9192
0360 1732 2935 4520 5516 7149 9295
0379 1769 2965 4541 5746 7376 9397
0499 1790 2966 4566 5866 7480 9491
0565 1842 3236 4605 6092 7708 9554
0635 1893 3240 4619 6244 7791 9692
0996 1957 3269 4653 6321 7850 9702
1034 1998 3348 4763 6348 8045
1053 2260 3412 5194 6370 8350
1085 2265 3709 5199 6458 8419
1095 2370 4099 5278 6481 8461
1182 2502 4319 5282 6588 8528

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 128543
2nd Prize Rs.7000/- 60570
3rd Prize Rs.3500/-
08394 28078 41338 43399 50788
66052 67466 78611 87808 99519
4th Prize Rs.200/-
0921 1544 2061 2174 4243 5482 6344
8456 8472 8885
5th Prize Rs.100/-
1832 3343 4434 5173 6050 7568 8296
8658 9402 9606
6th Prize Rs.50/-
0047 1391 2497 4052 5983 7017 8508
0068 1497 2542 4088 6010 7200 8527
0072 1456 2577 4379 6128 7211 9019
0188 1500 2621 4384 6185 7236 9056
0348 1501 2802 4473 6210 7308 9292
0463 1581 2965 4474 6266 7358 9445
0567 1712 3055 4481 6286 7558 9485
0594 1718 3133 4799 6392 7754 9657
0747 1758 3217 5266 6400 7845 9898
0750 1867 3359 5348 6447 8115 9925
0759 1882 3561 5496 6578 8282
0929 2049 3788 5561 6767 8326
1085 2063 3814 5679 6813 8370
1260 2271 3905 5723 6988 8485
1323 2409 3972 5859 7000 8496

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 996197
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
14813 14910 38908 39058 54424
54783 56824 57750 70389 79685
4th Prize Rs.200/-
0810 2338 2965 3307 4023 5340 5537
5574 6543 6756
5th Prize Rs.100/-
0785 1310 1450 1471 2548 2793 4815
8002 8038 9281
6th Prize Rs.50/-
0066 2166 3681 4894 6084 7551 9001
0196 2202 3688 4924 6305 7633 9098
0339 2489 3808 4934 6351 7674 9156
0447 2505 4049 5037 6401 7732 9188
0598 2554 4125 5080 6443 7815 9287
0876 2579 4207 5398 6494 7856 9496
0931 2839 4257 5401 6549 7865 9583
0938 2872 4315 5598 6553 7883 9646
1043 2891 4346 5636 6608 8042 9678
1080 3022 4435 5649 7006 8225 9922
1209 3138 4455 5786 7079 8298
1632 3232 4542 5840 7300 8441
1658 3238 4805 5847 7323 8734
1686 3266 4822 5892 7333 8761
1837 3670 4828 6055 7420 8789

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 115720
2nd Prize Rs.7000/- 55657
3rd Prize Rs.3500/-
10844 13814 21375 22108 33022
52348 57575 91593 92690 96622
4th Prize Rs.200/-
1417 1958 2889 3792 5074 5282 5718
5865 8340 8707
5th Prize Rs.100/-
0954 1660 1901 2104 3460 3994 4238
6044 7126 8793
6th Prize Rs.50/-
0195 1878 2865 4281 6119 6937 8243
0233 1881 3011 4380 6173 7053 8463
0332 1891 3116 4538 6240 7201 9156
0354 2109 3182 4630 6262 7293 9372
0491 2154 3227 4830 6322 7309 9422
0651 2235 3254 5199 6504 7410 9425
0854 2243 3256 5260 6525 7516 9500
0944 2346 3382 5413 6561 7670 9687
1090 2489 3456 5692 6642 7747 9860
1103 2630 3494 5742 6677 7923 9908
1227 2683 3622 5900 6708 7942
1308 2727 3876 5981 6736 8073
1557 2787 3912 6017 6799 8135
1591 2793 3917 6077 6836 8190
1640 2837 4139 6098 6879 8209

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 369283
2nd Prize Rs.7000/- 78014
3rd Prize Rs.3500/-
08330 35161 41981 45457 61230
67539 79375 81349 87329 97309
4th Prize Rs.200/-
1122 4135 5763 6101 6480 6535 7501
7966 7990 8176
5th Prize Rs.100/-
0497 2165 4503 4618 4662 8840 9026
9223 9766 9874
6th Prize Rs.50/-
0032 1635 3455 4687 6125 7672 9079
0328 1726 3464 4710 6183 7825 9115
0499 1898 3594 4715 6193 8145 9165
0539 1983 3676 4804 6313 8203 9464
0605 2209 3745 4839 6330 8304 9471
0619 2269 3749 5002 6669 8343 9493
0979 2407 3803 5030 6691 8396 9704
1087 2425 4170 5048 6701 8505 9718
1137 2443 4209 5071 6849 8553 9775
1310 2610 4221 5182 6887 8721 9949
1323 2772 4276 5345 6958 8801
1403 2911 4311 5509 7465 8857
1538 3145 4356 5683 7536 8862
1606 3217 4619 5819 7607 8943
1614 3325 4621 5943 7610 9004

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 963665
2nd Prize Rs.7000/- 92616
3rd Prize Rs.3500/-
00610 05825 16144 18815 25307
31129 65483 80697 83465 97145
4th Prize Rs.200/-
0019 0139 0961 1802 3272 7980 8978
9423 9602 9620
5th Prize Rs.100/-
0821 1219 2089 3705 7076 7799 8052
8719 9406 9569
6th Prize Rs.50/-
0054 1305 3455 4494 5786 7662 9159
0168 1410 3531 4572 5851 7664 9193
0255 1456 3576 4665 5880 7943 9456
0256 1596 3758 4698 5910 8019 9553
0393 1903 3779 4866 6208 8051 9680
0405 2069 3810 4880 6348 8139 9747
0452 2147 3904 4936 6580 8203 9803
0470 2237 3943 5163 6633 8241 9860
0484 2273 3978 5207 6694 8263 9973
0661 2434 4016 5358 6896 8279 9981
0664 2666 4198 5389 6898 8411
0931 2966 4404 5413 6946 8445
1102 3142 4416 5536 7626 8700
1181 3378 4423 5587 7639 8741
1254 3417 4475 5628 7661 9109

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 524240
2nd Prize Rs.7000/- 97894
3rd Prize Rs.3500/-
20442 27924 35281 35694 40042
61979 62790 63903 71515 91893
4th Prize Rs.200/-
0339 0957 1888 2512 3222 4579 8441
8765 9167 9370
5th Prize Rs.100/-
1354 1859 2942 4879 6406 6609 6622
7327 9580 9904
6th Prize Rs.50/-
0100 1419 2657 3708 5055 6935 8471
0134 1447 2724 3825 5442 6974 8638
0149 1539 2819 3831 5491 7336 8651
0285 1615 2889 3909 5497 7404 8802
0370 1678 2929 4038 5607 7420 9188
0376 1792 3068 4155 5829 7425 9268
0390 1858 3178 4204 5851 7458 9291
0427 1946 3421 4311 5931 7711 9299
0455 2316 3520 4325 6059 7780 9342
0518 2328 3551 4367 6295 7961 9631
0661 2367 3567 4560 6349 8029
0666 2395 3582 4598 6671 8049
0717 2427 3621 4769 6711 8259
0742 2434 3629 4790 6908 8338
1222 2485 3662 5005 6911 8456

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 679517
2nd Prize Rs.7000/- 22860
3rd Prize Rs.3500/-
01531 06837 09775 30875 43884
46883 63924 66761 67566 94539
4th Prize Rs.200/-
2068 2258 2469 2552 3204 3353 3661
4214 6330 9716
5th Prize Rs.100/-
0014 0271 1392 1608 2435 2692 3453
7249 8987 9057
6th Prize Rs.50/-
0164 1197 3308 4589 5708 7324 8618
0231 1683 3561 4634 5784 7355 8923
0282 1792 3600 4637 5852 7571 9237
0456 1865 3790 4644 6008 7687 9367
0504 1888 3882 4656 6080 7784 9369
0538 2310 3934 4842 6297 7852 9378
0551 2359 4089 4845 6444 7917 9489
0645 2414 4113 4913 6479 8022 9616
0678 2568 4193 4975 6501 8058 9621
0763 2597 4203 4986 6593 8081 9955
0905 2598 4275 5126 6659 8254
0921 2615 4326 5204 6954 8458
0978 2952 4331 5380 7124 8470
0982 3143 4415 5461 7132 8527
1022 3165 4525 5677 7164 8540

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 768117
2nd Prize Rs.7000/- 52928
3rd Prize Rs.3500/-
13938 29065 29255 30169 31287
62668 64683 67758 68248 87407
4th Prize Rs.200/-
0156 0997 1810 2751 3101 4624 4626
4779 5573 6284
5th Prize Rs.100/-
4173 4296 4589 5031 5433 5951 7441
7752 7807 9766
6th Prize Rs.50/-
0107 1959 3400 5247 6382 7945 9456
0117 2070 3416 5253 6480 8088 9471
0140 2252 3433 5351 6604 8128 9518
0327 2323 3447 5556 6651 8137 9548
0385 2335 3540 5649 6735 8339 9607
0442 2730 3569 5677 6753 8483 9695
0571 2733 3783 5681 6798 8739 9717
0684 2749 3956 5807 6882 8907 9807
0767 2789 4219 5952 7009 8981 9815
1158 2946 4343 6021 7010 9226 9865
1349 3003 4559 6028 7206 9273
1506 3082 4631 6140 7317 9282
1830 3107 4939 6295 7576 9291
1848 3235 5126 6328 7627 9306
1855 3385 5132 6344 7660 9330

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 136134
2nd Prize Rs.7000/- 63204
3rd Prize Rs.3500/-
20200 22837 30096 36142 41100
61345 63016 76341 85035 86271
4th Prize Rs.200/-
1240 2055 2561 3567 3697 4100 6870
7790 8508 9321
5th Prize Rs.100/-
2192 2568 2937 5767 5892 6502 6539
7337 8989 9871
6th Prize Rs.50/-
0020 1360 2112 4375 6209 7640 9281
0055 1408 2138 4392 6445 7670 9330
0252 1426 2304 4563 6601 7735 9381
0282 1443 2306 4644 6648 7979 9484
0362 1522 2505 4770 6673 8024 9678
0425 1580 2630 4781 6872 8094 9705
0492 1598 3222 4819 6979 8245 9796
0611 1607 3394 5031 6981 8411 9899
0672 1684 3487 5226 7070 8529 9901
0699 1766 3800 5516 7113 8659 9919
0785 1919 3954 5759 7247 8660
0875 1932 3957 6045 7308 8698
0958 2033 4032 6143 7438 8811
1000 2050 4259 6152 7630 8935
1309 2107 4282 6194 7637 9019

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 795238
2nd Prize Rs.7000/- 84411
3rd Prize Rs.3500/-
16206 27721 38920 49426 51141
62335 73252 84628 84984 95600
4th Prize Rs.200/-
0453 1023 1055 1089 2966 3515 4955
5851 8199 8979
5th Prize Rs.100/-
0162 0758 2406 3953 4318 4837 5608
6850 9259 9961
6th Prize Rs.50/-
0063 1366 3344 4808 5865 7670 9053
0147 1433 3347 4859 5873 7696 9083
0187 1841 3355 4958 6142 7702 9155
0394 1914 3451 5120 6279 7902 9163
0429 1922 3469 5207 6379 7952 9218
0473 1993 3850 5247 6396 8003 9585
0485 2048 3915 5330 6968 8081 9592
0599 2331 4197 5493 7117 8097 9703
0631 2478 4244 5503 7129 8130 9730
0645 2684 4274 5668 7199 8184 9892
0820 2729 4298 5768 7247 8496
0971 2916 4376 5794 7275 8635
1020 2992 4492 5813 7300 8722
1279 3009 4665 5824 7430 8844
1355 3333 4691 5858 7517 8994

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 859712
2nd Prize Rs.7000/- 72828
3rd Prize Rs.3500/-
15411 15841 26849 37404 48448
59546 61205 72278 83326 94623
4th Prize Rs.200/-
0246 1132 1426 5320 6208 6286 6896
7912 8905 9998
5th Prize Rs.100/-
0191 0579 1681 3538 5374 5872 8505
9233 9722 9729
6th Prize Rs.50/-
0164 1383 2519 3826 5288 7388 8772
0199 1446 2585 3858 5473 7396 8875
0259 1492 2599 3955 5653 7424 9003
0263 1516 2734 4030 5955 7562 9019
0312 1523 2835 4181 6326 7577 9295
0406 1673 2989 4272 6415 7653 9466
0576 1798 3120 4281 6434 7742 9521
0781 1824 3251 4479 6525 7832 9693
0795 1858 3387 4550 6687 7859 9827
0849 1994 3411 4692 6766 8125 9898
0943 2175 3461 4707 6767 8147
1097 2213 3534 4711 7108 8228
1155 2255 3626 4884 7294 8268
1214 2317 3671 5121 7305 8358
1247 2404 3802 5175 7374 8452

# 105 సీట్లు గెలుస్తాం

≫ పిలుపునిచ్చారు. ఎట్లున్న తెలంగాణ ఎట్లయింది? అన్న విషయాన్ని ప్రజలకు కండ్లకు కట్టినట్లు వివరించాల్సిన బాధ్యత అందరి మీదా ఉన్నదని సిఎం తెలిపారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో ఎమ్మెల్యేలు,ఎంపీలు,జెడ్పీ చైర్మన్లు ఇలా అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.

సూర్యపేట,కామారెడ్డిలో లేదా మరో తెలంగాణ ప్రాంతంలో సభలు పెట్టుకుంటే వేలాది మంది మన ప్రజలు రావడం సహజం కానీ,మహారాష్ట్రలోనూ అదే తరహాలో ప్రజలు మనకు బ్రహ్మరథం పడుతున్నారంటే దానికి బలమైన కారణం మనం ఆచరించి చూపిన మోడల్, దీన్ని మనం బాగా చెప్పుకోవాలని సిఎం పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. మహారాష్ట్ర తెలంగాణను చూసి ఆశ్చర్యపడుతుందని, ఔరంగాబాద్‌లో ఒక ఐఏఎస్ ఆఫీసరే తెలంగాణ మాడలే శరణ్యమని బహిరంగ ప్రకటన చేశారని తెలిపారు. రైతు వేదికలు అపూర్వమైన వేదికలని, వాటి గొప్పతనాన్ని చాటి చెప్పాలని, దేశంలో ఎక్కడా లేనివిధగా 1001 గురుకులాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎమ్మెల్యేలు పిల్లల కోడి లెక్క ఉండాలె. అందరినీ కాపాడుకోవాలి అని సూచించారు. ప్రజలను మంచిగ చూసుకోవాలని, మన శక్తిని ఏకీకృతం చేయాలని,అందరితో ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలన్నారు. కులం,మతం మీద ఏ పార్టీ గెల్వదు,అన్ని మర్గాలను సమాన దృష్టితో చూస్తున్నాం, అదే మన విజయ రహస్యం, ఇష్యూబేస్‌గా పోవాలె కానీ చిల్లరమల్లర విషయాలమీద కాదు. అంశాలవారీగా రాజకీయం చేయాలి,.కుత్సిత మనసుతో రాజకీయం చేయకూడదన్నారు. ఉద్యమ సమయంలోనే చెప్పిన తెలంగాణ ధనిక అవుతుందని, నూటికి నూరుపాళ్ల ధనిక రాష్ట్రంగా అవతరించినం అని చెప్పారు. రాష్ట్రంలో 3400 గిరిజన తండాలు గోండుగూడెలాను గ్రామ పంచాయతీలుగా చేసుకున్నామన్నారు. నేను ప్రతిదీ కీన్‌గా వాచ్ చేస్తున్నా, ఇవ్వాళ ఏపీ పరిస్థితి ఏంటీ? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఇప్పటికే 56 లక్షల 44వేల ఎకరాలలో నాట్లు పడ్డాయి. మిషన్ కాకతీయతో భూగర్భ జలాలు అద్భుతంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలోని 30లక్షల బోర్లకు కొదవలేని నీరందని, ఊరూరా చెరువుల పండు చేయాలన్నారు. నడి ఎండకాలంలో చెరువులు,చెక్‌డ్యామ్‌లు మత్తడి దుంకుతున్నయ్ అని పేర్కొన్నారు.

రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం కోరినా పెట్టలేదని, మనకు రూ.25వేల కోట్ల నష్టం వచ్చినా రైతుల కోసం మన నిలబడాలని అనుకున్నమని,ఇది రైతుల పట్ల మనకు ఉన్న కమిట్మెంట్ అని ఈ విషయాన్ని ప్రజలకు చెప్పుకోవాలన్నారు. సింగరేణి తెలంగాణ కొంగు బంగారం అని, పదేండ్ల కింద రూ.12వేల టర్నోవర్ ఉంటే ఇప్పుడు రూ.33 నుంచి 34వేల కోట్లకు చేరిందని, ఈ విషయాన్ని సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు చెప్పాలన్నారు. సమైక్య పాలకుల తెలివి తక్కువతనంతో సింగరేణికి లోన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సింగరేణి మొత్తం తెలంగాణ తీసుకుంటదని అడిగితే మోడీ ఇవ్వడంలేదన్నారు. 10 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఇసుక మైనింగ్ ద్వారా కేవలం రూ.36 కోట్లు వస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేవలం 5 ఏండ్ల కాలంలోనే రూ. 5600 కోట్ల ఆదాయం వచ్చిందని, ఈ ఘనతను చెప్పుకోవాలన్నారు.మన బాసులు తెలంగాణ ప్రజలే, వాళ్లే మనకు భగవద్గీత,వేదం అన్నీ తెలంగాణ ప్రజలే అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.10వేలు ఇస్తామని చెప్పినం ఇస్తున్నం ఇది చరిత్ర దేశంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని పని,దీన్ని మనం చెప్పుకోవాలె అని చెప్పారు. వడగండ్ల వాన,అకాల వర్షాల నుంచి రైతులను శాశ్వతంగా ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. సీజన్ అడ్వాన్స్‌మెంట్ చేయాలని, దీనిపై విస్తృతంగా రైతుల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. మార్చి 31 లోపల వరికోతలు పూర్తి కావాలని,పైగా మార్చి 31 లోపల కోత కోసిన వరి పైరుకు నూక రాదన్నారు. కల్తీ విత్తనాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నదనే విషయం చాలా స్పష్టంగా తెలియజేయాలని, కల్తీలకు పాల్పడితే పీడీయాక్టులు పెడుతున్నామని, రైతులను మోసం చేసిన వారిని ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్న సంకేతాలు చాలా బలంగా వెళ్లాలన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్య సమితి ప్రశంసించిన విషయాన్ని సిఎం కెసిఆర్ గుర్తు చేశారు.



బుధవారం అమెరికాలో కెటిఆర్‌కు స్వాగతం పలుకుతున్న ప్రవాస తెలంగాణవాసులు

# కాంగ్రెస్‌కు 100సీట్లు పైనే

≫ నిర్వహిస్తూ ముందుకు సాగారు. ఎక్కడికక్కడ భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కర్ణాటకకు మించి ఫలితాలు తెలంగాణలో వస్తాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం అంటూ ధీమా వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కృష్ణా నీటిని సద్వినియోగం చేసుకోలేదన్నారు. తెలంగాణ కావాలని కొట్లాడిందే నీళ్ల కోసమని కృష్ణానది నుంచి అదనంగా నీళ్లు తెచ్చుకోలేక పోయారని విమర్శించారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీని కుట్ర పూరితంగా, ప్రజాస్వామ్య విరుద్ధంగా పంపించారని ఆరోపించారు. దీనికి ఫలితమే కర్ణాటక ప్రజలు చూపించారని, బీజేపీని రాష్ట్రం నుంచే బహిష్కరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని హామీ ఇచ్చారు. యాత్రలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎమ్మెల్యే ఎర్రశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలో బుధవారం జరిగిన పాదయాత్రలో వృద్ధురాలితో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

# రోడ్డు ప్రమాదం

≫ ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో జరిగిన ఈ ప్రమాదంలో బాధితులంతా నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం నర్సాపురం గ్రామానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి... నర్సాపురం గ్రామానికి చెందిన 23 మంది కూలీలు ఆటోలో ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తులిపాడు గ్రామానికి మిర్చితోటలో పని చేసేందుకు బయలుదేరి వెళుతుండగా ఏపి సరిహద్దు గ్రామమైన పొందుగల వద్ద తెల్లవారుజామున 4.30 ప్రాంతంలో ఎదురుగా వేగంగా వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టడంతో 5గురు అక్కడికక్కడే మృతి చెందారు. వారిలో మాలోతు కవిత(30), భూక్యా పద్మ(26), భూకా ్యసోని (50), ఇస్లావత్ మంజుల (25), పడిక్య సక్రి(35)లు కాగా తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులలో ఆస్పత్రికి తరలిస్తుండగా ఇస్లావత్ పార్వతి(40) మృతి చెందింది. ఆటో డ్రైవర్‌వాజ్యతోపాటు మరో 7గురు గాయాలపాలు కావడంతో క్షతగాత్రులను ఏపిలోని గురజాల, తెలంగాణలోని మిర్యాలగూడకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ తీవ్ర దుర్ఘటనపై స్పందించిన ముఖ్యమ ంత్రి కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడంతోపాటు మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, క్షతగాత్రులకు రూ.1లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

**పలువురి నేతల పరామర్శ**

ప్రమాద సంఘటనపై స్పందించిన పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు మృతుల కుటుంబాలను పరామర్శించి సంతాపం వ్యక్తంచేయగా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను పరామర్శించారు.వారిలో స్థానిక ఎమ్మె ల్యే భాస్కర్‌రావు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై విచారించారు. అనంతరం గురజాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని బాధితులను, మృతదేహాలను పరిశీలించారు. అప్పటికపుడు ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేయడంతోపాటు క్షతగాత్రులకు అయ్యే ఖర్చంతా తాను భరిస్తా నని భరోసా ఇచ్చారు. మెరుగైన చికిత్స అందించాల్సిందిగా వైద్యులను కోరారు. ఈ దుర్ఘటనపై ముఖ్యమ ంత్రితో నేరుగా మాట్లాడి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంలో సఫలీకృతమయ్యారు. వీరితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకు లు కుందూరు జానారెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి చనిపోయిన కుటుంబానికి రూ.15వేలు, గాయాలపాలైన వారికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేయడంతోపాటు ఏపిలోని గురజాల ఎమ్మెల్యే కాసు కృష్ణా రెడ్డితో కలిసి బాధితులకు న్యాయం చేయాలంటూ ఏపి ఉన్నతాధికారులతో మాట్లాడారు. డిసిసి అధ ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి సంఘటనా స్థలానికి, గురజాల ఆస్పత్రికి చేరుకొని బాధితులను పరామర్శించడంతోపాటు బిఎల్ఆర్ మృతుల కుటుంబాలకు రూ.10వేల చొప్పున పరిహారం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి నర్సా పురం గ్రామానికి చేరుకొని బాధితుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున పరిహారం అందజేశారు.

**నర్సాపురంలో విషాద ఛాయలు**

కూలీపనులు చేసుకునేందుకు వెళుతూ 6గురు మృత్యువాత పడటం, మరో 8మంది క్షతగాత్రులు కావడంతో నరా ్సపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. కూలీ చేసుకొని జీవించే వద్య సక్రికి ఇద్దరు ఆడపిల్లలు పెళ్లీడుకు ఎదిగి ఉండటంతో వారి పరిస్తితి అగమ్యగోచరంగా మా రింది. భూక్య పద్మ, ఇస్లావత్ మంజులలకు 10 ఏళ్లలోపు పిల్లలు ఉండటంతో ఆలనాపాలన చూసే తల్లులుమృతి చెందటంతో ఆ కుటుంబ రోదన చూపరులను సైతం కంట తడి పెట్టిస్తుంది.

**ఈ ఘోరానికి బాధ్యులు ఎవరు**

ఈ ఘోర ప్రమాదానికి కేవలం నిర్లక్ష్యమే కారణంగా కనిపిస్తుంది. పొట్టకూటి కోసం వలస కూలీ కోసం బయలు దేరిన వారు మృతు ్యవు వెంటాడుతుందని తెలియక 4గురు ఎక్కాల్సిన ఆటోలో 22 మంది కిక్కిరిసి వెళ్లడం వారినిర్లక్ష్యమా..? బండి కిస్తీలు చెల్లించేందుకు తప్పని తెలిసినా ఆటోలో పరిమితికి మించి తీసుకు వెళ్లడం ఆటోవాళ్ల నిర్లక్ష్యం... జరిమానాలు విధించడమే తప్ప ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను అరికట్టలేని పోలీస్, ఆర్టీఏ అధి కారుల నిర్లక్ష్యమా...? సుదూర కాలం ప్రయాణం చేస్తూ విశ్రాంతి లేకుండా మితిమీరిన వేగంతో నిద్ర ముంచుకు వస్తున్నా నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వెరసి ఘోర దుర్ఘటనలో 6గురు చనిపోగా మరో 8మంది గాయాలపాలై కుటుంబాలకు తీరని వ్యధను మిగిల్చారు.

## వారం - వర్జ్యం

18-5-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
చతుర్దశి రా.09-05; అశ్వని ఉ.07-14
వర్జ్యం సా.04-46 ల 06-21
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రతికూలతలుంటాయి.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**మిథునం:** ఉన్నతాధికారం లభిస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**వృశ్చికం:** వాహన యోగం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**కుంభం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఓర్పు అవసరం.

**మీనం:** శుభ వార్తలు వింటారు. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎరువుల సబ్సిడీ

≫తెలిపారు. దీనివల్ల ఖరీఫ్‌సీజన్‌లో 12కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. మొత్తం 1.08 లక్షలకోట్లు ఎరువుల సబ్సిడీగా ఈ సీజన్‌లో అంటే ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో వ్యయం చేస్తామన్నారు. దీనివల్ల ఎరువుల రిటైల్ ధరల్లో ఎలాంటి మార్పులుండవని చెప్పారు. ప్రస్తుతం యూరియా బస్తా 276 రూపాయలు, డిఏపి 1350 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు.

# భద్రాద్రిలో గవర్నర్ పర్యటన ప్రశాంతం

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళసై

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఆదివాసీలతో గవర్నర్ ముఖాముఖి కార్య క్రమంలో పాల్గొనడానికి మంగళవారం రాత్రి బూర్గం పహాడ్ మండలం ఐటీసీ పీఎస్‌పీడీ గెస్ట్‌హౌస్‌కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. గవర్నర్ పర్యటనలో భాగం గా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ నుండి మంగళవారం బయలుదేరి రాత్రికి రైలు మార్గం ద్వారా కొత్తగూడెం చేరుకున్నారు. గవర్నర్ రాక సందర్భంగా భద్రాద్రికొత్త గూడెం జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా రోడ్డు మార్గం ద్వారా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరురాలికి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, జేసీ, స్థానిక తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, తదితరులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం ఐటీసీ గెస్ట్‌హౌస్ నుండి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకుని రామయ్యను దర్శించుకున్నారు. దేవస్థానానికి చేరుకున్న గవర్నర్ తమిళసైకు దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి ఎల్.రమాదేవీ, భద్రాచలం ఆర్‌డీవో రత్నక ళ్యాణి, దేవస్థాన అధికారులు,అర్చకులు పూర్ణకుంభంతో మేళతాళాలు, దేవస్థానం ఆవరణంలోకి చేరుకున్న గవర్నర్ ముందుగా ధ్వజపీఠాన్ని దర్శించుకున్నారు. అంత రాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చుకున్నారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపం డితులు వేదాశీర్వ చనం అందజే శారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.రమాదేవీ శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి జ్ఞాపికను అందజేసి లడ్డూ ప్రసాదాన్ని, కళ్యాణ తలంబ్రాలను అందజేశారు. అనంతరం భద్రాచలంలోని శ్రీవీరభద్రఫం క్షన్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసీలతో గవర్నర్ ముఖా ముఖి కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక శాసనస భ్యులు పొదెం వీరయ్య, ఆదివాసీ నాయకులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



గవర్నర్‌ను సత్కరిస్తున్న రామాలయం దేవస్థానం ఇఒ రమాదేవీ

**గవర్నర్ దృష్టికి విలీన మండలాల సమస్యల వెల్లువ:** భద్రా చలంలో గవర్నర్ పర్యటన సందర్భంగా విలీన మండలా లకు చెందిన గిరిజన, గిరిజనేతర నాయకులు విలీన మండలాల సమస్యలపై వినతిపత్రంతో గవర్నర్‌ను కలి శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తీసుకున్న రాష్ట్ర విభజన వలన ముంపు మండలాల ప్రజలము, నిత్యం అనేక సమస్య లతో సతమతమవుతున్నామని, భద్రాచలం డివిజన్ నుండి విడగొట్టిన ముంపు మండలాలైన మేము ఒక జిల్లా కార్యాలయాలనికి వెళ్ళాలంటే సుమారు 450 కిలో మీటర్లు పూర్తి అరణ్య మార్గంలో ప్రయాణం చేయాల్సి వస్తుందని ఒక్కసారి జిల్లా కార్యా లయానికి వెళ్ళి రావాలంటే మూడు రోజులు పడుతుందని, ఇక్కడి ప్రజల మనోభా వాలతో సంబంధాలు లేకుండా ఇరు రాష్ట్రాలు మా జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా భద్రాచలం మండలం నుండి ఆంధ్ర ప్రాంతంలోనికి కలుపబడిన 5 పంచాయతీల ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకు వస్తూ తక్షణమే మా 5 పంచాయతీలను (కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల మరియు ఎటపాక) ఎటపాక మండలం నుండి భద్రాచలం మండలంలోనికి బదిలీ చేసి మా ప్రాంత ప్రజలకు విభజన వలన కలిగిన నష్టం నుండి ఉపశమనం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో అదనపు న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్‌కు కోరారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతం కూడా 5 గ్రామపంచాయతీలను కోల్పోయి తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటుందని, కనీసం భద్రాచలంలో చెత్తను వేయడానికి డంపింగ్‌యార్డ్‌కు కూడా స్థలంలేని దుస్థితి ఏర్పడిం దని, ఈ విషయాన్ని అనేక పర్యాయాలు శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళినా, అనేక సార్లు వినతిపత్రాలు సమర్పించిన సమస్యను పరిష్కరించలేదని అన్నారు. కావున ఆంధ్రలో విలీనమైన 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిసి ఇక్కడి ప్రజల బాధలను అర్థం చేసుకోవాలని ప్రజల తరుపున కోరుతున్నారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పొదెం వీరయ్యల ఆవేదన విన్న గవర్నర్ తమిళసై సౌందరరాజన్ మాట్లాడుతూ మీ బాధలన్ని వింటుంటే నాకు చాలా బాధకలిగిందని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం రెడ్‌క్రాస్ సభ్యుల జిల్లా సర్వసభ్య సమావేశంలో గవర్నర్ తమిళసై సౌందరరాజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రైవేటు కార్యదర్శి భవాని శంకర్, భద్రాద్రికొత్త గూడెం జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, సహాకార అధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవీ, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఆర్డీవో రత్న కళ్యాణి,ఇండియర్ రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర పాలకమండలి ఈ.వీ.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ బృందం, వైద్యులు, డా.తెల్లం వెంకట్రావు, ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టులో అవినాష్ రెడ్డికి దక్కని ఊరట

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు లో సహనిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ విషయంలో సుప్రీంకోర్టులో మరోసారి ఊరట లభించలేదు. ముందస్తు బెయిల్ విషయంలో అవినాష్‌రెడ్డి చేసిన అభ్యర్థనపై సర్వోన్నత న్యాయస్థానం స్పందిం చలేదు. వివేకా హత్య కేసుకు సంబంధించి తన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో విచారణ జరిగేలా ఆదేశించాలని అవినాష్ రెడ్డి సుప్రీంకోర్టును కోరగా ఇందుకు స్పందించిన న్యాయస్థానం ఈ విషయంలో రాతపూర్వక అభ్యర్థనను ఇస్తే పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. వివేకా హత్యకేసులో సహ నింది తుడుగావున్న అవినాష్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ విభాగం అధికారులు ఇప్పటి వరకు పలుమార్లు విచారించడం తెలిసిందే. తాజాగా ఈ నెల 16వ తేదీన ఆయన విచారణకు హాజరుకావాల్సి వుండగా గైర్హాజర్ అవడంతో పాటు తనకు గడువు కావాలని కోరడం విదితమే. దీంతో సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డి విచారణను ఈనెల 19వతేదీకి వాయిదా వేసింది. అయితే ఈలోపు తన ముం దస్తు బెయిలుకు సంబంధించిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేబట్టే విధంగా చూడాలని ఆయన సుప్రీం కోర్టును కోరగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఈ మేరకు స్పందిస్తూ అత్యవసరముతేరాతపూర్వక అభ్యర్థన ఇవ్వాలని సూచించారు. అవినాష్‌రెడ్డి తరపున్యాయవాదులు సుప్రీం కోర్టును బుధవారం ఆశ్రయించారు.



పురస్కారాలను అందుకున్న వారు

## వచ్చే మూడేళ్లలో దేశమంతా 6జీ సేవలు

### కంట్రోలర్ ఆఫ్ కమ్యునికేషన్స్ (గణాంక శాఖ) రాకేశ్‌కుమార్ సింగ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 17 ప్రభాతవార్త:** రాబోయే మూడు సంవత్సరాల్లో 6జీ సేవలు దేశమంతా అందుబాటులోకి రానుందని, దీనిపై అధ్యయనం వేగవంతం జరుగుతోందని కంట్రోలర్ ఆఫ్ కమ్యునికేషన్స్ (గణాంక శాఖ) రాకేశ్ కుమార్ సింగ్ అన్నారు. నేడు టెలికాం రంగం విస్తృతంగా పెరిగిందని, ప్రధా నంగా సెల్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య దేశంలో అధికంగా పెరిగిందని అభిప్రా యపడ్డారు. ఈ రంగంపై యువత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలు, గిరిజన, గ్రామీణ జనాభాలో సాధికారతకు టెలికాం సాంకేతిక వినియోగం అంశంపై యువతకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో యువత పోటీలో పాల్గొనగా వ్యాసరచనలో ప్రవీణ్, ఆంజనేయులు, ప్రవల్లిక ప్రథమ బహుమతి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా వక్తృత్వ పోటీలల్లో ప్రతీక్, మహేష్, తిరుపతిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. నగదు బహుమతులు అందించిన అనంతరం రాకేశ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంను యువత విస్తృతంగా ఉపయోగించు కుంటోందని, సామాజిక మాధ్యమాల ప్రాధాన్యత పెరిగిందన్నారు. వీటిని వినియోగం పెరగడంతో వాడకంపై జాగ్రత్తలు తీసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో అందిస్తున్న సమాచారాన్ని పంచుకునే విషయంలో గోప్యత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కంట్రోలర్ ఆఫ్ కమ్యు నికేషన్స్ చొంగ్రాలియన్ మెచక్ సంపర్, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ కమ్యు నికేషన్స్ డి.సురేఖతో పాటు అధికారులు పాల్గొన్నారు.

### రైతు పథకం అమలు చేయని రాష్ట్రం

## ప్రతిగా నిధులు నిలిపేసిన కేంద్ర వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రైతుల నిమిత్తం కేంద్రం విడుదల చేసిన నిధులను తెలంగాణ సర్కార్ ఖర్చు చేయకపోవడం వివాదాస్పదమవుతోంది. దీంతో సంబంధిత పథకానికి గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధుల విడుదలను నిలిపివేసిన విషయం వెలుగులోక వచ్చింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం అమలు నిమిత్తం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రానికి నిధులు విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా 2014-15 నుండి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకూ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్రానికి 895.68 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అయితే ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 638.85 కోట్ల రూపాయ లను మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 256.83 కోట్ల రూపాయలను ఖర్చు చేయ లేదు. అంతేకాకుండా ఖర్చు చేసిన నిధులకు వినియోగ ధృవపత్రాలు సైతం సమర్పించ లేదని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. తాము ఇచ్చిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవ డం లేదని, ఖర్చు చేయకుండా ఉదాశీన వైఖరితో వ్యవహారిస్తోందని కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం తొలి రెండేళ్లలో మాత్రమే పూర్తి స్థాఇలో 315.56 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, తదుపరి వరుసగా మూడేళ్ల పాటు నిధులు సంపూర్ణంగా వినియోగించకుండా మిగిలిస్తోందని తెలిపింది. అంతేకాకుండా ఈ నిధులను నిబంధనలకు అనుగుణంగా ఏ ఏ అవసరాలకు ఖర్చు చేశారో అనే విషయమై వినియోగ ధృవపత్రాలు కూడా అందలేదని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి వాయిదా సొమ్ము విడుదల చేయడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది.

## జొన్న సేకరణను పెంచాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి రైతు స్వరాజ్య వేదిక విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్క్‌ఫెడ్ ద్వారా జొన్న సేకరణ జరుగుతోందని, అయితే ఎకరానికి కేవలం 5.16 క్వింటాళ్లను మాత్రమే రైతుల నుండి కొనుగోలు చేస్తోందని దీన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి ఒక ప్రకటనలో వాస్తవానికి ఆదిలాబాద్ జిల్లాలో ఎకరానికి సగటున 15 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని, అదే వికారాబాద్ జిల్లాలో 11 క్వింటాళ్లు ఇలా 10 క్వింటాళ్ల కంటే మించి జొన్న దిగుబడి వస్తుందని వివరించారు. అయితే రైతులు పండించిన మొత్తం పంటను పండించకుండా కేవలం 5.16 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ఏడాది కూడా రాష్ట్రంలో సగటున ఎకరానికి 11 క్వింటాళ్లుగా నిర్ణయిం చారని, ఈపరిస్థితుల్లో మొత్తం జొన్న పంటను ప్రభుత్వం సేకరించకపోయి నట్ల యితే రైతులకు ప్రయోజనం దక్కదన్నారు. మార్క్‌ఫెడ్ లెకన ప్రకారం తీసుకుంటే మిగిలిన జొన్నకు కనీస మద్దతు రైతులకు దక్కదని ఆందోళన వ్యక్తం చేశారు.

## దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలకు 887.55 కోట్ల విరాళాలు!

**న్యూఢిల్లీ, మే17:** దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు 2021,22 ఆర్థిక ఏడాదిలో గుర్తుతెలియని వర్గాల నుంచి రూ.887.55 కోట్లు విరాళాలుగా వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక వెల్లడించింది. వాటి మొత్తం రాబడిలో ఇది 76 శాతమని పేర్కొంది.దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు 2021,22 ఆర్థిక ఏడాదిలో గుర్తుతెలియని వర్గాల నుంచి రూ.887.55 కోట్లు విరాళాలుగా వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక వెల్లడించింది. వాటి మొత్తం రాబడిలో ఇది 76 శాతమని పేర్కొంది. అయితే అంతకుముందు ఏడాది వచ్చిన రూ.263.93 కోట్లతో పోలిసేనత ఇది చాలా వరకు ఎక్కువని తెలిపింది. ప్రస్తుతం ఉన్న నిబంధనలక ప్రకారం రూ.20 వేల కంటె తక్కువ నగదు ఇచ్చినవారు ఉంటే ఎలక్టోరల్ బాండు ద్వారా విరాళం ఇచ్చిన వారి వివరాలను పార్టీలు ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాల్సిన అవసరంలేదు. ఎలక్టోరల్ బాండ్లు, సేల్స్ ఆఫ్ కూపన్స్, రిలీఫ్ ఫండ్స్, వాలంటరీ కంట్రిబ్యూషన్‌లు, మోర్చాల ద్వారా సేకరించే నిధులు మొదలైనవి ఇలాంటి గుప్త విరాళాల కిందకే వస్తాయని ఎడిఆర్ తెలిపింది. అయితే తాజాగా ప్రాంతీయ పార్టీలకు వచ్చిన రూ.887.55 కోట్లలో దాదాపు 93.26 శాతం ఎలక్టోరల్ బాండ్ల ద్వారా వచ్చినవేనని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన 54 ప్రాంతీయ పార్టీలను ఈ సర్వే కోసం పరిగణనలోకి తీసుకోవాలని ముందుగా అనుకోగా కేవలం 28 పార్టీలు మాత్రమే వార్షిక ఆడిట్, విరాళాల నివేదికలను సమర్పించాయని తెలిపింది. మిగతావి ఏదో ఒక రిపోర్టును మాత్రమే అందించాయని పేర్కొంది.

## జూన్ 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### పరీక్ష తేదీల్లో మార్పు, పూర్తి టైం టేబుల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** తెలంగాణలో ఇంటర్మీడ యట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టై టేబుల్ విడుదలైంది. గతంలో ప్రకటించినట్లు జూన్ 4వ తేదీ నుంచి కాకుండా జూన్ 12 నుంచి 20వ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. జూన్ 4న జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలు ఉండటం తదితర కారణాల రీత్యా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను బోర్డు రీ షెడ్యూల్ చేసింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ ఫీజు గడువును మే 19 వరకు ఇంటర్ బోర్డ్ పొడిగించింది. వాస్తవానికి పరీక్ష ఫీజు గడువు మే 16తో ముగిసింది. విద్యార్థులు,తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. ఇదే విధంగా రీ వెరిఫికేషన్,రీ కౌంటింగ్ దరఖాస్తుకు చివరి తేదీ మే 17 వరకు పొడిగించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈనెల 9వ తేదీన విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్ 63.85శాతం, సెకండీయర్ 67.26 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం జూన్ 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. కాగా ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 5 నుంచి 9 వరకు ఉదయం,మధ్యాహ్నా వేళలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 22న ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

**ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు:**జూన్ 12(సోమవారం)-సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1, జూన్ 13(మంగళవారం)-ఇంగ్లీష్-1,జూన్ 14(బుధవా రం)-మ్యాథ్స్-1ఏ,బోటనీ-1, పొలిటికల్ సైన్స్-1,జూన్ 15(గురు వారం)-మ్యాథ్స్-1బీ,జువాలజీ-1,హిస్టరీ-1,జూన్ 16(శుక్రవారం)- ఫిజిక్స్-1, ఎకానమిక్స్-1,జూన్ 17(శనివారం)-కెమిస్ట్రీ-1,కామర్స్-1, జూన్ 19(సోమ వారం)-పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1,బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్-1 (బైపీసీ స్టూడెం ట్స్ కోసం),జూన్20(మంగళవారం)-మోడ్రన్ లాంగ్వేజ్-1,జియోగ్రఫీ-1.

**ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు:** జూన్ 12(సోమవారం)-సెకండ్ లాంగ్వేజ్‌పేపర్-2,జూన్13(మంగళవారం)-ఇంగ్లీష్-2,జూన్ 14(బుధ వారం)- మ్యాథ్స్-2ఏ, బోటనీ-2, పొలిటికల్ సైన్స్-2,జూన్ 15(గురు వారం)-మ్యాథ్స్-2బీ,జువాలజీ-2,హిస్టరీ-2, జూన్ 16(శుక్రవారం)-ఫిజిక్స్-2, ఎకనామిక్స్-2,జూన్ 17(శనివారం)-కెమిస్ట్రీ-2 ,కామర్స్-2, జూన్19(సోమవారం)-పబ్లిక్‌అడ్మినిస్ట్రేషన్-2,బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్-2(బైపీసీ స్టూడెంట్స్ కోసం),జూన్ 20(మంగళవారం)-మోడ్రన్ లాంగ్వేజ్-2, జియోగ్రఫీ-2.

### అమితాబ్, అనుష్క శర్మలకు లిఫ్ట్ ఇచ్చిన బైకర్లకు ముంబాయి పోలీసుల షాక్

## హెల్మెట్లు ధరించనందుకు తలా రూ.10,500 జరిమానా విధింపు

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబాయి సహా ప్రముఖ నగరాలలో ట్రాఫిక్ రద్దీ గురించి తెలిసిందే. రద్దీ వేళల్లో రహదా రులపై ప్రయాణించే సమయంలో ప్రముఖులు, సెలబ్రిటీలు కూడా ఇబ్బందులు పడుతున్న రోజులు ఇవి. ఈ క్రమంలో ట్రాఫిక్‌లో ఇరుక్కుంటున్న పలువురు ప్రముఖు లు తమ కార్లను వదిలి అందుబాటులో వున్న ద్విచక్ర వాహనాలపై కొద్దిదూరం ప్రయాణిస్తూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. అయితే ప్రముఖులకు లిఫ్ట్ ఇచ్చిన ఇద్ద రు బైకర్లకు ముంబాయి పోలీసులు తలా పది వేల 500 రూపాయల జరిమానా విధించి గట్టి షాక్ ఇచ్చారు. ఇంతకు వారికి షాక్ ఎందుకు ఇచ్చారంటే వారిద్దరు హె ల్మెట్లు పెట్టుకోక పోవడమే ఇందుకు కారణం. ముంబాయి నగరంలో ఇటీవల ట్రాఫిక్‌లో చిక్కుకున్న బిగ్ బి అమితాబ్ బచ్చన్, బాలీవుడ్ హీరోయిన్, క్రికెటర్ విరాట్ కో హ్లీ సతీమణి అనుష్క శర్మలు అత్యవసర షూటింగ్ నేపథ్యంలో తమ కార్లను రోడ్డుపైనే వదిలి సమీపంలో వున్న ఇద్దరు ద్విచక్ర వాహనదారుల వెంట వెళ్లడం తెలిసిందే . ఈ సందర్భంగా వారిద్దరు తమకు లిఫ్ట్ ఇచ్చిన బైకర్లకు కృతజ్ఞతలు చెబుతూ ట్విట్ చేస్తూ ఫోటోలు కూడా వుంచారు. అంతవరకు బాగానే వున్నా ఆ తరువాత అస లు కథ మొదలయ్యింది. ఇద్దరు సెలబ్రిటీలకు లిఫ్ట్ ఇచ్చిన బైకర్లకు అనేక మంది థాంక్స్ చెప్పినా, వారిద్దరు ఎలాంటి హెల్మెట్లు లేకుండా వాహనాలు నడపడం, పైగా సెలబ్రిటీలను తీసుకువెళ్లే సమయంలో నిబంధనలు పాటించక పోవడం ఏమిటనీ నెటిజన్లు పోలీసులను సూటిగా ప్రశ్నించారు. ఇదికాస్త వైరల్‌గా మారడంతో దీనిపై స్ప ందించిన ముంబాయి పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై ఏదో ఒకటి తేల్చాలని అక్కడి ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన ట్రాఫిక్ పో లీసులు అమితాబ్ బచ్చన్, అనుష్క శర్మలకు లిఫ్ట్ ఇచ్చిన బైకర్లను గుర్తించి వారిద్దరికి తలా 10,500 రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకుంటే కఠిన చర్యలు వుంటాయని కూడా హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన వ్యవహారిస్తే కఠినంగా వ్యవహారించక తప్పదని ముంబాయి పోలీసులు బైక ర్లకు హెచ్చరించారు.

## డికెఎస్,సిద్ధరామయ్యలతో రాహుల్ భేటీ





**న్యూఢిల్లీ, మే 17:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యమెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ పాలన పగ్గాలుచేపట్టేందుకు శాసనసభా పక్షనేత ఎంపిక ఇప్పటికీ ఆలశ్యం అవుతూ ఉంది. సీఎం పదవిరేసులో ఉన్న ఇద్దరునేతలు ప్రస్తుతం ఢిల్లీలోనే మకాంవేసారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసిన తర్వాత తాజాగా బుధవారం ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కూడా వేరువేరుగా కలిసారు. ముఖ్యమంత్రిపదవికి ఉన్న అర్హతలన్నింటినీ ఇప్పటికే హైకమాండ్‌కు తెలిపిన వీరిద్దరూ రాహుల్‌ను కలిసి తమ అభ్యర్థిత్వంపై చర్చలుజరిపారు. ఇప్పటికే కేంద్ర పరిశీలకులు ఎమ్మెల్యేల అభిప్రాయాలను సేకరించి హైకమాండ్‌కు నివేదించిన సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం అభ్యర్థిని రాహుల్, సోనియాలే నిర్ణయిస్తారని ఇప్పటికే ప్రకటించిన మల్లిఖార్జున్‌ఖర్గే తన అభిప్రాయాన్ని ఇప్పటికే వీరిద్దరికీ తెలియజేసారని కర్ణాటక నేతలు పేర్కొంటున్నారు.మరోపక్క ఇరువురునేతల మద్దతు దారులు రాహుల్‌నివాసం వద్దకు చేరి నినాదాలు చేయడం ఆరంభించారు. తమనేతకే సిఎం పదవి ఇవ్వాలంటూ భారీ ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ జాతీయ నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో కేబినెట్‌నుసైతం ప్రకటిస్తామని చెప్పారు. అందుతున్న వివరాలను బట్టిచూస్తుంటే కాంగ్రెస్ హైకమాండ్ సిద్ధరామయ్యవైపు చూస్తోంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఆయనకే మద్దతిస్తున్నారు. పార్టీ విజయానికి కీలకంగాపనిచేసిన శివకుమార్‌నుసైతం సీఎంపదవికి నామినేట్‌చేయాలన్న ఒత్తిళ్లు కూడా పెరిగాయిజ. దీనితో రాహుల్ గాంధీ రంగంలోకి దిగి ఇద్దరినుంచి అభిప్రాయాలను తీసుకున్నారని చెపుతున్నారు. అలాగే డికెశివకుమార్‌ను కొంతవరకూ నచ్చచెపి బుజ్జగించారని దీనితో డికె ఎస్ తగ్గినట్లు కూడా పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. పార్టీ హైకమాండ్ తనను సీఎంగా ఎంపికచేయనంతమాత్రాన తాను పార్టీకి ద్రోహం చేయనని, పార్టీ విద్రోహచర్యలకు పాల్పడబోనని శివకుమార్ చెప్పారు. ఇదిలా ఉంటే అఃలభారత వీరసైవ మహాసభ తమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవిని కేటాయించాలని ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖరాసారు. మంతత్తం 46 మంది లింగాయత్ నేతలను బరిలోకి దించితే వారిలో 34 మంది గెలిచినట్లు వారు వివరించారు. ఇద్దరునేతలు ఇప్పటికీ ఢిల్లీలోనే మకాంవేసి ఉన్నారు. హైకమాండ్ ఎవరికి సీఎం బాధ్యతలు అప్పగించాలన్న అంశంపై ఇప్పటికీ ఒక నిర్ణయానికి రాలేకపోవడంపై రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిజెపికి ప్రధాన విమర్శనాస్త్రంగా మారుతోంది.

ఎన్నికలు ముగిసి వారం రోజులవుతున్నా మెజార్టీ సాధించినా ఇప్పటికీ ముఖ్యమంత్రి ఎవరన్నది నిర్ణయించుకోలేకపో తోందంటూ రాష్ట్రనేతలు ఇప్పటినుంచే విమర్శలు ప్రారంభించారు.హైకమాండ్ మాత్రం మరో 48 గంటల్లోగా ముఖ్యమంత్రిని నిర్ణయిస్తుందని, వారితోపాటే కేబినెట్‌నుకూడా ప్రకటిస్తామంటూ ప్రకటనలు చేస్తోందేకాని ఎంపికలో విపరీత తాత్సారం జరుగుతున్నదని కేడర్‌లో నిరుత్సాహం పెరుగుతోంది.

## ఆకాశంలో ఊగిపోయిన విమానం, పలువురికి గాయాలు

**న్యూఢిల్లీ, మే 17:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి ఆస్ట్రేలియా బయలుదేరిన ఓ ఎయి రిండియా విమానం భారీ కుదుపునకు లోనయ్యింది. దీంతో అందు లోని ప్రయాణికులు ఒక్కసారిగా వణికిపోయారు. ఈ ఘటనలో పలువురి ప్రయాణికులకు గాయాలయ్యాయి. అయితే వారిలో ఏ ఒక్కరు కూడా ఆసుపత్రిలో చేరలేదని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) వెల్లడించింది. ఎయిరిండియాకు చెందిన బి787-800 విమానం ఢిల్లీ నుంచి ఆస్ట్రేలియాలోని సిడ్నీకి బయలుదేరింది. విమానం గాల్లో ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ ఒడుదుడుకులకు లోనయ్యింది.దీంతో అందు లోని ప్రయాణి కుల్లో ఏడుగురు తీవ్రంగా వణికిపోయారు. వెంటనే స్పందించిన విమాన సిబ్బంది అందులో ప్రయాణిస్తున్న ఓ వైద్యుడు, నర్సు సహాయంతో వారికి ప్రథమ చికిత్స చేశారు అని డిజిసిఎ ఓ ప్రకటనలో వెల్లడించింది. విమానం సిడ్నీ ఎయిర్‌పోర్టుకు చేరుకోగానే వారందరికీ వైద్యపరీక్షలు నిర్వహించారని తెలిపింది. అందులో ముగ్గురు వైద్య సహాయం తీసుకున్నారని, మరెవరికీ ఆసుపత్రి చేరిక అవసరం కాలేదని సిడ్నీలోని ఎయిరిండియా మేనేజర్ పేర్కొన్నారు.



## తెలంగాణ వినోద రంగంలోకి వార్నర్ బ్రదర్స్ డిస్కవరి

### పురపాలక, ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** తెలంగాణ వినోద రంగంలోకి వార్నర్ బ్రదర్స్ ప్రవేశిస్తుందని పురపాలక, ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కె.తారకరామారావుతో డిస్కవరి ప్రతినిధులు భేటి అయ్యారు. టెలివిజన్, చలనచిత్ర, స్ట్రీమింగ్, గేమింగ్‌లో విభిన్నమైన కంటెంట్, బ్రాండ్‌లు, ఫ్రాంచైజీల పోర్టుఫోలియోకు ప్రసిద్ధిచెందిన గ్లోబల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మేళనం వార్నర్ బ్రదర్స్ డిస్కవరి తెలంగాణ వినోద రంగంలోకి ప్రవేశిస్తుందని వార్నర్ బ్రదర్స్ డిస్కవరి అధి కారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ వినోద రంగంలోకి డిస్కవరి రావడం సంతోషకరం అన్నారు. క్రియేటివిటి, ఇన్నో వేషన్ హబ్‌గా అంతర్జాతీయ అభివృద్ధి కేంద్రాన్ని డిస్కవరి ఏర్పాటు చేస్తుందన్నారు. మొదటి యేడాదిలోనే 1200 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు.

## సంక్షేమ గురుకుల పోస్టులకు ముగిసిన దరఖాస్తు గడువు

### సాంకేతిక సమస్యలతో అభ్యర్థుల్లో ఆందోళన

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** సంక్షేమ గురుకులాల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకునే గడువు బుధవారంతో ముగిసింది. అయితే గురుకుల వెబ్ సైట్ సర్వర్‌లో సాంకేతిక సమస్యల వల్ల పలువురు ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోలేక ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు గడువు పెంచాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు. కాగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాల్లో ఉద్యోగాల భర్తీకి సంక్షేమ గురుకుల నియామక బోర్డు ఏప్రిల్ 17వ తేదీన నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఈ నియామకాల్లో భాగంగా జూనియర్ కాలేజీల పరిధిలో 1,924 జూనియర్ లెక్చరర్లు, 34 ఫిజికల్ డైరక్టర్లు, 50 లైబ్రేరియన్ ఉద్యోగులు, గురుకుల డిగ్రీ కళాశాల పరిధిలో 793 డిగ్రీ లెక్చరర్ పోస్టులు, 39 ఫిజికల్ డైరక్టర్లు, 36 లైబ్రేరియన్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఉద్యోగులు గురుకులాల డిగ్రీ లెక్చరర్లు, జూనియర్ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరక్టర్, లైబ్రేరియన్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 17వ తేదీతో ముగిసింది. అయితే గత మూడు రోజులుగా గురుకుల వెబ్ సైట్ సర్వర్ సరిగా పని చేయకపోవడంతో అభ్యర్థులు పలువురు గడువు లోపుగా దరఖాస్తు చేసుకోలేకపోయారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గడువును పెంచాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు. మరోపక్క ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు గడువు ఉండగా సాంకేతిక సమస్యల నేపథ్యంలో అర్ధరాత్రి 12 గంటల వరకూ సమాయాన్ని పెంచింది.

## ఎపి ఉద్యోగుల బదలీలకు గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,మే17, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదో ్యగుల బదిలీలపై నిషేదాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి 31 వరకు బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఆర్థికశాఖ ఆదేశాలు ఇచ్చింది. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి మార ్గదర్శకాలు విడుదల చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఏప్రిల్30 నాటికి ఐదేళ్ళ సర్వీసు పూర్తయిన వారికి బదిలీ తప్పనిసరని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏ ప్రిల్ 30 నాటికి రెండేళ్ళ సర్వీసు పూర్తయిన వారికి బదిలీకి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గిరిజన ప్రాంతాల్లో భర్తీ చేసాక ఇతర ప్రాంతాలపై దృష్టి సారిస్తా మని ప్రభుత్వం తెలిపింది. వాణిజ్యపన్నులు, రిజిస్ట్రేషన్ల శాఖలు, ఎక్సైజ్,రవాణా, వ్యవసాయ శాఖలు బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏసీబీ కేసులు,విజిలెన్స్ విచారణ ఉన్నవారి వివరాలు చెప్పాలని ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్ళీ నిషేదం వర్తిస్తుందని ఆర్థికశాఖ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.బదిలీలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించింది.బదిలీల కోరే వారు నిబంధనలను అనుసరించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది.రెండు సర్వీసు పూర్తయిన వారికి బదిలీ కోరే అర్హత లభిస్తోంది.అయితే ఆయా ప్రాంతాల్లో ఖాళీలను అనుసరించి బదిలీలు చేస్తారు.కచ్చితంగా బదిలీలంశంలో సర్వీసు అయిదేళ్ళు ఒక చోట పూర్తయిన వారికి ప్రాధాన్యతను ఇస్తారు.ఈ క్రమంలోనే ఒక ప్రాంతం నుంచి మరోచోటికి పరస్పర బదిలీలు కుడా సర్వీసు నిబంధనలను అనుసరించే జరుగుతాయి.అయితే బదిలీల ప్రక్రియకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిని మాత్రమే ఇచ్చింది.


వార్త

విధిని, వాస్తవాన్ని మరచి
దారి తప్పితే అధోగతి తప్పదు.
-ట్రయాన్ ఎడ్వర్డ్స్

# జల దోపిడీని అడ్డుకోవాలి!

ప్రజావసరాలు పట్టించుకోకుండా ప్రజలకు దూరమైన ఏవ్యవస్థ కానీ, నాయకులు కానీ పతనానికి దగ్గరవుతున్నట్లే. అందులో మరో వాదనకు తావులేదు. చరిత్ర చెప్పిన సత్యమిది. సాగునీటి విషయంలో గతంలో పాలకులు చేసిన విన్యాసాలు, వ్యవహరించినతీరు, ఆవేదనే కాదు జుగుప్సాకరంగా ఉంది. తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు ఇప్పటికే భారీనష్టం జరిగిందనే చెప్పొచ్చు. ఇంకా జరుగుతూనే ఉంది. దీనిని నివారించడం అలావుంచి, కేవలం రాజకీయ లబ్ధికోసం ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు, వేస్తున్న ఎత్తుగడలు, తీసుకుంటున్న చర్యలు రాష్ట్రాలు, ప్రాంతాలు, జిల్లాలమధ్య కూడా జలయుద్ధాలు తెచ్చిపెట్టే ప్రమాదం కన్పిస్తున్నది. ఈ పరిస్థితే దాపురిస్తే ఎంతటి మారణహోమం జరుగుతుందో, శాంతిభద్రతలు ఎంతగా దిగజారిపోతాయో ఊహకందదు. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత అనేక సమస్యలతోపాటు నీటి వాటా నిర్ణయించడంలో కేంద్రపెద్దలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న జాప్యం తీవ్ర అభ్యంతరకరం. గోదావరి, కృష్ణా నీటి విభజన విషయంలో తొమ్మిదేళ్లు కావస్తున్నా ఇప్పటికీ నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా దురదృష్టకరం. రెండు రాష్టాల మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈపరిస్థితి ఇలావుంటే ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఇష్టానుసారంగా నీటికి అడ్డంగా అక్రమ ఆనకట్టలు నిర్మించి నీటిని తరలించుకుపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. తాజాగా కర్ణాటక అప్పర్ భద్రపై నిర్మిస్తున్న ఆనకట్టవల్ల రాయల సీమ ప్రాంతానికి ముఖ్యంగా అనంతపురం జిల్లాకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తమవుతున్నది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందాం. ప్రపంచమంతా ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయిందని, ఎక్కడ ఏ మూలన ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగల సాంకేతిక సామర్థ్యం సంపాదించుకున్నామని చెప్పుకుంటున్నాం. కానీ పొరుగు రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నాం. శతాబ్దాల తరబడి తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్న నీటి వనరులకు అడ్డుకట్ట వేస్తున్నారనే వార్తలు వాస్తవాలో కాదో ప్రభుత్వం చెప్పలేకపోవడం విడ్డూరంగా ఉంది. గతంలో ఒప్పందాలకు విరుద్ధంగా ఎవరు ఎక్కడ ఏ రూపంలో అడ్డుకుంటున్నారో తెలుసుకోలేకపోవడం ఆనాటి పాలకుల చేతకాని తనానికి, అసమర్థతకు లేక ఈ రెండింటిని మించి రాజకీయపరమార్థం ఏమైన ఉందనుకోవాలనో బోధపడడం లేదు. ఇప్పటికీ ఇలాంటి ఆన కట్టల నిర్మాణం జరుగుతున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అవి మూడోకంటికి తెలియకుండా రాత్రికి రాత్రి నిర్మాణం అయ్యేవికాదు. దాచిపెట్టడానికి అసలే వీలయ్యేవి కావు. నెలలతరబడి, సంవత్సరాల తరబడి వందలాది, వేలాది కూలీలు శ్రమించి నిర్మించే ప్రాజెక్టు, ఆనకట్టల గూర్చి పాలకులకు తెలువడం లేదంటే ఏమనుకోవాలి?వాస్తవంగా చూస్తే అటు గోదావరిలో కానీ కృష్ణాలో కానీ అపారమైన జల సంపద ఉంది. ఏయే ప్రాంతాల్లో ఎంత నీరుఉంది? ఎలా ఉపయోగించుకోవా లి?అనే విషయంలో స్పష్టమైన జలఒడంబడికలున్నాయి.వాటిని పాటించకుండా ఎగువనున్న రాష్ట్రాలు ఇష్టానుసారంగా ఆనకట్టలు కట్టాయి, కడుతున్నాయి. ఇప్పుడే కాదు గతంలో గోదావరి నదిపై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గర్భంలో నిర్మించిన బాబ్లీప్రాజెక్టు చూడడానికి కూడా ఆనాటి తెలుగుదేశం నాయకులు చేసిన ప్రయత్నం అప్పటి మహారాష్ట్ర పాలకులు పోలీసులను పెట్టి అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే చీమను కూడా అక్కడికి వేళ్లనీయమన్నట్లు వ్యవహరించారు. ఆ ప్రాజెక్టును పూర్తి చేశారు. చిన్న చిన్న ప్రాజెక్టులు అని చెప్తున్నా లిఫ్ట్‌లద్వారా ఎప్పటికప్పుడు కావల్సినంత నీరు తరలించుకుపోయే అవకాశాలున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు ఎక్కడవీలైతే అక్కడ సాధ్యమైనంత నీటిని ఆపుకునేందుకు ఎప్పటికప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నాయి. కర్ణాటక ప్రభుత్వం ఎలాంటి ఆడంబరాలు లేకుండా నిశ్శబ్దంగా గతంలో ఆల్మట్టి ఎత్తు పెంచుకున్నది. ఫలితంగా దాదాపు 170ఏళ్ల చరిత్రలో కృష్ణా, డెల్టాలోని చివరి భూముల రైతులు సాగునీటికోసమేకాదు తాగునీటికోసం అల్లాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతపు రైతుల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నాం అయింది. భూములను తెగనమ్ముకొని కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాంతానికి వలసపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆనాడు అధికారంలో ఉన్న నేతలు సమర్థవంతంగా వ్యవహరించి ఉంటే తగిన ఆధారాలు సేకరించి ఢిల్లీపెద్దలకు వివరించి ట్రిబ్యునళ్లు, న్యాయస్థానాల ముందు ఉంచగలిగితే ఈ పరిస్థితులు దాపురించేవికావు. వాస్తవంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నదీజలాల పంపకంపై ఎన్నో ట్రిబ్యునళ్లను, కమిటీలను నియమించారు. మరెంతో అధ్యయనం జరిగింది. వాటి సూచనల మేరకే రాష్ట్రాలమధ్య ఒప్పందాలు కుదిరాయి. అప్పుడప్పుడు వివాదాలు ఉత్పన్నమైనప్పుడు అత్యున్నత న్యాయస్థానం విస్పష్టమైన తీర్పులు ఇస్తున్నది. కేవలం రాజకీయ అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టారనే ఆరోపణలతో జరిగిన సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి. జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందైనా ఎగువ రాష్ట్రాల వారు ఇష్టానుసారంగా ఆనకట్టలు కట్టి నీటిని అడ్డుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది. మీటింగులతోనో, పత్రికా ప్రకటనలతో సరిపెట్టుకోకుండా మనకు నీటిని అందించే నదులపై ఎగువ రాష్ట్రాలు ఎక్కడెక్కడ ఏయే ప్రాజెక్టులు కడుతున్నారు, మరెక్కడ భారీపంపుల ద్వారాఎత్తిపోతల పథకాలు చేపడుతున్నారో ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అటు కేంద్రం ముందు, ఇటు న్యాయస్థానాల ముందు తిరుగులేని ఆధారాలతో రుజువు చేసి నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> రచయిత మేధావిలా ఆలోచించాలి కానీ, సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

> యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి. పాలకుల కీర్తి కన్నా సామాన్యుల సంతోషం మిన్న.



విలియం హెన్రీ హ్యారిసన్

## ప్రజావాక్కు

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకుగేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి. వర్షాకాలం ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి!

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి, ప్రజలసౌలభ్యం కోసం రాష్ట్రలోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 18 నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడాలేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటుచేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయాల్లోదాదాపు70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసి, మరల సుప్రీంకోర్టును త్వరగా పరిష్కరించాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేసింది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### అప్పుల వివాదాలు

ప్రతి గ్రామంలో అప్పులవివాదాలు పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. ఆపద సమయంలో తీసుకొని బాండ్ పేపర్ రాసుకొని డబ్బులుఅడిగితే వివాదాలు జరుగుతున్నాయి. తగిన సమయంలో వడ్డీ అసలు ఇచ్చే విధంగా పోలీసు స్టేషన్‌ల్లోనే వివాదాలను ఎస్ఐసమక్షంలో పరిష్కరించాలి. కోర్టుల చుట్టూ తిరగడం వలన సమయం వృధా అవుతుంది. వృధా ఖర్చులు, రోజంతా పనులు పోతున్నాయి. కాలయాపన జరుగుతుంది.

-రాపాక రవీందర్, జనగాం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడిఅనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నకిలీ వైద్యుల ఆటలు సాగవు

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్యకమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారిపేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదుతేదీ, వైద్యవిద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను, నకిలీ ఆస్పత్రులను గుర్తించడం సులభతరం అవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్యసేవలు లభ్యమవుతాయి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### అప్పుఇచ్చిన వారికి అదే చెప్పారా?

అప్పులు తీసుకొచ్చి ప్రజలకే ఇస్తున్నాంఅని మంత్రి బొత్స సత్యనారాయణ సెలవిచ్చారు. మరి ఆ అప్పు ఇచ్చిన వారికి అదే విషయం చెప్పారా? అప్పు ఎంత తెచ్చారు? ఎందుకు తెచ్చారు? ఆ డబ్బే ప్రజలకు ఇస్తే ఎంత తెచ్చారు? ఎంత ఇచ్చారు వివరాలుచెప్పాలి. అంతిమంగా రుణభారం మోయవలసింది ప్రజలేకదా! పదిలక్షల కోట్లు అప్పు తీసుకువచ్చి, లక్ష కోట్లు పంచి మిగిలిన తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు బొక్కేరా? అభివృద్ధి లేకుండా రుణం ఎలా తీరుస్తారుచెప్పాలి. రుణాలు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రుణ వినియోగంపై విచారణ జరపాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు జిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న జనం!

*ప్రజలు వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది. కార్మికులు, కర్షకులు, కూలీలు తదితర పేద, మధ్యతరగతి ప్రజలు వారి జీవనోపాధి కోసం ఏ కాలంలో నైనా బతుకుతెరువుకై వ్యవసాయ పనులకు, ప్రభుత్వం వారి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లక తప్పదు. కానీ వారి పనివేళల్లో వేసవి మండే ఎండల తీవ్రత దృష్ట్యా మిట్టమధ్యాహ్నం వేళలో పనులను ఆపివేయాలి. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లేలా పనులను చక్క బెట్టుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణప్రమాదం సంభవి స్తుంది. నిపుణుల హెచ్చరికల దృష్ట్యా వేసవిలోని మండే ఎండల్లో తగు జాగ్రత్తలు, భద్రత పాటించకపోతే వడదెబ్బ బారినపడి అనారోగ్యాల పాలు కావలసి వస్తుంది. సమస్య తీవ్రమైతే ప్రాణనష్టం కూడా జరుగుతుంది.*



మేకిరి దామోదర్

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు కాలాలకు అతీత పరిస్థితులను చూస్తున్నాం, అనుభవిస్తున్నాం. వేసవి రాకముందే ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ఉక్కపోత, అకాల వర్షాలు, శీతాకాలంలో రాత్రిపూట వేడి, ఇలాంటి వాటి అన్నింటికీ వాతావరణ మార్పులే ప్రధాన కారణం. ఈ పరిస్థితులే దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. 2023లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే ప్రభుత్వాలను హెచ్చరించారు. వాటితో పోరాడేలా అధిక వేడి కార్యాచరణ ప్రణాళికలు, అవగాహన, రక్షణ చర్యలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పరస్పర విరుద్ధ వాతావరణాలే ఈ ఎల్‌నినో, లానినా. ఇవి రెండు స్పానిష్ పేర్లు. భూమధ్యరేఖ వెంబడి పసిఫిక్ మహాసముద్రం ఉపరితలంపై అసాధారణ వేడి లేదా చల్లదనం లాంటివినమోదవుతుంటాయి. దీన్నే సదరన్ అసిటేషన్ సిస్టమ్ అంటారు. దీని వలన ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలను, వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి. ఎల్‌నినో అయితే విపరీతమైన వేడి తక్కువ వర్షపాతం, లానినాలో వర్షాలు విపరీతంగా ఉంటాయి. ఈ రెండు పరిణామాలు ప్రతి నాలుగైదు ఏళ్లకు భ్రమణంలో ఈ రెండు పరిణామాలు ఒకదాని తర్వాత ఒకటి సంభవిస్తాయి. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. మనదేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. అందులో 1990-2020 మధ్యకాలంలో వడగాల్పుల వల్ల దేశంలో 25,983 మంది మరణించినట్లు ప్రభుత్వ గణాంకాలే చెప్తున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. 2015 నుంచి 2017 వరకు 973 మరణాలు సంభవించాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడదెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. వేసవిలో వచ్చే ప్రధాన సమస్యలు వడదెబ్బ, నీటి ఎద్దడి, మండుతున్న నిత్యవసర సరుకుల ధరలు వెరిసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పై సమస్యలపై సరైన నివారణ చర్యలు చేపట్టలేకపోతే తీవ్రమైన ప్రమాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పిల్లలు, వృద్ధులు, మధ్య వయసుల వారు అందరూ కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు



వెళ్లాల్సి ఉంది. రాజకీయ పార్టీలు పాలక ప్రతిపక్షాలు బురద రాజకీయాలు మాని వేసవిలో జనం బాధలు నివారణకు శాశ్వత పరిష్కారాలు చేపట్టాలి. నేడు వేసవి ఉష్ణోగ్రతలు ఏకంగా గత చరిత్రను తిరగరాసి రికార్డులు సృష్టిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా మనదేశంలో ఎక్కువ ప్రాణాలు హరిస్తున్న ప్రకృతి విపత్తుల్లో వేసవిలో అగ్నిప్రమాదాలు, పిడుగులు, సంభవిస్తున్నాయి. ప్రజలు నిత్యావసరాలు, చదువులు, పర్యాటక ప్రయాణాలు, పెళ్లిళ్ల లాంటివి ఎన్నోకార్యాల కోసం బయటకు తిరగాల్సి ఉంటుంది. కావున ప్రజలు వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది. కార్మికులు, కర్షకులు, కూలీలు తదితర పేద, మధ్యతరగతి ప్రజలు వారి జీవనోపాధి కోసం ఏ కాలంలో నైనా బతుకుతెరువుకై వ్యవసాయ పనులకు, ప్రభుత్వం వారి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లక తప్పదు. కానీ వారి పనివేళల్లో వేసవి మండే ఎండల తీవ్రత దృష్ట్యా మిట్టమధ్యాహ్నం వేళలో పనులను ఆపివేయాలి. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లేలా పనులను చక్క బెట్టుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణప్రమాదం సంభవిస్తుంది. నిపుణుల హెచ్చరికల దృష్ట్యా వేసవిలోని మండే ఎండల్లో తగు జాగ్రత్తలు, భద్రత పాటించకపోతే వడదెబ్బ బారినపడి అనారోగ్యాల పాలు కావలసి వస్తుంది. సమస్య తీవ్రమైతే ప్రాణనష్టం కూడా జరుగుతుంది. కావున 'చేతులు కాలాక ఆకులు పట్టుకునే' కంటే వేసవికాలంలో పిల్లలు, వృద్ధులు, మధ్యవయస్కులు అనే తేడా లేకుండా వడదెబ్బ నిశ్శబ్దంగా కబళించి వేస్తుంది. అందుకే ఎండ తగలకుండా ఉండే ప్రయత్నాలు చేయాలి. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి. వేసవిలో మన ఆరోగ్యం మన చేతుల్లోనే రక్షిత మంచినీరు తాగుతుండాలి. మజ్జిగ, నిమ్మకాయ రసం, పండ్ల రసాలు, కొబ్బరినీరు, తీసుకోవడం చాలా మంచిది. ఆహారం మితంగా తీసుకోవాలి. ఈకాలంలో దొరికే సొర, దోస, పుచ్చకాయ లాంటి నీరు అధికంగా ఉండే ఆకు కూరలు, కూరగాయలు ఆహారంలో తీసుకోవాలి. ముంజలు లాంటివి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఎప్పుడూ ఖాళీ కడుపుతో ఉండకూడదు. అనివార్యంగా బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకువెళ్లాలి. కళ్లకు కూలింగ్ అద్దాలు, తలకు, ముక్కుకు రక్షణగా టోపీ లేదా స్కార్ఫ్ గుడ్డ కట్టుకోవాలి. ఆహార పదార్థాలు తీసుకోవడంలో తగు జాగ్రత్తలు పాటించాలి. మసాలాలు, మాంసాహారం అధికంగా కొవ్వు ఉండే పదార్థాలకు, నూనెలు వేపుళ్లకు దూరంగా ఉండాలి. టీ, కాఫీ, వల్ల శరీరం డిహైడ్రేషన్‌లోనవుతుంది. కావున వీటిని నియంత్రించాలి. అలాగే బట్టలు ముదురు రంగు దుస్తులు వాడరాదు. లేత, తెలుపు, కాటన్ వస్త్రాలు చాలా శ్రేయస్కరం. అంతేకాదు వేడిమిని నియంత్రించగలవు. శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవాలి. సమ్మర్ కిట్‌లోపైన చెప్పిన వాటితోపాటు మెత్తని టవల్ ఓఆర్ఎస్, గ్లూకోజ్ ప్యాకెట్లు ఉంచుకోవడం మంచిది. అలాగే ఉష్ణోగ్రతలు అధికమవుతున్నందువల్ల అగ్నిప్రమాదాలు, విద్యుత్ పరికరాల వాడకంలో మొబైల్‌ఫోన్ల వాడకంలో, ప్రయాణ సాధనాలైన బైకులు, కార్లు వంటి వాడకంలో కూడా తగు జాగ్రత్తలు పాటించాలి. లేనిపక్షంలో అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రమాదాలు సంభవించి ఆస్తినష్టం, ప్రాణనష్టం కూడా తోడవుతుంది. వేసవి సెలవుల్లో పిల్లలు, పెద్దలు ప్రయాణాల్లో అప్రమత్తత ఎంతో అవసరం ఉంది. వేసవి కాలంలో ఎవరైనా ఎండలో తిరగవద్దు అంటారు. తిరగడం తప్పని పరిస్థితుల్లో ఎక్కడికి అక్కడ తగుజాగ్రత్తలు తీసుకుంటూ వేసవి చిట్కాలు పాటిస్తూ, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునే మనలో ఉన్న శక్తిని ఆయుధంగా చేబుని ఆందోళన చెందకుండా ఎండాకాలం గండాన్ని అలవోకగా దాటేసి హాయిగా వర్షాకాలన్ని ఆహ్వానిద్దాం. అన్నికాలాలను అధిగమిస్తూ జీవించడమే మనిషి జీవన స్వభావం. ఇదే ప్రకృతి మనకుఇచ్చిన అద్భుతమైన శక్తి సామర్థ్యం. ●

# పోషకాహార లోపం వ్యాధులకు మూలం

ఎస్.రామ కిష్టయ్య

ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు. కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఈ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీపడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటీ విద్యలు కూటి కొరకే అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందికి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువుపెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషహాకార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతోపాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ, వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చక్కెర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలోభాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలామంచిది. చిన్నారులకు కనీసం 9 నెలలవరకు తల్లి పాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి



నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30 వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం, ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాల్లో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75దాటింది. దాదాపు 22దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం35శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు లక్షలకోట్ల పంచవర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయ ఆదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్యపంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకులు ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లోకాకుండా ఆచరణతోకూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం. ●

# కౌలు రైతులను ఆదుకునేదెవరు?

మోటె చిరంజీవి

యేడాది యాసంగి సేద్యం రైతులను నట్టేట ముంచింది. పెరిగిన సాగు వ్యయాన్ని భరించి అప్పులు తెచ్చి మరీ ఎలాగోలాగా పంటలనుసాగు చేసిన రైతులు ప్రకృతి ప్రకోపంతో కుదేలైపోతున్నారు. ఈ సీజన్‌లో వరుసగా మూడోసారి వడగళ్లు కురవడంతో రైతులు కోలుకోలేని ఆర్థిక అప్పుల ఊబిలో కూరుకుపోయారు. మూడుసార్లు కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానలతో రైతుల పంటలన్నీ నాశనమయ్యాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో వడగళ్ల వానలు ఊహకందని నష్టాన్ని మిగిల్చాయి. 27వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందంటే అకాల వర్షాల బీభత్సం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఖమ్మం జిల్లాలో 20వేల ఎకరాలకుపైగా, జనగామ జిల్లాలో 21వేల ఎకరాల్లో, మెదక్ జిల్లాలో 15వేల ఎకరాల్లో ఇలా మొత్తంగా మూడు రోజుల్లో కురిసిన అకాల వర్షాలకు దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా. గత నెలలో కురిసిన వర్షాల ధాటికి రాష్ట్రవ్యాప్తంగా 72వేల ఎకరాల్లో వరిపంటకు నష్టం జరగ్గా, ఆ తర్వాత పదిహేను రోజుల వ్యవధిలోనే మరోసారి కురిసిన వడగళ్ల వానకు ఒక లక్షా 50వేల ఎకరాల్లో వివిధ పంటలు ధ్వంసమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు ఐదులక్షలా 50వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా వరి సాగు చేసిన రైతులకు కన్నీరే మిగిలింది. ఈ యేడాది యాసంగిలో తెలంగాణ రికార్డు స్థాయిలో 54 లక్షలపై చిలుకు ఎకరాల్లో వరి సాగయింది. అయితే అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగళ్ల వానలతో చేతికందిన వరిపంట నేలపాలైంది. వరి ధాన్యం గలలు వినిపించాల్సిన చోట రైతుల కన్నీటి కడగండ్లు వినిపిస్తున్నాయి. పలు జిల్లాల్లో కోతకు వచ్చిన వరి పైరు వడగళ్ల వానలకు పూర్తిగా దెబ్బతింది. చివరకు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం ప్రభుత్వం కొనేలోపే వర్షార్పణం కావడంతో రైతుల కళ్లలో కన్నీరు ప్రవహిస్తోంది. వరికోత దశలో అకాల వర్షాలు, వడగళ్లు పడుతుండడంతో వరి కంకులు రాలిపోయి ఉత్త గడ్డే మిగిలిందని రైతులు వాపోతున్నారు. కళ్లముందే పంట వడగళ్ల వానకు ధ్వంసమవుతున్నా చూస్తూ ఊరుకోవడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోకి కూరుకుపోయామని రైతులు కన్నీటి పర్యంతరమవుతున్నారు. అకాల వర్షాలకు రాష్ట్రంలో కౌలు రైతుల కష్టాలు అన్నీఇన్నీ కావు.



యేటేటా పంటసాగు కయ్యే పెట్టుబడులు పెరగడంతోపాటు భూమి కౌలుధర కూడా యేటా పెంచుతుండడంతో వారికి కష్టాలే మిగులుతున్నాయి. ఇది చాలదన్నట్లు అకాల వర్షాలకు వేలాది రూపాయలు కౌలు చెల్లించి, లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు కూడా దెబ్బతినడంతో వారు నిలువునా అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కొన్ని గ్రామాల్లో ఎకరాలకు రూ.25వేలు చెల్లించి మరీ భూములను కౌలుకు తీసుకున్న రైతులకు వడగళ్ల వాన కారణంగా కనీసం కౌలు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. పంట నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతున్నా కౌలు రైతులకు చెల్లించే విషయంలో ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులను అకాల వర్షాలు కలవరపెడుతున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే మూడుసార్లు కురిసిన వడగళ్ల, అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అకాల వర్షాలు రైతులను నీడలా వెంటాడాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కోతకు వచ్చిన దశలో వర్షాలు రైతుల పుట్టి ముంచుతున్నాయి. చేతికందిన పంట నేలపాలవుతుంటే రైతుల కన్నీళ్ల పర్యంతరం అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన ప్రభావంతో యాసంగి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. అన్నదాతలు ఊహించని విధంగా కష్టాల్లో పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాల ప్రభావంతో చేతికి రావలసిన మొక్కజొన్న పంట, వరి, శనగ తీవ్రంగా దెబ్బతినగా, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ముఖ్యంగా మామిడి రైతన్న కన్నీటి పర్యంతమయ్యాడు. మూడుసార్లు కురిసిన వర్షాల వల్ల పలు జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మామిడి కూరగాయలు ఇతర పంటలు దెబ్బతిన్నాయి. దీంతో కోట్ల రూపాయల దిగుబడులను రైతులు కోల్పోయారు. కనీసం పంట పెట్టుబడులు కూడా దక్కకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కొన్ని లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా అంచనా వేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12 నుంచి 13 లక్షల టన్నుల వరకు మామిడి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తే అకాల వర్షాల ప్రభావంతో సగం కంటే తక్కువకు మామిడి దిగుబడి పడిపోయే అవకాశం ఉందని ప్రస్తుతం తెలుస్తుంది. ఇదిలావుంటే కూరగాయల, పంటలు సైతం తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందిపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహాయం అందించడం మరిచి ప్రభుత్వంపైన విమర్శలు గుప్పిస్తుంది. ప్రతిపక్షాలు సూచనలు చేయాలి గాని డిమాండ్ చేయకూడదని అంటున్నారు విశ్లేషకులు. రైతులను ఆదుకునే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తక్షణ ఆర్థికసహాయం అందించాలి. ●

# లెఫ్టినెంట్ గవర్నర్‌లకు నేరుగా నియమించే అధికారాలు లేవు

## సుప్రీంకు చేరిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వివాదం



**న్యూఢిల్లీ, మే 17:** ఢిల్లీ పుర పాలక సంస్థలో లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ సభ్యులను నియమించడం అంటే ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని విస్మరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ నామినేషన్లు కేంద్రానికి ఎంతో కీలకంగా మారడాన్ని కూడా సుప్రీం బెంచ్ ఆశ్చర్యం వ్యక్తంచేసింది. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, జెబి పార్థీవాలాలతోకూడిన బెంచ్ ఢిల్లీప్రభుత్వం దాఖలుచేసి పిటిషన్ విచారణపై తీర్పును రిజర్వులో ఉంచింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు మున్సిపల్‌కౌన్సిల్‌లో పెద్దల నియామకానికి అధికారాలపై ఢిల్లీప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలుచేసింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో 250 మంది ఎన్నికైన కార్పొరేటర్లు ఉంటే 10 మంది నామినేటెడ్ సభ్యులు కూడా ఉంటారు. గత ఏడాది డిసెంబరులోనే ఆమ్ ఆద్మీపార్టీ బిజెపిని మున్సిపల్‌ఎన్నికల్లోకూడా ఓడించింది. మొత్తం 134 వార్డులను గెలుచుకుంది. ఎంసిడిలో 15 ఏళ్లపాటు పాలన కొనసాగించిన బిజెపికి చెక్‌పెట్టి మెజార్టీస్థానాలు దక్కించుకుంది. బిజెపి 104స్థానాలతో గెలిచింది. కాంగ్రెస్ పార్టీ మూడోస్థానంలో నిలిచి ఏడు స్థానాలు మాత్రమే గెలిచింది. ప్రత్యేక ప్రతినిధులుగా 12 మందిని ఎంసిడిలో నియమించడం కేంద్రానికి అంత ప్రత్యేకత ఏమిటని సుప్రీంప్రశ్నించింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఈ అధికారాలివ్వడం ఎన్నికైన ప్రజాప్రభుత్వాలను విస్మరించడమేనని బెంచ్ వెల్లడించింది. అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్‌జైన్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరపున వాదనలు వినిపించారు. జిఎన్‌సిటిడి చట్టంలోని69వ సవరణ నోటిపై అయిందని, దీనిప్రకారమే ఎల్జీకి అధికారాలంఉటాయని చెప్పారు. అయితే తాజాగా తెచ్చినసవరణలు ఢిల్లీసుపరిపాలనను దెబ్బతీస్తా యన్నారు. 1991 నాటి చట్టానికి తెచ్చిన 69వ సవరణ ప్రకారంచూస్తే ఢిల్లీని కేంద్ర రాజధాని ప్రాదేశిక ప్రాంతంగా మార్చినట్లు తెలుస్తోంది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు కొన్ని అధికారాలు దఖలుపరిచారని, మరికొన్నింటిని రాష్ట్రప్రభుత్వానికి దఖలు పరిచారని సంజయ్‌జైన్ వివరించారు. సీనియర్ న్యాయవాది అభిషేక్‌సింగ్వి ఢిల్లీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. ఎలాంటి ప్రత్యేక అధికారాలను కూడా గడచిన 30 ఏళ్లుగా రాష్ట్రప్రభుత్వానికి దఖలుపరచలేదని, లెఫ్టినెంట్ గవర్నర్‌లు నగరపాలిక సూచనలు సిఫారసుల ప్రకారమే ప్రత్యేప్రతినిధులను నామినేట్‌చేయాలిస ఉంటుందని వివరించారు. లెఫ్టినెంట్ గవర్నర్లు సొంతంగా ప్రత్యేక పతినిధులను నియమించే అధికారాలు లేవని సింగ్వి వాదించారు. 12 జోటన్లు ఉన్నాయని, 12 వార్డుకమిటీలున్నాయని, ఈప్రత్యేకప్రతినిధులను ఏ కమిటీలో అయినా నియమించవచ్చని 30 ఏళ్లలో తొలిసారి లెఫ్టినెంట్ గవర్నర్ నేరుగా ఈసభ్యులను ఎంసిడికి నియమించారని ఆప్ ప్రభుత్వం వాదించింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేవిధంగా లెఫ్టినెంట్ వర్నర్ నియామకాలున్నాయని వాదించింది. భూమి పోలీస్ శాంతిభద్రతలు మినహా మిగిలిన అన్నింటిలోను ఢిల్లీప్రభుత్వానికే హక్కులు అధికారాలుంటాయని సుప్రీం ఇప్పటికే స్పష్టంచేసింది. ఈప్రకారం మంత్రి మండలి సిఫారసులు ఆధారంగానే ఎంసిడికి సభ్యులనునియమించాలని, మున్సిపల్ చట్టంలోని సెక్షన్లను ఉదహరిస్తూ వాదనలు వినిపించారు.

# వచ్చే ఐదేళ్లలో మరింత వేడెక్కనున్న వాతావరణం



**జెనీవా, మే 17:** ప్రపంచవ్యాప్తంగా రానున్న ఐదేళ్ల మరింతగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1850నుంచి 1900 సంవత్సరం సగటుకంటే 1.15 సెంటిగ్రేడ్ అధికంగా ఉంటుందని హెచ్చరించింది. పారిస్ సదస్సు ఒప్పందాల్లో నిర్దేశించిన ప్రతి ష్ఠాత్మక లక్ష్యాలధిగమించి నమోదవ తాయని సమితి హెచ్చరించింది. వచ్చే ఐదేళ్లలో మూడింట రెండొంతుల సమయం లో ఉష్ణోగ్రతలుపెరుగుతాయని ప్రపంచ వాతావరణసంస్థ వెల్లడించింది. 2015 నుంచి 2022 మధ్య ఇప్పటివరకూ నమోదయిన అత్యంత వేడిమి కలిగిన ఎనిమిదేళ్ళ గడిచాయని, రానున్న కాలంలో వాతావరణంలో వచ్చే మార్పు లకొద్దీ వేగవంతమైన ఉష్ణోగ్రతలు మరింతపెరుగుతాయని అంచనావేసింది. 2023:2027 సంవత్సరాల మధ్య కనీసం ఒక సంవత్సరానికి పారిశ్రామిక పూర్వస్థాయిలకంటే వార్షిక ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రతలు 1.5 సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ ఉంటాయని, ప్రతి ఐదేళ్లకు 1.1 సెంటిగ్రేడ్‌నుంచి 1.8 సెంటీగ్రేడ్ వరకూ ఉంటుందని వివరించింది. ప్రపంచ వాతావరణసంస్థ చీఫ్ పెట్టెరి తాలాస్ మాట్లాడుతూ పెరుగుతున్న ఫ్రీక్వెన్సీ ఆధారంగానే ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంటుం దన్నారు. రాబోయే నెలల్లో వేడెక్కుతున్న ఎల్‌నినో అభివృద్ధి చెందుతుందని అం చనా వేసారు. మానవ ప్రేరేపిత వాతా వరణ మార్పులతోకలిసి ప్రపంచ ఉష్ణోగ్రతల్లో మార్పులు నెలకొంటాయని వివరించింది. ఆరోగ్యం, ఆహారభద్రత, నీటినిర్వహణ, పర్యావరణ వరంగా విస్తృత పరిణామాలకు దారి తీస్తుందని, ఇందుకు ప్రపంచ మానవాళి సిద్ధంగా ఉండాలని సమితి పరిధిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. జూలై నెలాఖరునాటికి ఎల్‌నినో అభివృద్ధిచెందే అవకాశాలు 60శాతం ఉన్నాయి. సెప్టెం బరు చివరినాటికి 80శాతంగా ఉంటా యని సంస్థ చీఫ్ వివరించారు. ఎల్‌నినో అభివృద్ధిచెందిన తర్వాత సంవత్సరంలో ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచుతుందని, 2024సంవత్సరంలో కూడా సంభావ్యత ఎక్కువ ఉంటుందన్నారు. వాస్తవానికి 1960 నుండి ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. 2015నుంచే కనీసం 1.5 సెంటిగ్రేడ్ చొప్పున పెరుగుతున్నట్లు ప్రపంచ వాతావరణసంస్థ హెచ్చరించింది. బ్రిటన్ వాతావరణ కేంద్రం వడ్డేళ్ల వాతావరణపరిస్థితుల అంచనాలపై అధ్యయనంచేసిన సమితి నివేదికలు ఇస్తుంది. 2023 నుంచి 2027 మధ్య ఒక సంవత్సరం 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌ను దాటిపోతుందని, అలాస్కా, దక్షిణాఫ్రికా, దక్షిణాసియా, ఆస్ట్రేలియాలలోని కొన్ని ప్రాంతాలలోనూ సుమారు అన్ని ప్రాంతాల్లో 2023లో ఉష్ణోగ్రతలు 1991నుంచి 2020 సగటుకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. అయితే దక్షిణ పసి ఫిక్ మహాసముద్రం పరిధిలోని కొన్ని ప్రాంతాలు సాధారణ సగటుకంటే మరింత చల్లగా మారే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితిపరిదిలోని ప్రపంచ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట

**బెంగళూరు, మే 17:** ముఖ్యమంత్రి రేసులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముఖ్యమంత్రిగా శివకుమార్, సిద్ధరామయ్యలలో ఎవరికి ఎంపిక చేయాలనే అంశంపై అధిష్టానం చర్చోచర్చలు జరుపుతున్న సమయంలో డికెకు ఊరట లభించింది. ఆయనపై ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన కేసులో డికెకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది.



ఆయనపై ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన కేసులో డికెకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయనపై దర్యాప్తుకు సంబంధించి మధ్యంత స్టే ఇస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సిబిఐ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణను జులై 14వ తేదీకి సుప్రీం వాయిదా వేసింది. జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సంజయ్ కారోల్‌లతో కూడిన ధర్మాసనం ఈ రోజు దీనిపై విచారణ చేపట్టింది. డికె శివకుమార్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. మే 23న ఇందుకు సంబంధించిన కేసు హైకోర్టు ముందుకు రానున్నట్లు చెప్పారు. దీంతో సిబిఐ వేసిన పిటిషన్‌ను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. శివకుమార్‌పై సిబిఐ ప్రొసీడింగ్స్ మీద ఫిబ్రవరి 10న కర్ణాటక హైకోర్టు స్టే విధించింది. 2017లో శివకుమార్ ఆస్తులపై ఐటి దాడులు జరిగాయి. ఈ కేసుకు సంబంధించి ఇడి దర్యాప్తును ప్రారంభించింది. ఇడి దర్యాప్తు అనంతరం ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు సిబిఐ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని కోరింది. సెప్టెంబర్ 25,2019న అనుమతి లభించడంతో అక్టోబర్ 3, 2020న శివకుమార్‌పై సిబిఐ అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. ఈ కేసు 2020 నాటిదిఅని, అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు సిబిఐ తనకు పదే పదే నోటీసులు జారీ చేయడం ద్వారా తనను మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని డికె శివకుమార్ ఎన్నికలకు కొన్ని నెలల ముందు హైకోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 10న స్టే ఇచ్చిన కోర్టు ఆ తర్వాత పలుమార్లు పొడిగించింది. దీంతో సిబిఐ దీనిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.



# పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఐరోపా కూటమి

**బ్రస్సెల్స్, మే 17:** 40 మిలియన్ల యూరోపియన్ ఓటర్లు ఇకపై ఐదేళ్ల కాలానికి కొత్త యూరోపియన్ పార్లమెంటు ప్రతినిధులను ఎన్నుకునేందుకు రంగం సిద్ధంచేసారు. వచ్చే ఏడాది జూన్ ఆరవ తేదీ, తొమ్మిదవ తేదీలమధ్య ఇయు అధ్యక్ష ఎన్నికలు ఉంటాయని బుధవారం ప్రకటించారు. ఐరోపా కూటమిలోని 27 సభ్యదేశాలనుంచి యూరోపియన్ పార్లమెంటుకు 700 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. యూరోపియన్ చట్టాలకు అనుగుణంగా ఈపార్లమెంటు కొనసాగుతుంది. స్ట్రాస్‌బర్గ్ కేంద్రంగా ఈపార్లమెంటు పనిచేస్తుంది. ఈ ఎన్నికలనంతరం యూరోపియన్ కమిషన్‌కు అధ్యక్షుడిని కూడా నియమిస్తారు. ప్రస్తుత ప్రెసిడెంట్ ఉర్సుల వాండర్‌లేయెన్ రెండోసారి కూడా ఆమెకొనసాగేందుకు ఆసక్తితో ఉన్నట్లు ఎక్కడా బహిరంగ వ్యాఖ్యలుచేయలేదు. కూటమిలో ప్రధానంగా ఉన్న వామపక్ష పార్లమెంటు సభ్యులు కీలకంగా ఉన్నందున వాండర్సెన్‌కు రెండోసారి రావాలనుకుంటే సాధ్యమవుతుందన్న అంచనాలున్నాయి. గత ఎన్నికలు 2019లో మే 23వ తేదీ 26వ తేదీలమధ్య జరిగాయి. కూటమి దేశాల ఆమోదానుసారం ఎన్నికల తేదీలునిర్ణయిస్తారు. నెదర్లాండ్స్‌లో గురువారం, మాల్టాలో శనివారం, ఫ్రాన్స్‌లో ఆదివారం ఇలా విభిన్న తేదీల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. కొన్ని దేశాలు బెల్జియం వంటి దేశాల్లో సార్వత్రిక ఎన్నికలు కూడా అదేరోజు జరుగుతాయి. బ్రిటన్‌దేశం ప్రాతినిధ్యం లేకుండా మొట్టమొదటిసారి 2024లో యూరోపియన్ యూనియన్ ఎన్నికలు జరుగుతున్నాయి. 2020లోనే బ్రెగ్జిట్‌పరంగా బ్రిటన్ కూటమినుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే.

# రైతులకు బిగ్ షాక్ - ఎరువులపై సబ్సిడీ తగ్గించే దిశగా సర్కార్ యోచన!

**న్యూఢిల్లీ,మే17:** ఈ యేడాది భారతదేశంలో రుతుపవనాలు రావడంలో 4 రోజులు ఆలస్యం అవుతుందని వార్తలు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇది నిజంగా చేదు వార్త కాగా, మరో బిగ్ షాకింగ్ న్యూస్ సిద్ధంగా అవుతుంది. రైతులపై ఎరువుల ధరల భారం పడనుంది. కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీని తగ్గించాలని నిర్ణయించారు. ఈ యేడాది భారత దేశంలో రుతుపవనాలు రావడంలో 4 రోజులు ఆలస్యం అవుతుందని వార్తలు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇది నిజంగా చేదు వార్త కాగా, మరో బిగ్ షాకింగ్ న్యూస్ సిద్ధంగా అవుతుంది. అవును రైతులపై ఎరువుల ధరల భారం పడనుంది. బుధవారం జరిగిన కేంనరద కేబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీని తగ్గించాలని నిర్ణయించారు. దాంతో రానున్న రోజుల్లో ఎరువుల ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ క్యాబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డిఎపి, ఎంఒపి వంటి ఎరువులపై న్యూట్రెండ్ ఆధారిత సబ్సిడీ అందుబాటులో ఉంది. ఇందులో మొత్తం 35.36 శాతం తగ్గించారు. ఎరువులపై సబ్సిడీ కొత్త రేట్లు త్వరలో విడుదల కానున్నాయి. ఎరువులపై కొత్త సబ్సిడీ రేట్ల గురించి ప్రభుత్వ వర్గాల నుంచి అనధికారిక సమాచారం వస్తోంది.



# బిజెపి ఓటమికి 'వన్ ఆన్ వన్' వ్యూహం



## మమతా బెనర్జీతో నితీష్, విపక్ష నేతల భేటీ

**కోల్‌కతా, మే 17:** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయాన్ని కైవసం చేసుకోవడంతో ఒక్కసారిగా విపక్షాలన్ని ఏకతాటిపైకి వచ్చి బిజెపిని ఎదుర్కొనేలా పావులు కదిపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఈ పాటికే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాను ముందుగానే కాంగ్రెస్‌కి మద్దతిస్తానని ప్రకటించిన సంగతా తెలిసిందే. అయితే ఆ అనూహ్యమైన యూటర్న్ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తో జరిగిన సమావేశం అనంతరమే దీదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనతాదళ్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు జనతాదళ్ పార్టీ సీనియర్‌నాయకుడు కెసి త్యాగి చెప్పారు. ఆయన మమతాకు విపక్షాల మధ్య సమస్యలు పరిష్కారమయ్యేలా ఐక్య సూత్రం వన్‌ఆన్ వన్ వ్యూహం గురించి తెలియజేసిన తర్వాతే ఆమె ఇలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నిజానికి మమత 2024 ఎన్నికలకు ముందు కాంగ్రెసేతర థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని అనుకున్నారని చెప్పారు. నితీష్‌తో జరిగిన సమావేశం అనంతరం ఈ వ్యూహానికి సానుకూలంగా స్పందించినట్లు త్యాగి తెలిపారు. ఈ మేరకు మమతా బలమైన పార్టీలన్నీ 2024 ఎన్నికలకు బిజెపిని తమ సొంత గడ్డపై ఎదుర్కొనడం కోసం కలిసి ఉండాలని అన్నారు. నితీష్‌కుమార్ వ్యూహాన్ని అంగీకరిస్తూ ప్రతిపక్ష పార్టీలన్నీ బిజెపికి వ్యతిరేకంగా ఒకరిపై ఒకరు అభ్యర్థులను నిలబెట్టాలనే నిర్ణయానికి వచ్చారు. ప్రతిగా ప్రతిపక్ష పోటీలో ఉన్న జాతీయ పార్టీల్లో 200 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ మద్దతివ్వాలని చెప్పారు. అలాగే ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట బిజెపి పోరాడదు. అందుకు ఉదాహరణ కర్ణాటకలో కాంగ్రెస్ విజయమే. ప్రజలు దౌర్జన్యాలను వ్యతిరేకిస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులు బుల్డోజర్ చేయబడుతున్నాయి అని బెనర్జీ అన్నారు. ఎక్కడైనా బలంగా ఉన్నవారి ప్రాంతంలో వారిని కలిసి పోరాడాలి. ఉదాహరణకు పశ్చిమబెంగాల్‌లో తృణమూల్, ఢిల్లీలో ఆప్, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వి యాదవ్ వాళ్లు పోరాడాలి. అలాగే తమిళనాడులో ఎంకెస్టాలిన్ పోరాడాలన్నారు.

బలమైన పార్టీకి మన ప్రాధానత్య ఇవ్వాలి. కాంగ్రెస్‌కు 200 సీట్లు వచ్చి బలంగా ఉంటే పోరాడనివ్వండని, అందుకు మద్దతిస్తాం అని మమతా చెప్పారు. అంతేగాదు మనం బిజెపిని ఓడించి మంచి జరగాలంటే కొన్ని ప్రాంతాలలో మనల్ని మనం త్యాగం చేసుకోక తప్పదని బెనర్జీ అభిప్రాయపడ్డారు.



# హిందూజా ఛైర్మన్ శ్రీచంద్ పరమానంద్ హిందూజా కన్నుమూత

**లండన్:** హిందూజాగ్రూప్ ఛైర్మన్, హిందూజా సోదరుల్లో పెద్దసోదరుడు శ్రీచంద్‌పరమానంద్ హిదూజా బుధవారం లండన్‌లో కన్నుమూసారు. గత కొద్దికాలంగా ఆయన వయోభారం సంబంధిత అస్వస్థతకు గురయి చికిత్సపొందుతున్నారు. 87ఏళ్ల హిందూజాకు సోదరులు గోపిచంద్, ప్రకాశ్ అశోక్ సోదరులు హిందూజాగ్రూప్ పారిశ్రామిక సామ్రాజ్యానికి సారథులుగా వ్యవహ రిస్తున్నారు. బ్రిటన్ పౌరసత్వంతో ఉన్న హిందూజా సోదరులు అక్కడినుంచే పారిశ్రామిక సామ్రాజ్యం విస్తం ణకు కృషిచేసారు. స్వేచ్ఛా విపణిలో హిందూజా గ్రూప్‌ను ఆసియా, మధ్యతూర్పు, యూరోప్, అమెరి కాల్లో విస్తరిం చారు. బ్యాంకింగ్‌రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకును స్థాపించి కొత్తతరం ప్రైవేటు బ్యాంకుల స్థాపనకు నాంది పలికారు. భారత ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో ఎన్ ఆర్ఐలపరంగా హిందూజాగ్రూప్ విశేష కృషిచేసింది. ఎస్‌పిహిందూజాకు షానూ, వినూ అనే ఇద్దరు కుమార్తె లున్నారు. హిందూజాగ్రూపును బ్యాంకింగ్; కెమికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో విస్తరించారు. ప్రపంచ వ్యా ప్తంగా రెండులక్షలమంది ఉద్యోగులు సంస్థల్లో పనిచే స్తు న్నారు. 2022 సండే టైమ్స్ యుకె రిచ్‌లిస్ట్‌లో హిం దూజా కుటుంబం పేరు అగ్రస్తానంలో నిలిచింది. 28 బిలియన్ పౌండ్ల వ్యాపార అధినేతలుగా గుర్తింపు పొందారు.

# డ్రగ్స్ అక్రమ రవాణా.. 3 వారాల్లో ఇద్దరిని ఉరి తీసిన సింగపూర్ ప్రభుత్వం

## గతేడాది 11 మందికి మరణశిక్ష!


**సింగపూర్, మే 17:** మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకునేందుకు సింగపూర్ సర్కార్ పటిష్ట చర్యలు చేపడుతోంది. డ్రగ్స్ ముఠాల ఆటకట్టించి దేశంలో మత్తుపదార్థాలబారి నుంచి కాపాడేందుకు ఎలాంటి శిక్షలకైనా వెనుకాడటం లేదు. తాజాగా డ్రగ్స్ విక్రయిస్తూ దొరికిపోయిన వారికి ఉరిశిక్షను అమలు చేసింది. అయితే గత 3 వారాల్లోనే డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడి దోషులుగా తేలిన ఇద్దరికీ ఉరి వేసింది. అయితే ఇందులో మొదట ఉరిశిక్ష విధించిన వ్యక్తి భారత్‌కు చెందిన 46 ఏళ్ల తంగరాజు సుప్పయ్య. తంగరాజు సుప్పయ్యకు ఏప్రిల్ 26న మరణదండన విధించింది. 2022 ఇలా మత్తు పదార్థాల అక్రమ రవాణా కేసుల్లో దోషులుగా తేలిన 11 మందికి ఇలా మరణశిక్షను అమలు చేసింది. 2019లో 1.5 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ 36 ఏళ్ల సింగపూర్‌కు చెందిన వ్యక్తి పట్టుబడ్డాడు. దీంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సింపూర్ పోలీసులు అతడిని కోర్టులో ప్రవేశపెట్టి అనంతరం జైలులో ఉంచారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలను కోర్టు సింగపూర్ పోలీసులు సమర్పించగా కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో దోషిగా తేలి మరణ దండనకు గురైన వ్యక్తి కుటుంబం విజ్ఞప్తి మేరకు అతని పేరు, వివరాలు వెల్లడించలేదని సింగపూర్ సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ కేసులో దోషిగా తేలిన వ్యక్తికి చట్టప్రకారం అన్ని అవకాశాలు ఇచ్చామని తెలిపారు. ఈ కేసును సమీక్షించి ఉరిశిక్షను నిలిపివేయాలని ఆ వ్యక్తి చేసుకున్న క్షమాభిక్ష పిటిషన్ కొట్టివేయడంతో మరణదండన విధించినట్లు తెలిపారు. సింగపూర్ మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకుని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం పటిష్ట చట్టాలు రూపొందిస్తే డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవచ్చని భావించారు. 500 గ్రాములకు మించి మత్తు



పదార్థాలు సరఫరాచేసేవారికి ఏకంగా ఉరిశిక్ష విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ చట్టం ఆధారంగానే వీరికి మరణదండనను అమలు చేశారు. అయితే సింగపూర్‌లో పెరుగుతున్న మరణశిక్షల అమలులో అంతర్గ తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు పెరుగు తున్నాయి. దీంతో మరణశిక్షను రద్దు చేయాలని వివిధ సంఘాలు, సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. గతేడాది 11 మందిని ఈ యేడాది ఇప్పటివరకే ఇద్దరికి మరణదండన విధించడంతో సింగపూర్‌తో పాటు అంతర్జాతీయంగా ఈ డిమాండ్లు పెద్ద ఎత్తున వస్తున్నాయి. అయితే గతంలో ఉన్న మరణశిక్షను కొన్నిరోజులు నిలిపివేశారు. అయితే వీటిని మార్చి 2022లో సింగపూర్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అప్పటి నుంచి 13 మంది ఖైదీలకు మరణశిక్ష విధించడంతో మరోసారి వీటిని రద్దు చేయాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1019, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,83,152

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1019 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,83,152కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,39,965మంది కోలుకోగా 11,393మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,794చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,496కి చేరగా, 80,19, 249మంది వరకు కోలుకున్నారు. 1,48,545మంది ప్రాణాలు కోల్పో యారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,004కి చేరింది. అందులో 68,28,626మంది కోలుకున్నారు. 71,902మంది మర ణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,890కి చేరింది. అందులో 40,47,253మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 36,10,334కి చేరింది. 35,71,938మంది కోలుకున్నారు. 38,076మంది మరణించారు.



# బైడెన్‌కు సీలింగ్ భయం క్వాడ్ దేశాధినేతల సదస్సు రద్దు

**వాషింగ్టన్, మే 17:** ఆస్ట్రేలియా వేదికగా వచ్చే వారం జరగబోయే క్వాడ్ సదస్సు రద్దయ్యింది. అగ్రరాజ్యంలో నెలకొన్న అత్యవసర పరిస్థితుల కారణంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సిడ్నీ పర్యటనకు రావట్లేదు. దీంతో క్వాడ్ దేశాధినేతల సదస్సును రద్దు చేస్తున్నట్లు ఆసీస్ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ వెల్లడించారు. అమెరికాకు డెట్ సీలింగ్ సమస్య వెంటాడుతోంది. డెట్ సీలింగ్‌కు చట్టసభ ఆమోదం లభించకపోతే అగ్రరాజ్యం దివాలా తీసే ప్రమాదముంది. దీంతో ఈ అంశంపై జో బైడెన్ ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈ వారాంతంలో మొదలయ్యే తన ఆసియా పర్యటనను బైడెన్ కుదించుకున్నారు. జపాన్‌లో జరిగే జీ-7 సదస్సుకు హాజరుకానున్న బైడెన్, ఆ తర్వాత వెళ్లాల్సిన ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియా పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఈ విషయాన్ని ఆసీస్ ప్రధాని అల్బనీస్‌కు అమెరికా అధ్యక్షుడు ఫోన్లో సమాచారమిచ్చారు. అయితే మే 19-21 తేదీల్లో జపాన్‌లోని హిరోషిమా వేదికగా జీ-7 సదస్సు జరగనుంది. ఆ తర్వాత 22 నుంచి 24 వరకు సిడ్నీలో క్వాడ్ సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే బైడెన్ తన పర్యటనను వాయిదా వేసుకోవడంతో క్వాడ్ సదస్సును రద్దు చేస్తున్నట్లు ఆసీస్ ప్రధాని అల్బనీస్ వెల్లడించారు. వచ్చే వారం క్వాడ్ సదస్సు జరగట్లేదు. ఈ వారాంతంలో జరిగే జీ-7 సదస్సులోనే క్వాడ్ దేశాధినేతలు భేటీ అవుతారు. అయినప్పటికీ భారత్, జపాన్ ప్రధానులు మోడీ, కిషిదాను మేం మా దేశానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. దీని గురించి వారితో చర్చిస్తున్నాం. పర్యటనపై భారత్, జపాన్ ప్రధానుల నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు అని అల్బనీస్ వెల్లడించారు. అయితే తన ఆసీస్ పర్యటనను రద్దు చేసుకున్న బైడెన్, అల్బనీస్‌ను అమెరికాకు రావాలని ఆహ్వా నించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ కూడా వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్నారు. జూన్ 22న మోడీకి బైడెన్ శ్వేతసౌధంలో ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఇక జపాన్‌లో జరిగే జీ-7 సదస్సుకు కూడా మోడీ హాజరుకానున్నారు. ఆ సదస్సులో భాగంగా మోడీ, బైడెన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు.

# గూఢచర్యం ఉపగ్రహ పనితీరును వీక్షించిన కిమ్‌జాంగ్ ఉన్




**సియోల్, మే 17:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ దేశంలో మొట్టమొదటి మిలిటరీ నిఘా ఉపగ్రహపనితీరునుపరిశీలించారు. అంతేకాకుండా ఈ ఉపగ్రహంతో భవిష్యత్‌ప్రణాళికలతో ముందుకు పోవాలని కూడా ఆదేశించారు. ముందురోజు ఈ ఉపగ్రహాన్ని వీక్షించినట్లు కొరియా కేంద్ర వార్తాసంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. నెలరోజుల క్రితం కిమ్ ఈ శాటిలైట్ నిర్మాణాన్ని కూడా పరిశీలించారు. ఈ నిఘా ఉపగ్రహం ప్రయోగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గతనెల 18వ తేదీ ఇందుకు సంబంధించిన సమాచారం లీక్ అయింది. ఉత్తరకొరియా ఇప్పటికే శిలాజింధనంతోకూడిన ఖండాంతర బాలిస్టిక్‌క్షిపణిని పరీక్షించిందన్న సమాచారంకూడా వెలువడటంతో దక్షిణకొరియా మరింతగా అప్రమత్తం అయింది. నిషేధిత ఆయు ప్రయోగాల్లో మళ్లీ కిమ్‌జాంగ్ ఈ పరీక్షలతో వెలుగులోకి వచ్చారు. గగనతల వాతావరణపరీక్షలు, సాధారణ తనిఖీల అనంతరం వాటిని ప్రయోగించే సామర్థ్యం వివరాలను ఇతర శాస్త్రవేత్తలతోకలిసి పరిశీలించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. అమెరికా, దక్షిణకొరియాలు ఉద్రిక్తతలను పెంచేవిధంగా వ్యవహరిస్తున్నాయని, ఆత్మరక్షణకోసం తమ దేశం ఎప్పటికీ సంసిద్ధంగానే ఉంటుందని పేర్కొన్నారు. ఈనిఘా ఉపగ్రహం భవిష్యత్ కార్యాచరణకుసైతం కిమ్‌గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తేలింది. గత ఏడాది డిసెంబరులోనే కిమ్ ఈ గూఢచర్యం ఉపగ్రహ నిర్మాణానికి ఆదేశాలు జారీచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌నాటికే పూర్తి అవుతుందని కూడా ప్రకటించారు. ఇపుడు నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ ఉపగ్రహ పనితీరును కూడా తన కుమార్తెతోకలిసి పరిశీలించారు. అయితే ఈ ఉపగ్రహం తీసిన ఛాయాచిత్రాలు నలుపుతెలుపు రంగుల్లో ఉన్నాయని, అందునా స్పష్టత లేదని దక్షిణకొరియా విమర్శించింది.

# ప్రపంచ దేశాల్లో 68.85 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు 68.75 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 17:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ ఉధృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటం పౌరులకు ఆందోళన పెంచుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.75 లక్షలమంది చనిపోయారు. మరో 38,986 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6289 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.31 లక్షలమంది చనిపోయారు. మరో 6319 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

# సిఎం మాట్లాడుతుండగా వేదికపైకి బిడ్డను విసిరేసిన తండ్రి

**భోపాల్, మే 17:** ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించేందుకు ఓ తండ్రి యేడాది వయసున్న కొడుకును వేదికపైకి విసిరేసిన ఘటన చర్చనీయాంశమైంది. వివరాల్లో వెళితే. మధ్యప్రదేశ్‌లో ముఖేష్ పటేల్, నేహా అనే దంపతులు ఉన్నారు. వీరికి ఇటీవల ఓ కొడుకు జన్మించాడు. అయితే ఈ బాలుడికి గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయిఏత అప్పటి నుంచి ముఖేష్, నేహా వైద్య ఖర్చులు పెట్టేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినా కానీ కొడుకు ఆరోగ్యం బాగుండాలని రూ.4 లక్షల వరకు చికిత్సకు ఖర్చు చేశారు. అయినా బాలుడి ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో చిన్నారిని అతని తల్లిదండ్రులు ఇటీవల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే వైద్యులు శస్త్రచికిత్స చేసేందుకు రూ.3.50 లక్షల వరకు అవుతుందని తెలిపారు. దీంతో ఆ తల్లిదండ్రులకు డబ్బు ఎలా సమకూర్చాలో అర్థంకాక సతమతమయ్యారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సాగర్ ప్రాంతంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. దీనికి ముఖేష్, నేహా కూడా తమ బిడ్డను తీసుకుని వెళ్లి సిఎంకు తమ గోడును తెలపాలని అనుకున్నారు. ఎక్కువ మంది ఉండడంతో సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా సిఎం దృష్టి తమపై పడాలని ముఖేష్ యేడాది వయస్సున్న కొడుకును ఒక్కసారిగా వేదికపైకి విసిరేశాడు. అది గమనించిన భద్రతా సిబ్బంది బాబును కాపాడి తల్లికి అప్పగించారు. ఆ తర్వాత సిఎం అసలు విషయం తెలుసుకుని ఆ బాలుడికి వైద్య సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు.





బుధవారం ట్యాంక్‌బండ్‌పై పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా కొత్తగా ఏర్పాటు చేసిన సిగ్నల్‌ను ప్రారంభిస్తున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులున్నారు.

## ట్యాంక్‌బండ్‌పై పాదచారుల కోసం సిగ్నల్ ఏర్పాటు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నగరంలోని ట్యాంక్‌బండ్ ప్రధాన రహదారిపై పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా మధ్య భాగంలో కొత్తగా పెలికాన్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. దీనిని బుధవారం నగర కొత్వాల్ ఆనంద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని 30 చోట్ల ఇటువంటి సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు పాదచారులు ఎక్కడబడితే అక్కడ రోడ్డు దాటడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుండడంతో ఈ తరహా సిగ్నల్స్‌ను నెలకొల్పామని ఆయన తెలిపారు. 15నుంచి 20 సెకన్ల పాటు వాహనాలను ఆపేలా ఈ సిగ్నల్స్ పనిచేస్తాయని, ఈ సమయంలో పాదచారులు రోడ్డును దాటాలని ఆయన సూచించారు. దేశంలో తొలిసారిగా ఈ సిగ్నల్స్‌ను స్వచ్ఛంద సంస్థలకు చెందిన కార్యకర్తలు నిర్వహిస్తారని ఆనంద్ తెలిపారు. నగరంలో పాదచారుల భద్రత కోసం, వారి రాకపోకల కోసం పోలీసు శాఖతో పాటు బల్దియా అధికారులు అనేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడంతోపాటు సిగ్నల్స్‌ను నెలకొల్పడం జరిగిందని ఆయన అన్నారు. ఇదేసమయంలో ట్రాఫిక్‌పోలీసులకు వందబాడీవోర్నకెమెరాలను కమిషనర్ అందజేశారు. దీనివల్ల ట్రాఫిక్ పోలీసులు విధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని, ట్రాఫిక్‌కు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఘటన జరిగినా అంతా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. దీంతో పాటు ట్రాఫిక్ పోలీసు లకు కిట్స్‌ను ప్రధానం చేశారు. ఇందులో రెయిన్ కోట్, రెయిన్ షూలతో పాటు గ్లూకోజ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వున్నాయి.కార్యక్రమంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు, కో ఆర్డినేషన్ విభాగం జాయింట్ సిపి గజారావు భూపాల్, బల్దియా నోడల్ అధికారి ప్రియాంక, ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే సహ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిటీ పోలీసు విభాగంలో 94 మంది ఇన్‌స్పెక్టర్ల బదలీ

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నగరపోలీసు విభాగంలో పనిచేస్తున్న 94 మంది ఇన్‌స్పెక్టర్లను బదలీ చేస్తూ కొత్వాల్ ఆనంద్ బుధవారం నాడు ఆదేశాలు జారీ చే శారు. బదిలీ అయిన వారిలో శాంతి భద్రతల పోలీసు స్టేషన్లతో పాటు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ తదితర విభాగాలకు చెందిన వారు వున్నారు.బదిలీ అయిన వారిలో కొందరు దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న వారుకాగా ఇంకొందరిపై పలుఅభియోగాలు రావడంతో వేటు పడినట్లు సమాచారం.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** అటవీ సంరక్షణ ప్రధాని అధికారి, అటవీ దళాల అధిపతిగా(పిసిసిఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) నియమితులైన ఆర్ఎం డోబ్రియాల్ సచివాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి తన నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు.

## సాగునీటి భూముల్లో మొక్కలు నాటేందుకు చర్యలపై సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి భూముల్లో మొక్కలు నాటేందుకు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల, పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులో సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థలకు సంబంధించి అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలు, డిఆర్‌డిఓలు, జిల్లా నీటిపారుదల అధికారులతో కూడిన సంయుక్త బృందాల పరిశీలన అనంతరం కాలువల గట్ల వెంబడి 389 బ్లాకులకు మైక్రోప్లాన్ రూపొదించినట్లు అధికారులు తెలిపారు. కలప, ఫలాలను ఇచ్చే మొక్కలు, అటవీ, గ్రామపంచాయతీ నర్సరీలలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. మూడు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చేపట్టే ప్లాంటేషన్ నమూనాను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు. మూడు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ట్రెంచింగ్ చేపట్టేందుకు డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. జూన్ 15వ తేది నుంచి పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో పిసిసిఎఫ్ ఆర్ఎండి డోబ్రియాల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

## ప్రధానిగా మోడీ తొమ్మిదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు భారీ బహిరంగ సభలు

### మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** ప్రధానమంత్రిగా నరేంద్రమోడి తొమ్మిదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా నెల రోజులు పాటు మహాజన్ సంపర్క్ అభియాన్ నిర్వహిస్తున్నామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 396 బహిరంగ సభలు నిర్వహిస్తామని, వీటిలో 52 భారీ బహిరంగ సభలు ఉంటాయన్నారు. ఈ సభల్లో రెండు తెలంగాణలో ఉంటాయన్నారు. ఒకటి ఉత్తర తెలంగాణలో, మరొకటి దక్షిణ తెలంగాణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈనెల 23న పది లక్షల మంది బూత్ కార్యకర్తలతో ప్రధాని మోడి వర్చువల్ పద్ధతిలో ప్రసంగించనున్నారన్నారు. అదేవిధంగా 25వ తేది నుంచి 30వ తేది వరకు ఘర్‌ఘర్‌కు బిజెపి కార్యక్రమం నిర్వహిస్తామని, 25న ఎమర్జెన్సీ దినం సందర్భంగా ఆనాటి అరాచకాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.

## మొండెంలేని మహిళ తల లభ్యం

### భయభ్రాంతులకు గురైన స్థానికులు

**హైదరాబాద్(మలక్‌పేట), మే 17 ప్రభాతవార్త:** గుర్తుతెలియని మొండెంలేని మహిళ తల లభ్యమైన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ కథనం ప్రకారం గుర్తు తెలియని మొండెంలేని మహిళ తలను బ్లాక్ కవర్‌లో పెట్టి మూసారాంబాగ్ తీగలగూడ మూసీ పరివాహక ప్రాంతంవద్ద పడవేసి వెళ్లారు. కాగా ఉదయం పారిశుద్ధ్య కార్మికులు గమనించి మలక్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు తలను స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన ప్రాంతాన్ని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డిసిపి ఆనంద్, ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్‌లు సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి విచ్చేసి దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాలు సంఘటనాప్రాంతానికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మహిళను హత్యచేసి తలను తెచ్చి ఇక్కడ పడవేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఈమేరకు ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్కఛాన్స్ ఇవ్వండి మీబతుకులు బాగు చేస్తాం

### తెలంగాణ ప్రజలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, మే 17,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులను రోడ్డున పడేసి ద్రోహులను కెసిఆర్ పక్కన పెట్టుకున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ విమర్శించారు. సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని.. మీబతుకులు బాగు చేసేందుకు మాకు ఒక్క ఛాన్స్ ..ఒకే ఒక్కఛాన్స్ ఇవ్వండంటూ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఖేలో భారత్ జీతో భాగ్యనగర్ క్రీడల్లో భాగంగా బషీర్‌బాగ్ నిజాం కాలేజీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను బండి సంజయ్ వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం మాత్రమే తృప్తిగా ఉందని ఆరోపించారు. అందువల్ల రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సిఎం కుటుంబం మాత్రమే జరుపుకోవాలని సూచించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని కుంభకోణాలే తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ ద్రోహులను కెసిఆర్ చంకలో వేసుకుని తీరుగుతున్నారని ..కెసిఆర్ తెలంగాణను ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కర్ణాటక ఎన్నికలపై స్పందించిన బండి ..కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రేస్ గెలిస్తే గాంధీభవన్‌లో తప్పా ఏప్రాంతంలో సంబురాలు జరగలేదన్నారు. కాంగ్రేస్ పాఆర్టీకి మన రాష్ట్రంలో కేడర్‌లేదని బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియేనని ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి ఎంపిలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఖేలో ఇండియా "పేరుతో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎంపి లక్ష్మణ్ మంచి నిర్ణయంతో హైదరాబాద్‌లో కూడా ఈక్రీడలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# ఇతర రాష్ట్రాల మద్యం తెలంగాణలో అమ్మడం నేరం



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మైలార్‌దేవ్‌పల్లి, మే 17 ప్రభాతవార్త :** ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సీసాలు అక్రమంగా తీసుకురావడం చట్టరీత్యా నేరమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గత వారం రోజుల నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన 1330 మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని మంత్రి వివరించారు.ఉప్పర్‌పల్లిలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర రా ష్ట్రాల నుంచి అక్రమంగా తీసుకొస్తున్న మద్యం మాఫియాపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 85 కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలియజేశారు.

ఇతర రాష్ట్రాల మద్యం రాష్ట్రంలో అమ్మడం నేరమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తయారు చేసిన మద్యం బాటిళ్లను మా త్రమే వినియోగదారులు కొనుగోలుచేయాలని ఆయన తెలియజేశారు. విలేకర్ల సమా వేశంలో రాష్ట్రఎక్సైజ్ సూపరిండెంట్ డేఇవిడ్ రవికాంత్,డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య, సత్యనారయణ,శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్‌తోపాటుపలువురు పాల్గొన్నారు.

### మంత్రి సబిత పిఏ అంటూ ఘరానా మోసం

# కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ రూ.17.65లక్షలు స్వాహా

**హైదరాబాద్, మే 17,ప్రభాతవార్త:** మంత్రి వ్యక్తిగత సిబ్బందిమంటూ నమ్మించి సమగ్ర శిక్షా అబియాన్ పథకం కింద పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన ఉత్పత్తుల కాంట్రాక్టు ఇప్పిస్తామని మోసానికి పాల్పడ్డారు. ఇందుకు ఏకంగా 17.65లక్షల డబ్బును కాజేశారు. బాధిత ఫిర్యాదు మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద స్కూల్ షూస్ ,బ్యాగులు, సాక్సులు, విద్యార్థులుప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. వీటిని సరఫరా చేసేందుకు హారియాణా రాష్ట్రానికి చెందిన లిబర్టీ షూస్ సంస్థ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రికి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం జికె కుమార్ ,బెల్లి తేజ, ఆంజనేయులు రమేష్‌రెడ్డి అనే వ్యక్తులు కంపెనీ నిర్వాహకులను సంప్రదించారు. జీకె కుమార్ మంనరతి వ్యక్తిగత సహాయకుడిగా, తేజ రెండో సహాయకుడిగా ,ఆంజనేయులు రాజకీయ కార్యదర్శిగా ,రమేష్‌రెడ్డి పిఆర్వోగా పరిచేయం చేసుకుని కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి డబ్బును తమ ఖాతాలో వేయించుకున్నారు. అయితే ఇప్పటివరకు కాంట్రాక్టు రాకపోవడంతో తీసుకన్న మొత్తాన్ని ఇవ్వాలని లిబర్టీ ప్రతినిధులు కోరగా తప్పుడు ఇన్వాయిస్‌లతో నమ్మించే ప్రయత్నం చేశారు.

అనుమానం వచ్చిన కంపెనీ వారు ఈవ్యవ హారంపై బంజారాహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈకేసులో పోలీసులు 7గురు వ్యక్తులపై కేసు నమో దు చేశారు. కాగా జీకేకుమార్ గతంలో మంత్రి వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసినట్లు సమాచారం.

# ఉల్లి బస్తా రూ.50: మార్కెట్‌లో ధరలు పతనం

### కూలీ ఖర్చులు కూడారాని రైతులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఆరుగాలం కష్టించి పండించిన ఉల్లి పంటకు మార్కెట్‌లో అమ్ముకోవాలని తీసుకెళ్లే కనీసం కూలీ ఖర్చులు రాకపోవడంతో కన్నీటి పర్యాంతమవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లికి గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. మార్కెట్‌లో బస్తాకు కనీసం 100 రూపాయలు కూడా రాకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఒక రైతు ఉల్లిపాయ బస్తాను కేవలం 50 రూపాయలకే అమ్మేయాల్సి న పరిస్థితి తప్పలేదు. జిల్లాలోని శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఓ రైతు అతి తక్కువ ధరకు ఉల్లి బస్తాలను అమ్మేయడంతో పలువురు వాటి కోసం ఎగబడ్డారు. అసలు విషయానికి వస్తే ఆ రైతు ఉల్లిగడ్డలను అమ్ముకునేందుకు వరంగల్ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ వ్యాపారులు అతి తక్కువ ధరలకు అడగడంతో చేసేదేమీ లేక చివరకు వాటిని తీసుకుని వెళ్లేందుకు రవాణా చార్జీలు కూడా వచ్చే వీలు లేకపోవడంతో జాతీయ రహదారి పక్కన కొత్తగట్టు వద్ద లారీ ఆపి ఉల్లిగడ్డను బస్తా 50 రూపాయలకే అమ్మేశారు. ఈ సంఘటన తెలంగాణలో ఉల్లి రైతుల దుస్థితి అద్దం పడుతోంది. కాగా రాష్ట్రంలో 65 వేల ఎకరాల్లో ఉల్లి సాగవుతోంది. ఇందులో యాసంగి పంట 36 వేల ఎకరాల్లో ఉంది. ఇటీవల రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో దాదాపు 25 వేల ఎకరాల్లో ఉల్లిగడ్డలు పొలాల్లోనే కుళ్లిపోయాయి. అధిక ధరలకు విత్తనం కొనుగోలు చేసి, ఎరువులు, పురుగుమందులు వేసి పంటను కాపాడుకుంటే చేతికంది వచ్చిన తరుణంలో అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయి.

రాష్ట్రంలోని రంగారెడ్డి, గద్వాల, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట్, ఖమ్మం, జగిత్యాల, నిజామాబాద్, మహబూబాబాద్, జనగామ, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట్, నారాయణపేట్, మహబూబ్‌నగర్, వికారాబాద్ తదితర జిల్లాల్లో ఉల్లి సాగవుతోంది. అయితే వర్షాలకు సగానికి పంట కుళ్లిపోయిన పరిస్థితుల్లో మిగిలిన పంటకు అయినా మంచి రేటు వస్తుందని ఆశించినా అది కూడా లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా 3 రోజుల పాటు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

### రాష్ట్ర పండుగను తలపించేలా ఏర్పాట్లు: తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** మృగశిర కార్తె సందర్భంగా జూన్ నెలలో 8,9,10 తేదీల్లో (మూడు రోజుల పాటు) రాష్ట్ర వ్యాప్తంగా ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మత్స్య,పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. ఈ మేరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో బుధవారంనాడు మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. నిర్వహణలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అందుబాటులో ఉండాల్సి న చేప ఉత్పత్తులు,వంటకాలపై విస్తృతంగా చర్చించారు. ఫెస్టివల్ నిర్వహణకు అనువైన ప్రాంతాలు గుర్తించి ఏర్పాటు చేయాలని అధికారులకు తలసాని దేశించారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో చేపలు,రొయ్యలతో తయారు చేసిన ఫిష్ ఫ్రై, ఫిష్ కర్రీ, బిర్యాని వంటి అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్వయం ఉపాధి పొందే విధంగా చేపలతో వివిధ రకాల వంటకాల తయారీపై అన్ని జిల్లాలకు చెందిన మత్స్యకారులైన మహిళలకు చేపల వంటకాలపై ఇప్పటికే ఉచిత శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. వీరి సహకారంతో ప్రతీ జిల్లా కేంద్రంలో 20 నుండి 30 రకాల చేపల వంటకాలతో స్టాల్స్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా ప్రతి చోట విజయ డెయిరీ ఉత్పత్తులతో స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభానికి ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌కు హాజరయ్యే వినియోగదారులకు ఆహ్లాదం పంచే విధంగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాని,రాష్ట్ర పండుగను తలపించేలా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. మత్స్య సహకార సంఘాల సొసైటీ చైర్మన్‌గా నియమితులైన పిట్టల రవీందర్‌ను ఈ సందర్భంగా మంత్రి సత్కరించారు.

# సమస్త సమాచార రిసోర్స్ కేంద్రంగా బ్రాహ్మణ సదన్

### ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), మే 17 ప్రభాతవార్త:** గోపన్నపల్లిలోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమభవనాన్ని ఈ నెల 31 బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు. బొగ్గులకుంటలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ధార్మికభవన్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశం రమణాచారి నిర్వహించారు. వందలాది సంఖ్యలో హాజరైన వారంతా తమ సంపూర్ణ సహకారాలు అందిస్తామని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకున్నట్లు తెలిపారు. దేశంలో ఒక రాష్ట్ర ప్రభుత్వమే పూనుకొని బ్రాహ్మణ భవనం నిర్మించడం ప్రథమమని, తెలంగాణ ప్రభుత్వమే బ్రాహ్మణ సంక్షేమానికి నడుం బిగించడం హర్షదాయకమని రమణాచారి అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తుసదన్ పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ భవనం రాష్ట్రంలో భావితరాలకు శాంతిని, భక్తిభావనలు, దైవభక్తిని పెంచేటట్లు ఆధ్యాత్మిక గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు వంటి సాహిత్యంతో కూడిన గ్రంథాలయం, సమస్త సమాచార, రిసోర్స్ కేంద్రంగా; భక్తి, ఆధ్యాత్మిక భావజాల వ్యాప్తి, సత్కార్యాలకు, కళ్యాణాలు, ప్రత్యేక శిక్షణా శిబిరాలకు, బోధనా తరగతులకు, సంప్రదాయ తదితర ప్రవచనాల కార్యక్రమాలకు బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్వత్‌సభ అధ్యక్షుడు రాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి, అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ కోశాధికారి కొండపల్లి కేశవరావు, వి.జగన్‌మోహన్‌రావు, గట్టు శ్రీనివాసాచార్యులు, రఘుకిరణ్, మంగపతిరావు, తులసి శ్రీనివాస్ తదితర వందలాదిమంది ప్రతినిధులతోపాటు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు సభ్యకార్యదర్శి అనిల్‌కుమార్, నిర్వహణాధికారి రఘురామ్‌శర్మ, సభ్యులు పాల్గొన్నారు.



రాష్ట్రవ్యాప్త బ్రాహ్మణ సంఘ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న డా. కె.వి.రమణాచారి, అనిల్‌కుమార్ రఘురామ్‌శర్మ తదితర పరిషత్తు కార్యనిర్వాహకులు

# బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** కర్ణాటక ప్రజలు ప్రత్యామ్నాయం చూసుకున్నారని, తెలంగాణలో కూడా ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కర్ణాటక మాదిరిగానే తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయం చూస్తున్నారని అంటే, బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం చేసే నైతిక హక్కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. నీళ్లు, నిధులు నియామకాలు పోయి, లిక్కర్ సేల్, అప్పులు, లీకులలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. జూన్ 2 నుంచి 21 రోజుల పాటు బిఆర్ఎస్ అవినీతిపై చార్జ్ షీట్ విడుదల చేస్తామన్నారు. ఖమ్మంలో 27న నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నారు. బహిరంగ చర్చకు ఈ తొమ్మిది సంవత్సరాలలో నీటి వాటా, కోట సెంపు విషయంలో, నిధులు, నియామకాల విషయంలో ఒక్కొక్క అంశంలో బహిరంగ చర్చకు రావాలన్నారు. రాష్ట్రంలో పురోగతి సాధించింది అంటే అది అప్పుల్లో మాత్రమే అన్నారు. వ్యాపారాల్లో లీకులు, నీళ్లు, నిధుల స్థానంలో బీరు, అప్పులు, లీకులు ప్రతీకగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల ఫలితాలను చూస్తే తెలిసిపోతుందన్నారు. బిజెపి అగ్రనా యకత్వం, రాష్ట్ర అధ్యక్షులు పార్టీ ప్రజలకు అండగా, ఆ వర్గాలకు బాసటగా నిలుస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ శాసనసభలో వైఫల్యం చెందిందన్నారు. ఒకరినొకరు ప్రశంసించుకున్నారన్నారు.

### కాంగ్రెస్ సీనియర్ నేతలపై ట్రోలింగ్

## సైబర్ క్రైం పోలీసుల విచారణకు హాజరైన యూత్ కాంగ్రెస్ వార్ రూం ఇంఛార్జి ప్రశాంత్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు బట్టి విక్రమార్క, జగ్గారెడ్డి సహ మరికొందరు నేతలపై సోషల్ మీడియాలో కొంతకాలం క్రితం అదేపనిగా వచ్చిన అనుచిత వ్యాఖ్యలు, ట్రోలింగ్‌కు సంబంధించి యూత్ కాంగ్రెస్ వార్ రూం ఇంఛార్జి ప్రశాంత్ బుధవారం నాడు సిసి ఎస్ సైబర్ క్రైం పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ ట్రోలింగ్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు విచా రణ చేబట్టగా బంజారాహిల్స్‌లోని ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంటికి సమీపంలో గల ఓ ఫ్లాట్‌లో ఈ వ్యవహారం సాగుతుందని తేల్చడం తెలిసిందే. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత పోలీసులు ఈ ఫ్లాట్‌పై దాడి చేయగా ఈ ఫ్లాట్ యూత్ కాంగ్రెస్ వార్ రూం పేరిట వుందని తేలడం విదితమే. ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ వార్ రూం ఇంఛార్జి ప్రశాంత్ సహ అతని అనుచరులు నలుగురికి మంగళవారం సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు జారీ చేసి, బుధవారం విచారణకు రావాలని ఆదేశించారు. కాగా పోలీసుల తాఖీదులకు స్పందించిన ప్రశాంత్ బుధవారం మధ్యాహ్నం సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ ఎదుట హాజరయ్యారు. కాగాదీనిపై విచారిస్తు న్న సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ నేతృత్వంలోని ప్రత్యేకబృందం ప్రశాంత్‌కు మరోసారి నోటీసులు ఇచ్చి సోమవారం నాడు విచారణకు రావాలని ఆదేశించారు. దీనితరువాత ప్రశాంత్ అక్కడి నుంచి వెళ్లిపో యారు. కాగా ఈవ్యవహారం తరువాత ప్రశాంత్‌పై కాంగ్రెస్ పార్టీ వేటు వేయడం తెలిసిందే.



డిజిపి కార్యాలయంలో జరిగిన మాక్ డ్రిల్‌లో పాల్గొన్న అగ్నిమాపక శాఖ అధికారులు

## డిజిపి కార్యాలయంలో మాక్ డ్రిల్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో బుధవారం నాడు మాక్ డ్రిల్ జరిగింది. అనుకోకుండా అగ్నిప్రమాదాలు జరిగితే తక్షణమే చేబట్టాల్సి న చర్య ల గురించి ఈ మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ అధికారులు డిజిపి కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి వివరించారు. మంటలను ఎలా ఆర్పాలి, అగ్నిమాపక సామాగ్రిని ఎలా వినియోగించాలి, ఆపద లో వున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలపై వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐజి రమేష్ రెడ్డితో పాటు అగ్నిమాపక శాఖ అదనపు డిజి నారాయణ రావు, డిఎఫ్ఓ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించిన మాక్ డ్రిల్ డిజిపి కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై ఎంతగానో అవగాహన కలిగించిది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:**రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,083పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4802మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,76,021మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనానుంచి 8,39,857 మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం 28మంది కోలుకున్నారు.మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 115కు చేరింది. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలో 11పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## నటి కల్యాణికి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నోటీస్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నటుడు ఎన్టీఆర్‌పై నటి కరాటే కల్యాణి చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని మూవీఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) నోటీసులు ఇచ్చింది. ఎన్టీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంటూ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ బుధవారం నోటీసులు పంపించారు. మూడు రోజులలోగా వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.కాగా నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల సందరభంగా ఖమ్మం లకారం చెరువులో 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఎన్టీఆర్ విగ్రహం శ్రీకృష్ణుడి రూపంలో ఉండటంపై పలు హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్టీఆర్ విగ్రహ రూపంపై కల్యాణి మాట్లాడుతూ సీనియర్ ఎన్టీఆర్ ఏమైనా నిజమైన కృష్ణుడా అని ప్రశ్నించారు. దీంతో ఈ వ్యాఖ్యలపై వివరణ కోరుతూ విష్ణువర్ధన్ నోటీసులు జారీ చేయడం చిత్రపరిశ్రమలో చర్చనీయాంశమైంది.

## సిఎం కెసిఆర్‌కు అధికారమిస్తే తెలంగాణ మొత్తాన్ని అమ్మకానికి పెడుతున్నాడు

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అధికారం ఇస్తే రాష్ట్రం మొత్తాన్ని అమ్మకానికి పెడుతున్నాడంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. పేనుకు పెత్తనమిస్తే నెత్తంతా గొరిగినట్లు ఉందన్నారు.నాటి దొరలు బలవంతంగా భూములు దొచుకుంటే, నేతి దొరజీఓలతో భూములు అమ్మేసి, వేల కోట్ల వెనుకేస్తున్నాడన్నారు. రైతులకిచ్చిన అసైన్డ్ భూములను, పరిశ్రమలకు ఇచ్చిన భూములను సైతం వదలడం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మడం అంటే భావితరాన్ని హత్య చేయడంఅన్నారు. భవిష్యత్తు అవసరాలకు భూములే లేకుండా కొల్లగొడుతున్నా రంటూ మండిపడ్డారు. 2014లో ఉన్న ప్రభుత్వం అసైన్డ్ భూములు ఎన్ని, ఇప్పుడు ఉన్న భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రుణ మాఫీకి ఆర్థికశాఖ అడ్డు

## నిధుల విడుదలలో కోత అసలును మించుతున్న వడ్డీలు రైతుకు పెరుగుతున్న రుణ భారం

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవసాయ రుణాల మాఫీ ప్రక్రియకు ఆర్థిక శాఖ మోకాలడ్డుతోంది. వార్షిక బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నా వాటి విడుదలలో కోత పెడుతోంది. గత ఏడాది మాఫీ చేయాల్సిన సొమ్ములో కొంత మేర ఆర్థిక శాఖ నిలిపివేయడంతో దాని ప్రభావం వడ్డీల రూపంలో రైతులను వెంటాడుతున్నాయి. నిధులు విడుదల చేయకపోవడంతో రుణాలు మాఫీ కాకపోగా, వాటికవుతున్న వడ్డీలు రైతుల నడ్డి విరుస్తున్నాయి. గత విడతలో 50 వేల రూపాయల లోపు రైతుల పంట రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా, 1,027 కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడంతో 37 వేల రూపాయలలోపు ఉన్న పంట రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయి. ఈ నిధుల విడుదలకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు బిల్లులు సమర్పించినా ఆర్థిక శాఖ వాటిని పక్కన పెట్టింది. ఈవిధంగానే రైతు రుణ మాఫీ నిమిత్తం బడ్జెట్‌లో గత మూడేళ్లలో 17 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే కేవలం 3 వేల కోట్ల రూపాయలను మాత్రమే ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రుణ మాఫీ నిమిత్తం 6,305 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించనా, ఇంత వరకూ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో అనుకున్న సమయంలో, ఏక కాలంలో వ్యవసాయ రుణాలు మాఫీ చేయకపోవడంతో చక్రవడ్డీలు, అపరాధ వడ్డీ, లీగల్ ఫీజుల రూపంలో అన్నదాతలపై దాదాపు 13 వేల కోట్ల రూపాయల మేర అదనపు భారం పడుతోందని అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా 40.66 లక్షల మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉండగా, 25 వేల రూపాయల లోపు 2.96 లక్షల మంది, 50 వేల రూపాయల లోపు దాదాపు 4.50 లక్షల మందికి మాత్రమే మాఫీ అయ్యాయి. ఇంకా 34 లక్షల మంది రైతులు రుణ మాఫీక అసలు కంటే వడ్డీలు రెట్టింపు అవుతున్నాయి. ఈ విధంగా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 34 లక్షల మంది రైతులు పంట రుణాలు ఏళ్ల తరబడి వాయిదా మీరిన బకాయిలుగా మిగిలిపోయాయి. దీంతో ఏడాది దాటిన పంట రుణాలకు లక్ష రూపాయలకు నెలకు 1,500 రూపాయలు చొప్పున వడ్డీని వసూలు చేస్తున్నాయి. ఇది కాకుండా అదనంగా అపరాధ వడ్డీ కింద మరో 3 శాతం మేర వసూలు చేస్తుండగా, సహకార సంఘాలు అయితే 3.5 శాతం నుండి 6 శాతం వరకూ ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నాయి. మరికొన్ని బ్యాంకులు, సహకార సంఘాలు వడ్డీలు కట్టించుకుని పాత రుణాలను చెల్లించినట్లుగా రెన్యువల్ చేసి తిరిగి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు రికార్డులను తారుమారు చేస్తున్నాయి. ఇందుకు వడ్డీలు, చక్రవడ్డీలు, అపరాధ వడ్డీలే కాకుండా రెన్యువల్ చేసినందుకుగాను అదనంగా మరో 3 శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాయి. వీటితోపాటు, దావా చార్జీలు వంటి వాటిని అదనంగా కలెక్షన్ చేస్తున్నాయి. రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లాలో 1.14 లక్షల రైతుల ఖాతాలు ఉండగా, 268 కోట్ల రూపాయల మేర రుణాలు తీసుకున్నారు. వారిలో 25 వేల రూపాయల లోపు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 50 వేల రూపాయల లోపు ఉన్న రుణాల్లో కొంత వరకూ మాఫీ అయ్యాయి. మిగిలిన రైతులకు మాఫీ ప్రక్రియ పూర్తికాకపోవడంతో అప్పులు రెట్టింపు అవుతున్నాయి. 50 వేల రూపాయల రుణం ఇప్పటి వరకూ మాఫీ కాకపోవడంతో వాయిదా మీరిపోయి అసలు, వడ్డీలు, అపరాధపు వడ్డీలు, చక్రవడ్డీలు, దావా చార్జీలు ఇవన్నీ కలిపి 1.40 లక్షల రూపాయలకు రుణం చేరుకుంది. ఈ విధంగా వడ్డీల భారం తడిసిమోపెడు అవుతోందని రైతాగం వాపోతోంది.

# విమానంలో బీడీ కాల్చి.. జైలుపాలైన వృద్ధుడు

**బెంగళూరు, మే 17:** తొలిసారి విమానం ఎక్కిన ఓ వృద్ధుడు తెలియక బీడీ ముట్టించాడు. విమానంలోని లావెటరీకి వెళ్లి పొగ తాగాడు. ఈ చర్యతో తోటి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పున కలిగించాడంటూ విమానంలోని సిబ్బంది పోలీసులకు ఫిర్యాదుచేశారు. విమానం ల్యాండయ్యాక ఆ వృద్ధుడిని పోలీసులు అరెస్టు చేశారు. విమానంలో పొగ తాగకూడదనే విషయం తనకు తెలియదని వృద్ధుడు మొత్తుకున్నా, తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పేనంటూ జైలుకు పంపించారు. ఈ కేసులో అరెస్టు అయితే కనీసం వారం పాటు జైలులోనే ఉండాల్సి వస్తుందని పోలీసులు చెప్పారు. బెంగళూరు విమానాశ్రయంలో జరిగిందీ ఈ ఘటన. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రాజస్థాన్‌లోని పాలి జిల్లాకు చెందిన ప్రవీణ్ కుమార్ గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి బెంగళూరుకు ఆకాశ ఎయిర్ విమానంలో ప్రయాణించాడు. ప్రయాణం మధ్యలో లావెటరీకి వెళ్లిన కుమార్, లోపల బీడీ కాల్చాడు. సెక్యూరిటీ అలారం ద్వారా ఈ విషయాన్ని గుర్తించిన విమాన సిబ్బంది పైలట్‌కు, ఎయిర్‌లైన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు కంప్లైంట్ చేయడంతో కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి బెంగళూరు సెంట్రల్ జైలుకు పంపించారు. అయితే తాను విమానం ఎక్కడం ఇదే తొలి సారి అని, విమానంలో పొగ తాగకూడదనే విషయం తనకు తెలియదని కుమార్ చెప్పారు. తరచూ రైలులో ప్రయాణించే తను లావెటరీలో బీడీ కాలుస్తానని, అలాగే విమానంలోనూ కాల్చవచ్చని భావించానని వివరించాడు.

# పంజాబ్‌కింగ్స్‌పై ఢిల్లీకేపిటల్స్ అనూహ్య విజయం

## 15 పరుగుల తేడాతో గబ్బర్‌సేన ఓటమి

**ధర్మశాల:** ఐపిఎల్ 2023సీజన్‌లో 64వ మ్యాచ్‌గా సాగిన ఢిల్లీకేపిటల్స్, పంజాబ్‌కింగ్స్ పోరులో ఢిల్లీకేపిటల్స్ విజృంభించి ఆడేసింది. బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్‌లలో సత్తాచూపించడంతో పంజాబ్‌కింగ్స్‌ను 15 పరుగుల తేడాతో ఓడించి మ్యాచ్‌ను గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన వార్నర్‌సేన రెండు వికెట్ల నష్టానికిగాను 213 పరుగులుచేసింది. ఢిల్లీ బ్యాటర్లు మ్యాచ్‌లో రెచ్చిపోయి పరుగులుచేసారు. రైలీరూసో 37 బంతుల్లో 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆరుఫోర్లు, ఆరుసిక్సర్లతో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పృథ్వీషా 38 బంతుల్లో 54 పరుగులుచేసాడు. ఏడు ఫోర్లు ఒక సిక్సర్‌చేసాడు. డేవిడ్ వార్నర్ 31 బంతుల్లో 46 పరుగులు చేసాడు. చివరిలో ఫిల్ సాల్ట్ 14 బంతుల్లో 26 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి మెరుపులుమెరిపించాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకేపిటల్స్‌కు అదిరిపోయే ఆరంభం వచ్చింది. ఆజట్టు ఓపెనర్లు డేవిడ్ వార్నర్; పృథ్వీషా దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు. పవర్‌ప్లేలో ఇద్దరూ పోటీపడి పరుగులుచేసారు. ఈ సీజన్‌లో ఘోరంగా అట్టర్‌ఫ్లాప్ అయిన పృథ్వీ ఈ మ్యాచ్‌లో క్లాసీ షాట్లతో అలరించాడు. మరో ఎండ్‌లో వార్నర్‌కూడా వీలుచిక్కినపుడల్లా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. ఈ క్రమంలో మొదటి వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం వచ్చింది. ఇద్దరి దూకుడుతో పంజాబ్ బౌలర్లు డిఫెన్స్‌లో పడ్డారు.





ప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని శామ్‌కరన్ విడదీసాడు. 31 బంతుల్లో 46 పరుగులుచేసిన వార్నర్ గబ్బర్ కి క్యాచౌట్ అయ్యాడు.

94 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత వచ్చిన రిలీ రుస్సో కూడా వచ్చీరావడంతోనే పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు సిక్స్‌లతో చెలరేగాడు. మరో ఎండ్‌లో పృథ్వీ హాఫ్‌సెంచరీపూర్తిచేసాడు. ఈ ఇద్దరు రెండో వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం జోడించారు. ఇక అర్థసెంచరీ తర్వాత ప్రమాదకరంగా మారుతున్న పృథ్వీని సామ్‌కరన్ ఔట్‌చేసాడు. పృథ్వీ 38 బంతుల్లో 54పరుగులుచేసాడు. ఓపెనర్లు ఇద్దరూ ఔట్ అయినా రుసోమాత్రం దూకుడు ఆపలేదు. ధనాధన్‌బ్యాటింగ్‌తోరెచ్చిపోయాడు. ఈక్రమంలోనే అర్థసెంచరీపూర్తిచేసాడు. ఇకచివరిలో రుసోకి సాల్ట్ తోడయ్యాడు. సాల్ట్‌కూడా మెరుపులు మెరిపించాడు. ఈ ఇద్దరిధాటికి ఢిల్లీబౌలర్ల దగ్గర సమాధానం లేదు. చివరిలో వీరిద్దరి మెరుపుబ్యాటింగ్‌తో ఢిల్లీ భారీ స్కోరుసాధించింది. 214 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన పంజాబ్‌కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు నష్టపోయి 198 పరుగులుచేసింది. జట్టు బ్యాటర్లలో లివింగ్‌స్టోన్ 48 బంతుల్లో 94 పరుగులుచేసాడు.

లివింగ్‌స్టోన్ ఒక్కడే చివరివరకూ ఒంటరిపోరుచేసాడు. అథర్వతైడే 42 బంతుల్లో 55పరుగులుచేసి అర్థశతకంతో మెరిసాడు. మిగిలిన బ్యాటర్లు అంతగా రాణించకపోవడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. ఢిల్లీ బౌలర్లలో అన్రిచ్‌నోర్జే, ఇషాంత్‌శర్మ రెండేసి వికెట్లతో సత్తాచాటారు. ఖలీల్ అహ్మద్, అక్షర్‌పటేల్‌లకు చెరొక వికెట్ దక్కింది. ఆదిలోనే జట్టు కెప్టెన్ శిఖర్‌ధావన్ డకౌట్ అయ్యాడు. ఇషాంత్‌శర్మ బౌలింగ్‌లో గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఖాతా తెరవకుండానే మొదటి వికెట్‌నష్టపోయింది. తర్వాత ప్రభ్‌సిమ్రాన్, అథర్వతైడే పంజాబ్ ఇన్నింగ్స్ సర్దుబాటుచేసే యత్నంచేసారు. చివరివరకూ నెట్టుకొచ్చిన పంజాబ్‌కు 19వ ఓవర్ క్లిష్టం అయింది. పంజాబ్ చివరి ఓవర్‌లో 33 పరుగులు చేయాల్సి వచ్చింది.

20వ ఓవర్‌వేసిన ఇషాంత్ మొదటిమూడు బంతుల్లో 18 పరుగులిచ్చాడు. దీనితో చివరి మూడు బంతుల్లో 16 పరుగులు అవసరం అయ్యాయి. అయితే చివరి మూడు బంతులు కట్టుదిట్టంగా వేయడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు.

# ఇ-గరుడ బస్సు ప్రారంభోత్సవ ఆఫర్-చార్జీల తగ్గింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** వాయు కాలుష్యాన్ని నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్-విజయవాడ రూట్‌లో ఈ-గరుడ' పేరుతో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు. కొత్త బస్సుల ప్రారంభం సందర్భంగా నెల రోజుల పాటు ఈ-గరుడ బస్సుల్లో చరాన్జఈలు తగ్గిస్తున్నట్లు రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. మియాపూర్ నుంచి విజయవాడకు రూ.830గా నిర్ణయించిన ధరను రూ.760కి.ఎంజిబీఎస్ నుంచి విజయవాడకు రూ.780గా ఉన్న టికెట్ ధరను రూ.720కి తగ్గిస్తూ ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ మార్గంలో మంగళవారం పది బస్సులను ప్రారంభించగా దశలవారీగా 50 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ఆర్టీసి నిర్ణయించింది.

# కెసిఆర్ సమక్షంలో చేరిన మహారాష్ట్ర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో మహారాష్ట్ర నేతలు చేరారు. బిఆర్‌ఎస్‌లో అమరావతి మాజీ ఎంపీ అనంత్‌రావు గూడే, కున్బిసేన అధ్యక్షుడు సురేశ్ వర్పే, మహిళా ఉద్యమకారిణి మృదులా పాటిల్, విద్యావేత్త మంజర్ ఖేడే పలువురికి సిఎం కెసిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# కొత్త సచివాలయంలో సందర్శకులపై డిజిటల్ నిఘా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** రాష్ట్ర కొత్త సచివాలయంలో పటిష్ట భద్రత దిశగా కసరత్తు ముమ్మరంగ సాగుతోంది. లోపలికి వెళ్లే సందర్శకుల విషయంలో ప్రత్యేక నిఘా అమలులోకి రాబోతుంది. ప్రస్తుతం సందర్శకులు లోపలికి వెళ్లేందుకు మాన్యువల్‌గా ఇస్తున్న పాస్‌ల స్థానంలో డిజిటల్ పాస్‌లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడి ఉండే ఈ పాస్‌లను ప్రత్యేక విధానంలో తయారు చేయనున్నారు. డిజిటల్ పాస్‌లు పొందిన వ్యక్తులు లోపలికి ప్రవేశించిన తర్వాత ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లేందుకు వీలులేకపోవడమే వాటి ప్రత్యేకత. ఈ సాంకేతికతను రూపొందించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగం తలమునకలైంది. ఇటీవల కాలంలో బార్‌కోడ్‌ను ట్యాంపరింగ్ చేస్తున్న ఉదంతాలు వెలుగులోకి రావడంతో జాగ్రత్తలు పడుతున్నారు. నకిలీలకు ఆస్కారం లేని పరిజ్ఞానాన్ని వినియోగించడంపై దృష్టి సారించింది. సచివాలయ భద్రతను పర్యవేక్షించే పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఈ పాస్‌ల జారీ ప్రక్రియ జరగనుంది. అలాగే సందర్శకుల కదలికల్ని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూం నుంచి పోలీసులు వీక్షించనున్నారు. సచివాలయం మొత్తంగా 300 వరకు గల సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కే అనుసంధానించనుండటంతో ప్రతి అంగుళం నిఘానీడలో ఉండనుంది. ఎవరైనా సరే సచివాలయంలో అడుగుపెడితే చాలు లోపల ఎంత సేపు ఉన్నారు? ఎవరెవరిని కలిశారు? అనే సమాచారం డిజిటల్‌గా రికార్డు కానుంది. మరోవైపు సచివాలయంలో అన్ని స్థాయిలో పనిచేసే సుమారు 2వేల మంది ఉద్యోగుల కోసం ప్రత్యేక పాస్‌లు రూపొందించనున్నారు. ఈ పాస్‌లను హెచ్‌వోడీ, డైరెక్టర్, సెక్షన్ ఆఫీసర్, తదితర ఉద్యోగాల వారీగా వర్గీకరించనున్నారు. ఒక్కో స్థాయికి ఒక్కో రంగుతో కూడిన పాస్‌లను జారీ చేసే యోచనలో ఉన్నారు.

# మాజీ మంత్రి అఖిల ప్రియకు జైలు

## టిడిపి నాయకుడు ఎవి సుబ్బారెడ్డిపై దాడికేసులో భర్త భార్గవ్ సహా మరో ఇద్దరు అరెస్టు, నంద్యాల, ఆళ్లగడ్డలో ఉద్రిక్త వాతావరణం



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త:** యువగళం లోకేష్ పాదయాత్రలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామం దగ్గర మంగళవారం రాత్రి మాజీ ఆర్‌ఐసి చైర్మన్, టిడిపి నాయకుడు ఎవి సుబ్బారెడ్డిపై మాజీ మంత్రి అఖిల ప్రియ, ఆమె వర్గీయులు కలిసి దాడిచేసిన సంఘటన పాఠకులకు విధితమే. ఈసంఘటనపై పోలీసులు అఖిల ప్రియపై మరికొందరిపై హత్యా యత్నం కేసు నమోదుచేశారు. అయితే అఖిలప్రియ తన చున్నీ పట్టుకొని లాగారని అందుకనే ఆవిధంగా చేయాల్సి వచ్చిందని తనకు న్యాయం చేయాలని డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఎవి సుబ్బారెడ్డిపై కూడ కేసు నమోదుచేశారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేసు నమోదైన దృష్ట్యా నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. రాత్రి జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే ఆళ్లగడ్డలోని మాజీ మంత్రి అఖిలప్రియ ఇంటికి తెల్లవారుజామునే చేరుకున్నారు. ఆమెను అరెస్టుచేసి నంద్యాలకు తీసుకువచ్చారు. అయితే లోకేష్ పాదయాత్ర ఉండడంతో ఆమె అనుచరులు స్టేషన్ దగ్గరకు వచ్చి అడ్డంకులు సృష్టిస్తారన్న వదంతులతో పాణ్యం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అఖిల ప్రియను పోలీసులు విచారించారు. కేసు కట్టిన పోలీసులు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అఖిల ప్రియకు వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. కోర్టులో బెయిల్ పిటిషన్ వేసినప్పటికి కొట్టివేస్తు నంద్యాల కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. కర్నూలు సబ్‌జైలుకు అఖిల ప్రియతో పాటు ఏడాదిన్నర కొడుకును కూడ తరలించడం విశేషం.

**అఖిలప్రియ...ఏవి సుబ్బారెడ్డిల మధ్య ఆర్థిక లావాదేవిలతో వైరం:**

రాష్ట్రవ్యాప్తంగా భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలు అంటే కార్యకర్తలు పిచ్చి అభిమానంతో వెంట ఉండి ఆయనకు అన్నివిషయాల్లోను తోడు నీడగా నిలిచి కుటుంబ సభ్యులు సైతం అండదండగా ఉండి జిల్లానే శాసించి రాజకీయంగా అందనంత ఎత్తుకు ఎదిగారు. మాట చెప్పితే కార్యకర్తల కోసం ఎంతదూరమైన వెళ్లె మనస్థత్వం ఉన్న భూమా నాగిరెడ్డికి, మాజీ ఆర్‌ఐసి చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిలు ప్రాణస్నేహితులుగా ఉండేవారు. అనుకోని విధంగా రోడ్డు ప్రమాదంలో భూమా శోభానాగిరెడ్డి మరణించడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏడాది తరువాత భూమా నాగిరెడ్డి కూడ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. భూమా నాగిరెడ్డి కొన్ని అస్తులను బీనామీ పేరుతో ఎవి సుబ్బారెడ్డి పేరుపై ఉంచారని కొన్ని వందల కోట్లు చేస్తాయని పలు రకాలుగా పలువురు చర్చించుకోవడం జరిగింది. భూమా నాగిరెడ్డి కూతురు అఖిల ప్రియ ఎమ్మెల్యేగా ఉంటూ మంత్రి పదవిని కూడ టిడిపి హాయంలో చంద్రబాబు ఇచ్చారు. ఆనాటి నుంచి ఎవి సుబ్బారెడ్డికి, అఖిల ప్రియకు అర్థిక సంబంధాలతో ఒకరిపై ఒకరు అరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం జరుగుతుంది. పార్టీకి నష్టం జరుగుతుందని అదిష్టానం చెప్పినప్పటికి ఏవరు పట్టించుకోకపోవడం విశేషం. ఎవి సుబ్బారెడ్డి గత ఏడాది క్రితం తనను హత్యచేయడానికి అఖిల ప్రియ సుపారి ఇచ్చిందని అధారాలతో తీవ్ర అరోపణలు చేశారు. ఈవిషయాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు అనాడు తెలిపారు. నివురుగప్పినా నిప్పులా ఉన్న వీరిరువురు ఎప్పుడు ఒకరిపై ఒకరు దాడిచేసుకుంటారోనని ఆళ్లగడ్డలో ప్రజలు అందోళన చెందిన రోజులున్నాయి. వీరికి అస్తి తగాదాలు, ఆర్థికలావాదేవిలే కారణమని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎవి సుబ్బారెడ్డి కూతురు జస్వంతరెడ్డి మాట్లాడుతూ అఖిల ప్రియ మాకుటుంబంపై మొదటి నుంచి కక్ష కట్టిందని మేం పార్టీ కోసం ఎంత ఓపికగా ఉన్నా మాపై దాడిచేస్తుందని ఆరోపించారు. టిడిపి పార్టీకి ఇటువంటి వ్యక్తి అవసరమా పార్టీ అలోచించాలని ఆమె పార్టీకి విన్నపం చేశారు. నంద్యాల్లో గానీ, ఆళ్లగడ్డలో గానీ అఖిల ప్రియ పోటీచేసినా ఆమెపై నేను గానీ, నా తండ్రిగానీ పోటీచేసి ఆమె ఓటమికి కృషిచేస్తామని బహిరంగంగా సవాల్ విసరడం విశేషం.

**యువగళం పాదయాత్రలో టిడిపి వర్గీయుల ఘర్షణపై చంద్రబాబు, లోకేష్ ఆగ్రహం:**

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె మెట్టవద్ద స్వాగతం పలికే విషయంలో అందరు ఏకమై స్వాగతం పలికారు. కొంతదూరం వచ్చే సరికి ఎవి సుబ్బారెడ్డి తనవర్గీయులతో స్వాగతం పలికేందుకు రాగ అఖిల ప్రియ వర్గీయుల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం జరిగింది. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా ఈలలు, కేకలు, కొట్టుకోవడం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎవి సుబ్బారెడ్డికి చొక్కాచినిగి రక్తగాయాలుగా ఉండి పోలీసులు పక్కకు తీసుకెళ్లి అసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రికి వెళ్లిన పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, ఎన్ఎండి ఫరూక్ పరామర్శించారు. విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్, చంద్రబాబులు అగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా జరుగుతున్న యువగళం పాదయాత్రలో ఈసంఘటన జరగడంతో టిడిపి అంతర్మధనంలో పడిపోయింది. దీనికి రాజీమార్గంగా ఉన్నతస్థాయి వ్యక్తులు ప్రయత్నించినప్పటికి కుదరకపోవడం విశేషం. ఎవి సుబ్బారెడ్డి విలేకరుల సమావేశం ఉందని తెలిపినా గంటకే తిరిగి సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు విలేకరులకు సమాచారం అందించారు. దీంతో పైస్థాయిలో రాజీ ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది. అయినప్పటికి అఖిల ప్రియకు టిడిపి అదిష్టానం షోకాజ్ నోటీసు జారీచేసింది. వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని తెలిపింది. చంద్రబాబు టిడిపి నాయకులకు సూచనలు ఇస్తు ఈసందర్భంలో వైఎస్సార్సీ వ్యక్తులు యువగళం పాదయాత్రలో చేరి గందరగోళం సృష్టించి చెడ్డపేరు తెచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు.

# మండుతున్న తెలంగాణ కొత్తగూడెంలో అత్యధికంగా 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** ఎండలకు తెలంగాణ మండుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా దంచికొడుతున్న ఎండలకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. మిట్ట మధ్యాహ్నం సమయంలో బయటకు రావాలంటేనే జంకుతున్నారు. బుధవారం రికార్డు స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడులో 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబాబాద్ జిల్లాలోని గరిమెళ్లపాడులో 45.4 డిగ్రీలు, ఖమ్మం జిల్లాలోని ఖానాపూర్‌లో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. 16 మండలాల్లో 43.1 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లాలో 44.8 డిగ్రీలు, ఆదిలాబాద్ 41.3, భద్రాచలం 42.8, హనుమకొండ 41, హైదరాబాద్ 39.5, మహబూబ్‌నగర్ 40.8, మెదక్ 40.8, నిజామాబాద్ 40.9, రామగుండంలో 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# 'ఉత్తమ' విద్యార్థులకు నగదు, పురస్కారాలు

## సర్కారు పాఠశాలల్లోని టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఇవ్వనున్నట్లు ఎపి మంత్రి బొత్స వెల్లడి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు ఇస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. నేటి నుంచి ఉపాధ్యాయుల బదలీ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి మొదటి స్థానం కింద రూ.లక్ష, రెండవ స్థానం సాధించిన విద్యార్థికి రూ.75వేలు, 3వ స్థానం సాధించిన విద్యార్థికి రూ.50వేలు నగదు బహుమానంగా ఇస్తామన్నారు. ఈ నెల 31న నిర్వహించే రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధాన కార్యక్రమానికి సిఎం జగన్‌ను ముఖ్య అతిధిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల 23 నుంచి నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఆ స్థాయిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామ న్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో సత్కారం పొందేవారికి పతకం, ప్రతిభా ధ్రువీకరణ పత్రం అందిస్తామన్నారు. ఈ నెల27న జిల్లా కేంద్రాల్లో ఆ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులు ఇస్తామన్నారు. జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు మొదటి స్థానానికి రూ.50వేలు, రెండవ స్థానం వచ్చిన వారికి రూ.30 వేలు, 3వ స్థానం వచ్చిన వారికి రూ.10వేలు నగదు బహుమానం అందిస్తామన్నారు. ఆయా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాళ్లు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరిస్తామన్నారు.

# ధార్మిక విలువల పెంపుకోసమే పారాయణాలు

## అయోధ్యకాండ పారాయణం ప్రారంభంలో కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల, మే 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రామా యణం, మహాభారతం వంటి ఇతిహాసాల పారా యణం వల్ల సమాజంలో ధార్మిక విలువలు పెంపొందుతాయని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి ఉద్ఘాటించారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టడంలో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కృషిని అభినందిస్తున్నానన్నారు. ఇతిహాసాలు మానవజాతి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడానికి శాశ్వత మార్గదర్శకాలన్నారు. కోవిడ్ మహమ్మారి నుంచి మానవాళిని రక్షించాలని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ పారాయణ యజ్ఞాన్ని ప్రారంభించి మూడు సంవత్సరాలుగా టిటిడి విజయవంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు. బుధవారం ఉదయం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై అయోధ్యకాండ పారాయణం మొదలైంది. తొలిరోజు ఈ పారాయణాన్ని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయేంద్రసరస్వతి స్వామి అనుగ్రహభాషణం చేస్తూ పారాయణాల ద్వారా ఇతిహాసాల సారాన్ని ప్రపంచానికి అందించాలని ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న కృషిని స్వామి అభినందించారు. రామాయణంలోని పాత్రలు ఆదర్శంగా నిలుస్తాయని, తండ్రి ప్రేమకు చిహ్నంగా దశరథుడు, శ్రీరాముడు తండ్రి మాటను శిరసా వహించే కుమారుడిగా, సీత బాధ్యతాయుతమైన భార్యగా, లక్ష్మణుడు భరతులు సోదరప్రేమకు ప్రతీకగా, హనుమంతుడిని గొప్ప సేవకునిగా అభి వర్ణించారు. రామయణ మహాభారతాలు అనేక యుగాల తరువాతకూడా అజరామరంగా ఉండటా నికి ఇదే కారణమన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ సుందరకాండ, బాలకాండను విజయవంతంగా పూర్తిచేసిన తరువాత 4వేలకు పైగా శ్లోకాలు ఉన్న అయోధ్య కాండను ప్రారంభిం చామన్నారు. ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య రాణి సదాశివమూర్తి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాథశర్మ, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని తదితరులు అయోధ్యకాండ ప్రాముఖ్యతను వివరించారు. పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ బృందం 'శరణుశరణు నీకు..జగదేక వందిత' అన్నమాచార్య సంకీర్తనను రాగయుక్తంగా ఆలపిం చారు. ధర్మగిరికి చెందిన ప్రఖ్యాత పండితుడు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం యొక్క ప్రాము ఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోకపారాయణం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8గంటల మధ్య ఎస్వీబిసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం చేస్తుంది.



# టిఎస్‌పిఎస్సీ పేపర్ లీక్ కేసులో మరో నలుగురు అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** టిఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో అరెస్ట్‌ల పర్వం ఇంకా కొనసాగుతోంది. బుధవారంనాడు మరో నలుగురిని అరెస్ట్ చేశారు. పేపర్ లీక్‌లో ప్రధాన నిందితుడు రాజశేఖర్ భార్య సుచరితతో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు 35 మందిని అరెస్ట్ చేశారు.

# వడిబాలుతో ఆరంభమై విశ్వరూపం ప్రతిమ చెంపనరుకుడు ఘట్టంతో ముగింపు

**తిరుపతి,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పుణ్యక్షేత్రంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో వారంరోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన గంగమ్మజాతర బుధవారం వేకువజామున ఆలయం ఆవరణలో విశ్వరూపం దర్శనం, అమ్మవారి చెంపనరుకుడు ఘట్టంతో ముగిసింది. వారంరోజులపాటు ఎంతోమంది ప్రము ఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, తిరుపతి నగరవాసులు సారెలు సమర్పించి గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు.

## అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్ సినిమా సంయుక్తంగా

# స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్

ఇండియన్ మీడియా బిజినెస్ దిగ్గజాలు అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్‌సినిమా .. ఈరెండు సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో ది ఎఎన్నార్, వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్‌ను ఏర్పాటు చేశాయి. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఐసీవిఎఫ్ఎక్స్ (ఇన్‌కెమెరా విజువల్ ఎఫెక్ట్స్) వల్ల ఫిల్మ్ మేకర్స్





ప్రొడక్షన్ ప్రాసెస్‌ను సులభతరం చేయటానికి వీలవుతుంది. ఎఎన్నార్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్ ఈ విషయంపై 2022 అక్టోబర్ నుంచి రకరకాల ప్రయోగాలు చేస్తోంది.. ఇప్పటికే కొన్ని సినిమాలు యాడ్స్, మ్యూజిక్ వీడియోలను కూడ షూట్ చేసింది.. వాటన్నిటినీ పరిశీలించాక వర్క్‌ఫ్లో సొల్యూ షన్ నాణ్యత బాగుందని ఫిల్మ్ మేకర్స్‌కి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎలాంటి హద్దులు లేకుండా ఫిల్మ్ మేకర్స్ తమ క్రియేటివ్ గోల్స్ అచీవ్ చేయటానికి ఇది ఉపయోగపడుతుంది.. ఈసందర్భంగా క్యూబ్ సినిమా ఫౌండర్ పంచపకేశన్ మాట్లాడుతూ అన్నపూర్ణ స్టూడియోతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. మనదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ ఉనన ఫిల్మ్ మేకర్స్ కోసం మేం ఈ అత్యాధునిక టెక్నాలజీని పరిచయంచేస్తున్నామని తెలిపారు.

# బిచ్చగాడు-2 ప్రీరిలీజ్ ఈవెంట్

విజయ్ అటోనీ స్వీయ దర్శకత్వంలో బిచ్చగాడు2 సినిమా మే19న విడుదల కానుంది.. అజయ్ అంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై ఫాతిమా విజయ్ అంటోనీ ఈసినిమాను నిర్మించారు.. విజయ్ అంటోనీకి జోడీగా ఈసినిమాలో కావ్యా థాపర్ నటించారు.. తెలుగులో ఈసినిమాను ఉషా పిక్చర్స్ బ్యానర్‌పై విజయ్‌కుమార్, వీరనాయుడు సంయుక్తంగా మే 19న భారీఎత్తున రిలీజ్ చేస్తున్నా రు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అడివి శేష్, ఆకాష్‌పూరి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఉషా పిక్చర్స్ నాయుడు గారికి థాంక్స్ అన్నారు.. సురేష్‌గారు నా కెరీర్ ప్రారంభం నుంచి అండగా ఉన్నారని అన్నారు. బిచ్చగాడు సినిమాలో నంబర్



ప్లేట్ సీన్ నాకు చాలా ఇష్టం అన్నారు. ఈచిత్రం కోసం ఫాతిమా, విజయ్‌గార్లుచాలా ప్రాణంపెట్టి చేశారన్నారు.. కావ్య తెలుగులో చాలా పెద్ద హీరోయిన్ అవుతుందన్నారు. 19న బిచ్చగాడు 2 సినిమా థియేటర్లలో రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, తెలుగుప్రేక్షకులు చూపిస్తున్న అభిమానానికి థాంక్స్ అన్నారు. కమర్షియల్ సినిమాలు తీయటం చాలా ఈజీ అనుకుంటారని, కానీ పూరి జగన్నాథ్‌గారు అద్భుతంగా తీస్తుంటారని అన్నారు. ఆయన కుమారుడు ఆకాష్‌పూరి ఇక్కడకు రావటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఫాతిమా విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, విజయ్ అంటోనీకి తెలుగు ప్రేక్షకుల నుంచి ఎక్కువ ప్రేమ వస్తుందన్నారు.. బిచ్చగాడు సినిమాను పెద్దహిట్ చేశారన్నారు.ఆడియెన్స్ ఆయన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ విజయ్, కావ్యా థాపర్, లిరిక్ రైటర్ భాషాశ్రీ తదితరులు మాట్లాడారు.

# 'తారంగ' రిలీజ్‌కు రెడీ



ఎస్ ఆర్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమువుతున్న చిత్రం తారంగ.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఈ సందర్భంగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ లో యూనిట్ మీడియాతోమాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ మాట్లాడుతూ ఈచిత్రం చాలా బాగా నచ్చిందన్నారు. తక్కువ సమయంలోనే చిత్రం పూరి చేసుకుని విడుదలకు సిద్ధమైందన్నారు.. ఈచిత్రం లో నిరా ్మత శ్రీనివాస్‌రెడ్డి ఒక మంచి పాత్ర పోషించారు.. ఈసినిమాలోకథ,మాటలు, ఫైట్స్ ప్రేక్షకులను రంజింపజేసేలా ఉన్నాయని అన్నారు.. హీరోలుగా నటించిన కట్ల ఇమ్మార్చెల్, కట్ల డాండి బాగా నటించారని అన్నారు. హీరోయిన్ కొత్త అమ్మాయి జా.నాగేశ్వరుని చాలా బాగా నటించిందన్నారు. ఈచిత్రం త్వరలోనే ప్రేక్షకులముందుకు రాబోతోందని అందిరికీ నచ్చేలా ఉంటుందన్నారు. సీనియర్ నటి కవిత మాట్లాడారు. జూలై నెలలో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.




# 'బేబీ' మూవీ థర్డ్ సింగిల్

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్ నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు నటిస్తున్న చిత్రం బేబీ... ఈచిత్రం నుంచి ఇప్పటికే రెండు పాటలు విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ఇపుడు ప్రేమిస్తున్నా.. అనే మూడ పాటను తాజాగా విడుదలచేశారు. ఈపాటను నేషనల్ క్రష్ రష్మిక మందన్నా చేతులమీదుగా విడుదల



చేశారు.. కార్యక్రమంలోమారుతి మాట్లాడుతూ, ఒక్కోపాట, ఒకో ్క ప్రమోషన్ జనాల్లోకి రీచ్ అవుతోందన్నారు.. ఒక్కోపాటకు మిలియన్ వ్యూస్ వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి గొప్ప కం టెంట్‌ను సాయి రాజేష్ తీశారన్నారు. టీం అంతా కష్టపడుతోందని అన్నారు.. సందీప్‌రాజ్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన ఈవెంట్ అన్నారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అన్నారు.. సాయి రాజేష్, రష్మిక మందన్నా, ఆనంద్ దేవరకొండ, నిర్మాత ఎస్కేఎన్, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, సురేష్, ఎడిటర్‌విప్లవ్ నైషధం, సింగర్ శ్రీరామచంద్ర, రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

# తండ్రీ కొడుకుల ఎమోషనల్ జర్నీ



వీరయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా కొడుకుని మాత్రం ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటాడు.. వీరయ్య కొడుక్కి మాత్రం విమానం ఎక్కాలని ఆలోచనలతోఎపుడూ తన చుట్టూ ఉన్నవారిని ప్రశ్నిస్తూనే ఉంటాడు.. తండ్రిని కూడ విమానం ఎక్కించమని బతిమాలుకుంటూ ఉంటాడు.. బాగా చదువుకుంటే నువ్వే విమానం ఎక్కవచ్చని కొడుకుతో అంటుం టాడు వీరయ్య. తండ్రీ కొడుకుల మధ్య అసలు ఈ విమానం సంగతి ఏంటి తెలుసుకోవాలంటే విమానం సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తండ్రి పాత్రలో సముద్రఖని నటించగా, కొడుకగా మాస్టర్ ధ్రువన్ చేశారు.

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రాబోతున్న రూపొందిన చిత్రం 'అన్నీమంచి శకుమనములే'.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటించారు. మిత్ర విందా మూవీస్ తో కలిసి ప్రియాంకా దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మే 18న (గురువారం) ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా దర్శకురాలు నందినిరెడ్డి మీడియాతో మాట్లాడారు.

# ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది....



**ఫీల్ గుడ్‌ఫ్యామిలీ సినిమా కనుక లైన్ పెద్దగా ఉండదు..ఈచిత్రాన్ని ఎలా కొత్తకోణంలో చూపించ బోతున్నారు?**

ఇది కొత్త పాయింట్ నోడౌట్... అందులో రాయటానికి మంచి స్కోప్ ఉంది.. సంతోష్, మాళవికతోపాటు మిగిలిన పాత్రలకూ ప్రాధాన్యత ఉన్న కథ ఇది.. సహజంగా హీరోహీరోయిన్లకు ఫాదర్, మదర్ ఉంటారు. బొమ్మరిల్లులో ప్రకాష్‌రాజ్ పాత్ర. అన్నింటికీ ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటుంది. అలాగే అన్ని మంచి శకునములే విషయానికి వచ్చేసరికి పాత్రలన్నీ తీసుకునే నిర్ణయాలకు కనెక్షన్ ఉంటుంది..విక్టోరియా పురం అనే ఊరి కథ. ఆ ఊరికి ఈ పాత్రలకు సంబంధం ఏంటి? లవ్‌స్టోరీకి ఏమిటి సంబంధం? ఇలా అన్ని లింక్‌తోనూ ఉంటాయి.. అసలు ఇలాంటి కథకు చాలా పాత్రలు ఉండటం వారికి తగిన న్యాయం చేయటం అనేదే గొప్ప ఛాలెంజ్.

**విక్టోరియా పురం అనేది కథకు ఏంటి సంబంధం?**

ఆంధ్ర, తమిళనాడు బోర్డర్‌లో ఉన్నదే విక్టోరియాపురం.. కాఫీ తోటలకు ప్రసిద్ధి. అక్కడ చెఫ్ పెట్టే కాఫీని రాణి చాలా ఇష్టంగా తాగుతారు. అలా ఆ ఊరు ఫేమస్ అయ్యింది.. కాఫీ ఎస్టేట్, రెండు కుటుంబాలు, నాలుగు జనరేషన్స్,కోర్టు కేసు ఇలా అన్నిఅంశాలతో ఫ్యామిలీ ఎమోషన్స్‌తోప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుంది.

**ఇందులోఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

కథకు కావాల్సిన అంశాలు ఉంటూ కథ జరిగే క్రమంలో అందరికీ ఎమోషన్ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి... దాంతోపాటు ఎంటర్‌టైన్ చేశామాలేదా అనేది కూడ చూసుకుంటాను.. అందుకే అన్ని పాత్రలతో అల్లుకుపోతూ అందరినీ మెప్పించే ప్రయత్నం చేశా.. ఓ బేబీలో సెకండాఫ్ కీలకం.. ఇందులో అంతే ప్రేక్షకుల్ని టచ్ చేస్తుంది.

**రచయిత లక్ష్మీభూపాల్‌తో మీ జర్నీ?**

తను నా బ్రదర్ లాంటి వాడు. ఎమోషన్ సీన్స్ బాగా రాయగలడు.. నా సినిమాకు భూపాల్ ప్రేమతో రాస్తాడు.. కథ చర్చించుకున్నపుడు అంచనాల వేయగలడు. అంత ముందు చూపు ఉన్న తనకి.

**చాలా గ్యాప్ తర్వాత వాసుకి, షావుకారు జానకి, గౌతమి వంటి వారిని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

వీరందరినీ కథ డిమాండ్ మేరకు తీసుకున్నాం రాజేంద్రప్రసాద్ లాంటి ఆర్టిస్టు ఉంటే వారిస్థాయికి తగినవారు కావాలి.. రావు రమేష్, నరేష్ వీళ్లంతా బిజీగా ఉన్నారు.. వారందరూ ఫ్యామిలీగా ఫీల్‌అయి ఈసినిమాను ఇంట్రెస్ట్‌తోచేశారు. ఇక మాళవిక మదర్ అంజుతో సహాకొత్తవారు అయితే స్క్రీన్‌పై ప్రేక్షకుడు ఎంజాయ్ చేస్తారని తీసుకున్నాం..

**దర్శకులుగా గ్యాప్ రావటానికి కారణం ఉందా?**

నాకు స్క్రిప్టును పూరీగారిలా స్పీడ్‌ఆ రాయటం కుదరదు.. సోలో రచయితగా రాస్తున్నపుడు టైం పడుతుంది.. అందుకే ఇపుడే రచయితల టీమ్‌ను పెట్టుకున్నాను.. ఈసినిమాకు నాకు మంచి ఫ్లాట్ దొరికింది. నాకు పెద్దగా గ్యాప్ అన్పించలేదు.. ఎందుకంటే ఆ గ్యాప్‌లో కథలు రాసుకున్నా..

**అన్నీ ఫ్యామిలీస్ ఫ్రెండ్లీ కథలేనా? కొత్తవి ఏమైనా చేస్తున్నారా?**

నా నెక్ట్స్‌చిత్రం ఊహించని కథతో రాబోతున్నా.. వినూత్నంగా ఉంటుంది

# నరేష్ మళ్లీ పెళ్లి నుంచి మరో సాంగ్



సీనియర్ నటుడు నరేష్ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి హ్యూజ్ బజ్‌ను క్రియేట్‌చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శక త్వం వహించారు. విజయకృష్ణ మూవీస బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన కార్యక్రమాలు జోరుగాసాగు తున్నాయి.. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్, పాటలు ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి కావేరి గాలిలా పాటను విడుదల చేశారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు. మనసును హత్తుకునే మెలోడియస్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు. నరేష్‌అయ్యర్ ఆలపించిన ఈ పాటకు అనంతశ్రీరామ్ సాహిత్యం ఆకర్షణగా నిలిచింది.. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి సంగీతం అందించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో కన్పించ నున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్‌న యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






# జయతి ప్రధాన పాత్రలో 'నా ఫ్రెండ్‌దేమో పెళ్లి'



నివృతి వైబ్స్ మంచి వాల్యూస్‌తో ఆడియో, విజువల్ కంటె ంట్‌ను అందించటంలో ఎపటికపుడు తన ప్రతిభను నిరూపించు కుంటూనే ఉంది.. ఈ సంస్థ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపా దించుకుంది.. గడచిన రెండేళ్లలో, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో 50కిపైగా మ్యూజిక్ వీడియో సాంగ్స్‌ను అందించింది.. ఇపుడు మరో తెలంగాణ జానపద పాట మ్యూజిక్ వీడియో గా వచ్చింది. నా ఫ్రెండ్ దేమో పెళ్లి.. అంటూ సాగే ఈ పాటలో జయతి ప్రధాపాత్రలో నటించింది.. బుల్లితెరపై వెన్నెల ప్రోగ్రామ్‌తో తిరుగులేని క్రేజ్, ఇమేజ్‌ను దక్కించుకున్న జయతి ఈ సాంగ్‌లో అద్భుతమైన హావ భావాలతో, మూమెంట్స్‌తో కట్టి పడేసింది.. ఈ మధ్యకాలంలో విడుదలైన సెన్సే షనల్ పాటలకు సంగీతాన్ని అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరోలియో నా ఫ్రెండ్‌దేమో పెళ్లి. సాంగ్‌కు సంగీత సారథ్యం అందించారు.. శ్రావణభార్గవి అద్భుతంగా ఆల పించారు. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ డిజిటల్ మాధ్య మంలో ఒక బిలియన్ వ్యూస్ ఉన్న ఫ్లాట్‌ఫామ్స్ నివృతి వైబ్స్ సొంతం చేసుకుంది.. 2024 పూర్తయే సరికి 150 పైచిలుకు మ్యూజిక్ వీడియో సాంగ్స్ ను అందించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు.

# పొదుపు సంఘాలకు కొత్త చైతన్యం..



**ఎనిమిదో తరగతి చదువుకుని, పద్నాలుగేళ్లకే పెళ్లి చేసుకున్న ఓ పేదింటి అమ్మాయి ఐఎఎస్‌లే అబ్బురపడేలా ఆర్థిక పాఠాలు చెబుతుంటే ఆశ్చర్యమేగా? జాతీయ స్థాయిలో పొదుపు సంఘాలని చైతన్యవంతం చేస్తూ తాజాగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మన్ననలు పొందారు వరంగల్ వనిత ఉప్పునూతుల శోభారాణి.**

చిన్న మొత్తాలతో సాధిస్తున్న విజయాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దేశంలోని స్వయం సహాయక సంఘాల్లో 9 కోట్ల మంది మహిళలున్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పొదుపు సంఘాల్లో ఈ ఏడాది చివరకు మరో కోటి మందిని చెర్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. మరి పొదుపు సంఘాల పనితీరు గురించి, వాటిలో మహిళలు సాధిస్తున్న విజయాల గురించి అద్భుతంగా చెబితేనె కదా కొత్తవారు ఆకర్షితులయ్యేది. అందుకే అయిదు రాష్ట్రాల్లో సంఘాల గురించి అద్భుతంగా చెప్పే మహిళలకు గూగుల్‌మీట్ ద్వారా పోటీలు నిర్వహించారు. అందులో మన తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన ఒకే ఒక్కరు 'ఉప్పునూతుల శోభారాణి, ఆమె సంఘాల గురించి చెప్పిన తీరుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి గిరిరాజహ్‌సింగ్ ఆశ్చర్యపోయారు. మీ పేరు చిన్నదే కానీ చేసే పని గొప్పది అంటూ ఆయన ప్రసంగంలోనే శోభను కొనయాడారు. గతంలోనూ ట్రైనీ ఐఎఎస్‌లకు పొదుపు పాఠాలు చెప్పారామె. అయితే ఆ పాఠాలన్నీ తన అనుభవంలోంచే రావడం విశేషం.

**బాల్య వివాహంతో....** ఎనిమిదో తరగతిలోనే చదువు మాన్పించి.. 14 ఏళ్లకే పెళ్లి చేశారు అమ్మానాన్నలు. మహబూబాబాద్‌జిల్లాలోని బొల్లెపల్లి గ్రామం ఆమె అత్తారిల్లు. భర్త వెంకన్న సైకిల్ దుకాణం నడిపేవారు. కటిక పేదరికంలో కనీసం తినడానికి తిండి కూడా లేని పరిస్థితులు. అయినా శోభ చదువుపై ఇష్టం వదులుకోలేదు. ఇంటి, వంట పని చేసి పదో తరగతి చదివేందుకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేవారు. ఇక చదివినట్టే అంటూ తోటి విద్యార్థులు గేలి చేసినా శోభ కుంగిపోలేదు. కష్టపడి చదివి పదో తరగతి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. బతుకుదెరువు కోసం వరంగల్ జిల్లా గీసుకొండా మండలం జాన్‌పాకకు వచ్చారు. అప్పుడప్పుడే స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జి) బలోపేతం అవుతున్నాయి. శోభ సభ్యురాలిగా చేరి చిన్న మొత్తాల్లో పొదుపు చేయడం మొదలు పెట్టారు. హిందీ నేర్చుకొని రిసోర్స్‌పర్సన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తన వాక్చాతుర్యానికి సానపెట్టుకుని 20 రాష్ట్రాల్లో వేల మంది మహిళలకు పొదుపు పాఠాలు నేర్పారు. శోభ మాట్లాడే తీరు చూసి అప్పటి 'సెర్ప్' అధికారులు ముస్సోరిలో శిక్షణ ఐఎఎస్‌లకు పొదుపు సంఘాల గురించి చెప్పే అవకాశాన్ని సైతం ఇచ్చారు. శోభ హిందీలో వివరించిన తీరు చూసి అనేక మంది ట్రైనీ ఐఎఎస్‌లు ప్రత్యేకంగా అభినందించారు. మరోపక్క కాకతీయ విశ్వవిద్యాలయంలో బిఎ పూర్తి చేశారు. తాను పనిచేస్తున్నది గ్రామీణాభివృద్ధి సంస్థలో కాబట్టి రెండేళ్ల క్రితం ఎంఎ రూరల్ డెవలప్‌మెంట్లో పిజి పూర్తి చేశారు. తన ఇద్దరబ్బాయిలను బిటెక్ చదివిస్తున్నారు. 'సంధ్య అని.. తనకు తెలుగు తప్ప హిందీ రాదు. తనకి నెమ్మదిగా హిందీ నేర్పించా. ఇప్పుడు ఆమె సంఘంలో ఉత్సాహంగా పనిచేయడమే కాదు. పుస్తకాలు, లెక్కలు చూడ్డం కూడా నేర్చుకొంది. బిటెక్ చదువుతోంది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ లాంటి రాష్ట్రాల్లో పొదుపు గురించిన అవగాహన చాలా తక్కువ. శిక్షణ ఇద్దామని వెళ్తే ఆడవాళ్లు బయటకు కూడా వచ్చేవారు కాదు. మగవాళ్లు దురుసుగా ఉండేవారు. ఓపిక పట్టి కథలు చెబుతూ, ఆటపాటలతో వాళ్లని ఆకట్టుకుని ఆడవాళ్లకి పాఠాలు చెప్పేదాన్ని. మొదట్లో నన్ను రావద్దని వారించిన మగవాళ్లే తర్వాత 'సారీ దీదీ' అని చెప్పిన సందర్భాలు కోకొల్లలు. నేను శిక్షణ ఇచ్చిన వాళ్లలో ఎంతోమంది ప్రధానమంత్రిని కలిసి ఆయన ప్రశంసలు పొందేవారు. అలాంటి వారంతా తిరిగి కాల్ చేసి ,మీ వల్లే మాలో ఈ ఆత్మవిశ్వాసం'.. అంటే జీవితంలో ఇంతకన్నా సంతృప్తి ఉంటుందా? అనుకొనేదాన్ని అంటారు శోభ.




# జుట్టుకి రంగు వేస్తున్నారా?



చాలా మందికి చిన్న వయసులోనే జుట్టు ఎక్కువగా తెల్లబడటం చూస్తుంటాం. అలాంటప్పుడు మార్కెట్లో దొరికే రకరకాల హెయిర్ డైలను వాడుతుంటారు. దాంతో జుట్టు బలహీనంగా మారి రాలుతుంది. అలా కాకుండా ఇంట్లోనే సహజంగా హెయిర్‌డై ని తయారు చేసుకోవ్చంటున్నారు నిపుణులు. ఎలాగో చూద్దామా.

**బీట్‌రూట్‌తో.....** బీట్‌రూట్‌ని చిన్న ముక్కలుగా కోసిమిక్సీ గిన్నెలోకి తీసుకోవాలి. దాంట్లో చెంచా తేనె, చెంచా కొబ్బరినూనె, కలిపి మెత్తని పేస్టులాగా మిక్సీ చేసుకోవాలి. దీన్ని తలకు పట్టించి గంట తర్వాత రసాయనాలు తక్కువగా ఉన్న షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలలో రక్తసరఫరాని మెరుగుపరిచి, జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా కనిపించేలా చేస్తుంది.

**కాఫీపొడితో....** అరకప్పు కాఫీ డికాక్షనుకు అరకప్పు హెయిర్ కండిషనర్ తీసుకోవాలి. దీంట్లో అరచెంచా కఫీ పొడిని కలపాలి. ఇది జుట్టుకి సాధారణంగా మెరిసే రంగు వచ్చేలా కణాలను ఉత్తేజపరుస్తుంది. దీన్ని తలకి పుట్టించి గంట తరువాత సనీళ్లతో తలను శుభ్రం చేసుకుంటే సరి. కురులు, సహజం నిగారింపు సంతరించుకుంటాయి.

**దాల్చిన చెక్కతో...** అరకప్పు దాల్చినచెక్కపొడికి అరకప్పు కండిషనల్ తీసుకోవాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి గంట తర్వాత మైల్డ్ షాంపూతో తలను శుభ్రం చేసుకోవాలి. దాల్చినమైన మాడుకు పట్టించటం వల్ల కుదుళ్లకు తేమ అంది, సహజంగా మెరుస్తుంది.

**ఇండిగోతో...** కప్పు హెన్నా పొడిలో మూడు చెంచాల పెరుగు వేసి తగినన్ని వేడి నీళ్ల పోసుకుంటూ గట్టి మిశ్రమంలా కలపాలి. దాన్ని ఎనిమిది గంటల పాటు అలాగే వదిలేసి ఇందులోకికప్పు ఇండిగో పొడి తీసుకోవాలి. ఈ రెండింటికీ సరిపడా నీళ్ల పోసి కలుపుకోవాలి. ఇప్పుడు తలకు పట్టించి, నీళ్లతో కడగాలి. ఒక రోజు తర్వాతనే షాంపూ ఉపయోంచాలని గుర్తుంచుకోండి. అంతే నల్లగా నిగనిగలాడే కురులు మీ సొంతమవుతాయి. ❑

# నవతరానికి నయా డిజైన్లు



వేసుకున్న ప్రతి నగ కొత్తగా కనిపించాలనుకుంటోంది ఈ తరం. అందుకే క్యాజువల్స్ నుంచి ట్రెడిషనల్ దుస్తుల వరకూ అన్నింటి మీదకూ నప్పే నయా డిజైన్లను ఎంచుకుంటోంది. అలాంటివే ఈ పొడవాటి పెండెంట్లు. నవరత్నాల గలుసులైనా, అచ్చం బంగారంతో చేసిన హారమైనా సరే.. ఈ లాంగ్ లాకెట్స్‌ని జత చేయడం ఓ ట్రెండ్. ఓ సారి చూస్తే చాలు. మీ మనసునీ దోచేస్తాయివి.















# ఆవకాయ నిల్వకు జాగ్రత్తలు

ఆవకాయ నిల్వ ఉండాలటే అందులో పదార్థాల పాళ్లు ఎంత ముఖ్యమో, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊరగాయ పెట్టే స్థలం తప్పని సరిగా శుభ్రంగా, పొడిగా ఉండాలి. చేతులకు కూడా తడి ఉండకూడదు. తరిగిన ముక్కల్ని పొడిగా ఉండే కాటన్ వస్త్రంతో తుడిచి పెట్టుకోవాలి బయట ముక్కలు కొట్టించుకుంటే నాప్కిన్‌తో తప్పనిసరిగా తుడవాలి. కాయ మెత్తగా ఉన్నా, పండినా పక్కన పెట్టేయండి. అవి పచ్చడి రుచిని పాడుచేస్తాయి. టెంకతో సహ ముక్కలు కొస్తే మంచిది. పచ్చడి ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. అవకాయలో వాడే ఆవాలు, వెల్లుల్లి, ఉప్పు, కారం, మెంతులు వంటివాటిని ముందుగా ఎండలో ఉంచి తడి లేకుండా చేసుకుని వాడుకోవాలి. ఆవకాయ కారాన్ని ఎంచుకునేటప్పుడు రంగుతోపాటు నాణ్యత తెలుసుకోవాలి. కొన్ని కారాలు మరీ ఘాటుగా ఉంటాయి. అలా కాకుండా కమ్మగా ఉండే ప్రత్యేక రకాల్ని ఎంచుకోవాలి. ఇందులో దొడ్డుప్పుని మాత్రమే వేయాలి. బజారులో దొరికే ఐయుడైజ్డ్ ఉప్పుని మాత్రమే నిల్వ పచ్చళ్లకి వాడాలి. వేరుసెనగలేదా నువ్వుల నూనె పచ్చడి రుచిని పెంచుతుంది. ఆవకాయ కలిపిన తర్వాత సెరామిక్ జార్‌లు, జాడీలు, గాజుపాత్రల్లో మాత్రమే నిల్వ చేయాలి. పొడిగా ఉండే ప్రదేశంలోనే ఉంచాలి. ప్లాస్టిక్‌ని వాడకూడదు. ఇలా చేస్తే పచ్చడి ఏడాది పొడవునా నిల్వ ఉంటుంది. ❑





క్యాలీఫ్లవర్‌తో వంటకాలు చేసేటప్పుడు అందులో కాసిని పాలు కలిపితే వంట మరింత రుచిగా ఉంటుంది.

**చెలి చిట్కా**

# ఆవాలతో నొప్పులు మాయం!



ఆవాలను, ఆవ పిండిని రకరకాల వంటకాల్లో వేసుకుని తినడం అందరికీ తెలిసిందే. అయితే ఇవి శరీర లోపలి ఆరోగ్యానికి ఎంత మంచివో, శరీరం పైభాగంలో తలెత్తే రకరకాల నొప్పులు, అలసిన కండరాలకు మంచి మందులా పని చేస్తాయంటున్నారు భారత సంప్రదాయ వైద్య నిపుణులు. స్నానం చేసే ముందు నీళ్లల్లో రెండు టేబుల్‌స్పూన్ల ఆవ పొడితో పాటు కొద్దిగా ఎప్సమ్ సాల్ట్‌ను నీళ్లలో వేసి ఆ నీళ్లతో స్నానం చేస్తే నొప్పులు పోతాయి. ఆవాల్లో ఉండే సల్ఫర్ శరీరంపై చర్మ ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. నొప్పి, వాపును తగ్గిస్తుంది. చర్మంలో రక్తప్రసరణ బాగా జరిగేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల అలసట నుంచి సాంత్వన పొందుతారు. ❑

# తల్లితండ్రుల కలహాం పిల్లలకు శాపం

**వ్యధ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న :** కట్టుకున్న భర్త కాదంటున్నారు. కన్న కొడుకు మాట వినడంలేదు. మనసు నిలకడ తప్పింది. దిగులు కలవరపరుస్తోంది. జీవితం నిస్సారంగా ఉంది. బతుకు మీద ఆశ చచ్చి పోయింది. ఆత్మహత్యే శరణ్యం అనిపిస్తోంది. కడుపు తీపి బతకమంటోంది. మానసిక సంఘర్షణల మధ్య నలిగిపోతున్నాను. ఈ పరిస్థితుల మధ్య మనసుకు నియంత్రించురకోవడం ఎలాగో తెలియడం లేదు. నా వయస్సు 40 ఏళ్ళు డిగ్రీ చదివాను. మాది మధ్య తరగతి కుటుంబం కావడంతో ఉన్నత చదువులు కదివించలేక పెళ్ళి చేశారు. మావారు కూడా డిగ్రీ చేసి చిన్న వ్యాపారం చేసేవారు. ఉన్నంతలో ఫరవాలేదని, భార్యాపిల్లల్ని పోషించగలరని భావించి మా తల్లిదండ్రులు ఆయనకిచ్చి పెళ్ళి చేశారు. పెళ్లయిన ఏడాది మా కాపురం సజావుగా సాగింది. ఆరు మాసాలకు గర్భందాల్చాను. నేను గర్భవతిగా ఉన్న సమయంలో మావారు, అతని బంధువుల అమ్మాయితో పరిచయం పెంచుకున్నారు. ఆమెకు పెళ్ళి కానప్పటికి పెళ్లయిన మావారి పట్ల ఆకర్షితురాలయింది. నేను ప్రసవంకోసం మా పుట్టింటికి వెళ్ళిన దశలో వారిద్దరి మధ్య బంధం బలపడింది. ఒకరిని ఒదిలి ఒకరు ఉండలేని స్థితికి వచ్చారు. మాకు ఒక బాబు పుట్టాడు. మూడు నెలల తరువాత పుట్టింటినుంచి వచ్చాను. అయితే మావారు నా పట్ల విసుగు ప్రదర్శిచడం ప్రారంభించారు. అనవసరంగా అలిగిపోవడం రాత్రుల్లో ఇంటికి రాకపోవడం జరిగేది. కొన్నాళ్ల తరువాత ఆయన ప్రర్తనకు కారణం అర్థమయ్యింది. ఆయన ఆమె మొజులో పడి నన్ను విస్మరిస్తున్నారని తెలుసుకున్నాను. దీంతో నేను సహించలేక గొడవ పడటం ప్రారంభించాను. ఒక దశలో అలిగి పుట్టింటికి వెళ్లిపోయాను. ఏడాది తరువాత బంధువుల జోక్యంతో తిరిగి ఇంటికి వచ్చాను. ఆయన అందరి మధ్య మారుతానని చెప్పినప్పటికి ఆమెను మరిచి పోలేదు. ఆమె తనను నమ్మిందని, పెళ్ళి కాని ఆమెకు అన్యాయం చేస్తే మంచిదికాదని అన్నారు. తనను కూడ పెళ్లి చేసుకుని ఇంటికి తీసుకొస్తానని, ఇద్దరిని పువ్వుల్లో పెట్టి చూసుకుంటానని నమ్మించారు. ఇక చేసేదిలేక, ఉన్న ఒక బిడ్డకోసం ఆయన మాట విని ఆమెను మాతో కలిసి ఉండేందుకు సమ్మతించాను. మా వారికి మందు కూడా అలవాటు కావడంతో ఇంట్లో గొడవలు ఎక్కువయ్యాయి. ఐదేళ్ల పాటు ఆయన్ను భరిస్తూ అందరం ఒకే ఇంటిలో ఉన్నాము. అయితే రోజు రోజుకు అతని వేధింపులు ఎక్కువ కావడంతో బిడ్డతో సహా అలిగి పుట్టింటికి వెళ్లి పోయాను. ఇక అతనితో కలిసి కాపురం చేయలేనని మా అమ్మ, నాన్నలకు తేల్చి చెప్పాను. కాదంటే ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరొక మార్గం లేదని చెప్పాను. అప్పటికే మిలిటరీలో పని చేస్తున్న మా అన్నయ్య ఇంటికి వచ్చేసారు. రిజర్వేషన్‌లో ఒక బ్యాంకులో సెక్యూరిటీగా చేరారు. నా సమస్యకు సానుకూలంగా స్పందించారు. కొంత ఆర్థిక సహాయం చేసి, ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం ఇప్పించారు. దీంతో నేను పూర్తిగా నా భర్తకు దూరమై కష్టపడి నా బిడ్డను చదివించుకుంటున్నాను. ప్రభుత్వ సహాయంతో ఒక ఇల్లు కూడ కట్టుకున్నాను. అయితే నా కుమారుడు ఇంటర్ మొదటి సంవత్సరం అన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. అతన్ని ఇంజనీరింగ్ చదివాంచాలని ఎంపిసి గ్రూపులో చేర్పించాను. పదవ తరగతి వరకు బాగా చదివిన వ్యక్తి ఇంటర్‌లో ఒక సబ్జెక్టు కూడ పాస్ కాకపోవడంతో అనుమానం వచ్చి ఆరాతీసాను. అతనికి గంజాయి అలవాటు అయ్యిందని తెలిసింది. కొందరితో కలిసి చెడుతిరుగుళ్ళకు వ్యసనాలకు బానిస య్యాడని అర్థమయింది. నేను ఎంత చెప్పినా అతను మాట వినడం లేదు. హితవు చెపితే నన్నే దూషిస్తున్నాడు. అంత ఉత్తమ రాలైతే భర్తను వదిలేసి, తనను తండ్రి లేని బిడ్డగా ఎందుకు చేశావని వాదిస్తున్నాడు. ఈ స్థితిలో ఉన్న నా కొడుకుని ఎలా దారి తెచ్చు కోవాలో మార్గం చూపగలరు.

- ఒక సోదరి, అనంతపురం..



**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. సహజంగా కుటుంబ సమస్యలు, దాంపత్య కలహాలు పిల్లలకు శాపాలుగా మారతాయని చెప్పక తప్పదు. భర్తకు దూరమైన ఒక ఇల్లాలి మీద సమాజం చిన్న చూపు చూస్తుంది. తోటి పిల్లలకు కూడా తండ్రి దూరమైనపిల్లల్ని ఆటపట్టిస్తుంటారు. అలాగే తండ్రికి దూరమైన పిల్లల్లో ఆత్మన్యూతా భావం ఉండే అవకాశాలు ఉంటాయి. ఈ నేపథంలో పిల్లల్లో ప్రవర్తనా లోపాలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. అంటే ప్రతివారికి ఇలాగే ఉంటుందని చెప్పాలేము. ఎక్కువ శాతం పిల్లల్లో ఇలాంటి సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే పరిస్థితులను వివరించి, సామాజిక స్పృహకలిగించి, లోకం పోకడ తెలియజేస్తే వారిలో వివేకం కలిగి వికాసం పొందుతారు. నిజానికి మీరు త్యాగమూర్తి. చిన్నతనంలోనే భర్త ఒదిలివేసినా, బిడ్డకోసం మీరు ఒంటరిగా ఉండటం గొప్ప విషయం. అయితే వ్యసనాలకు బానిసైన మీ అబ్బాయి తనను తాను కాపాడుకోవడానికి మీపై తిరుగుబాటు చేస్తున్నాడని భావించాలి. వ్యసనపరులు వివేకం, విజ్ఞత కోల్పోయి వ్యవహరిస్తుంటారు. కాబట్టి మీ అబ్బాయిని వెంటనే సైకాలజిస్టుకు చూపండి. తీవ్రతను బట్టి అవసరమైతే సైకియాట్రిస్టు వద్ద చికిత్స చేయించండి. కొద్ది రోజుల్లోనే అతనిలో మార్పు వస్తుంది. సరైన కౌన్సెలింగ్, మార్గ దర్శనం చేస్తే ఒక లక్ష్యం ఏర్పరచుకుంటారు. అందరి లాగే చదువుకుని బాగుపడుతాడు. ❑

# నన్ను మరచు వారిని..

**ఆధ్యాత్మికం**




సాయి లీలలు- సమాధి పూర్వం జరిగినా, సమాధి అనంతరం జరిగినా ఒకటిగానే ఉంటాయి. ఏదో ఒక ఉదాత్త లక్షణాన్ని అలవరచుకోమంటాయి భక్తులను. శ్రీ ఏ.వీరయ్య హైదరాబాలో నివసించే సాయి భక్తుడు. పబ్లిక్ సెక్టారులో ఆఫీసరు హోదాలో పని చేస్తున్నాడు. రష్యాకు ఇంజినీర్లను ఆయన 10 మార్చికల్లా పంపవలసి ఉన్నది. అందుకొరకు ఢిల్లీలోని వారితో మాట్లాడుతూనే ఉన్నాడు. సాయి భక్తుడు కనుక సాయిని ప్రార్థించి ఢిల్లీ బయలుదేరాడు. ఆయన ఢిల్లీకి వెళ్లటం మొదటిసారి. గెస్టు హౌస్‌లో వసతి దొరకింది. ఇదంతా సాయి కరుణే అనుకున్నాడు 25 ఫిబ్రవరిన. రష్యా ఎంబిసికి వెళ్లాడు. పనులన్నీ చక చక్క జరిగాయి. రెండవ తేది మార్చినాడు వచ్చి, ఆ ఇంజినీర్ల వీసాలు తీసుకు వెళ్లండి అని చెప్పారు. ఈలోగా తన తండ్రి పిండ ప్రదానం చేద్దామనే తలంపు వచ్చింది. భాష రాకున్నా బస్సు ఎక్కి హరిద్వార్ చేరాడు. ఎవరో ఒక పురోహితుడు వెతుక్కుంటూ వచ్చినట్టుగా వచ్చాడు. ఆ పురోహితుడే పిండ ప్రదానం ఏర్పాట్లు అతి చవకగానూ, చక్కగానూ చేశాడు. అన్ని పనులు తన చాకచక్యంతోనే జరిగాయని భావించి సాయిని విస్మరించాడు. నామస్మరణ చేయలేదు. ఊది దరించలేదు. ఇదంతా అహం భావం. సాయిని చిన్న చూపు చూడటం కాదు. ఏది ఏమైనా అహం భావం ఆయనలో పొరవలె కప్పింది. 2వ తారీకున ఎంబసికి వెళ్లాడు. ఆఫీసరు ఇతనని కలిసేందుకు కూడా అనుమతించలేదు. తన పని పూర్తి అవ్వటానికి ఇంకా ఎంతో కాలం పట్టేట్టు కనిపించింది. చివరకు బసకు చేరగానే సాయినాథుడు మనసులో మెదిలాడు. తాను సాయిని మరునాడు ఎంబిసికి వెళ్లాడు. ఆ రోజూ అదే తంతు కాని, నిన్నటికి ఇప్పటికి తేడా ఉన్నది. నిన్న 'తాను' భయపడ్డాడు. నేడు సాయి రక్షణ తనకున్నదని గ్రహించాడు. రేపు రమ్మన్నారు మరల. ఆ రోజు కూడా అదే తంతు కావచ్చు. వీసాలతో 5వ తేదీన హైదరాబాదులో ఉండాలి. ఆ రోజు ఆఫీసు మూసే ముందు ఎవరో కలసి అతని సమస్యను తెలుసుకొని కొన్ని క్షణాలలోనే అతని పని పూర్తి చేసి పెట్టాడు. ముదుగా అనుకున్నట్టుగానే వీసాలతో 5వ తేదిని హైదరాబాదు చేరాడు. మాయ మనలను ఏర్పకుండునట్లు సాయిని మనం మనసార ప్రార్థిద్ధాం !

- యం.పి.సాయినాథ్

# గంగూలీకి జెడ్‌కేటగిరీ భద్రత



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి బెంగాల్‌ప్రభుత్వం సెక్యూరిటీని పెంచింది. ఆతడికి జడ్‌కేటగిరీ భద్రత కల్పించాలనినిర్ణయించింది. ఇప్పటివరకూ గంగూలీకి వైకేటగిరీ సెక్యూరిటీ రక్షణ ఉండగా ఆగడువు ముగియడంతో భద్రతను మరింతపెంచాలని మమతా బెనర్జీ ప్రభుత్వంనిర్ణయించింది. ఇకపై గంగూలీకి ఎనిమిదినుంచి పదిమంది పోలీసులు అన్నివేళలా రక్షణగా ఉంటారు. తనకు భద్రత పెంచాలని గంగూలీ కోరకపోయినా ఆతడికి మరింతభద్రత అవవసరమని ప్రభుత్వమే భావించింది. వివిపిల సెక్యూరిటీ గడువు ముగియడంతో సమీక్షించిన అధికారులు గంగూలీ సెక్యూరిటీని జడ్‌కేటగిరీకి పెంచాలనినిర్ణయించారు. ఇప్పటివరకూ గంగూలీకి స్పెషల్‌బ్రాంచ్‌నుంచి ముగ్గురు పోలీసులు రక్షణ కల్పించగా శాంతిభద్రతలకు చెందిన మరో ముగ్గురు ఆయన నివాసం వద్ద కాపాల ఉంటున్నారు. ఢిల్లీడేర్‌డెవిల్స్ క్రికెట్ డైరెక్టర్గఆ న్న దాదా మే 21న కోల్‌కత్తాకు తిరిగొస్తాడు. అప్పటినుంచి జడ్‌కేటగిరీ రక్షణ కల్పించనున్నట్లు బెంగాల్ అధికారులు తెలిపారు. గతంలో మహేంద్ర సింగ్‌దోనీకి కూడా జడ్‌కేటగిరీభద్రత కల్పించారు. దాడులు జరగొచ్చన్న నిఘా సమాచారం ఉంటే సహజంగానే భద్రతను పెంచుతారు. ధోనీకి ఇంటెలిజెన్స్ సూచనలతో జడ్‌కేటగిరీ కల్పించారు. ముప్పులేదని తెలియడంతో మళ్లీ వైకేటగిరీకి తరలించారు. ఇపుడు గంగూలీభద్రతను పెంచడాన్నిబట్టిచూస్తే ఆతడికి ప్రాణహాని ముప్పు ఉందా అని అనుమానం రేకెత్తుతోంది. బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో దాదాకు స్నేహపూర్వక సంబంధాలున్నాయి.



# ఆర్సీబీతో అమీతుమీకి సన్‌రైజర్స్ రెడీ

## నేడు ఉప్పల్‌లో 65వ ఐపిఎల్ మ్యాచ్

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌మరో ఆసక్తికరకపోరుకు సిద్ధమైంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ భవిష్యత్తు తేలుతుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసునుంచి తప్పుకున్న సన్‌రైజర్స్ విజయాలతో ఈసీజన్‌ను మెరుగ్గా ముగించాలనిచూస్తోంది. ఈమ్యాచ్ గెలవడమే కాకుండా తమతోపాటు ఆర్సీబీని ఇంటికి తీసుకెళ్లాలని చూస్తోంది. మరోవైపు ఆర్సీబీకి కూడా ఇది దూఆర్‌డై మ్యాచ్. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈమ్యాచ్ తప్పకుండా గెలవాలి. ఓడితేమాత్రం ఇంటిదారి పట్టాల్సిందే. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన చూపించిన ఆర్సీబీ 112పరుగుల భారీ తేడాతోగెలిచి అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి వెళ్లింది. ఇదేజోరులో సన్‌రైజర్స్‌ను చిత్తుచేసి ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపరుచుకోవాలనిచూస్తోంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్‌మాత్రం బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్ ఇవ్వాలనిచూస్తోంది. గత మ్యాచ్‌లో గ్లెన్‌ఫిలిప్స్‌పై వేటువేసిన ఆరెంజ్ ఆర్మీ సన్వీర్‌సింగ్‌కు అవకాశం ఇచ్చింది. అయితే ఘోరంగా విఫలం అయ్యాడు. ఈక్రమంలోనే 13.25 కోట్లు పెట్టి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్‌కు మరోఛాన్స్ ఇవ్వాలని టీమ్‌మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఆతడు జట్టులోకి వస్తే ఫజల్‌హక్ ఫరూకీ బెంచ్‌కేపరిమితం అవుతాడు. ఆతనిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్ బరిలోకి రావచ్చు. సన్వీర్‌సింగ్‌ను కూడా పక్కనపెట్టవచ్చు దారుణంగా విఫలం అయిన మయాంక్ అగర్వాల్‌మరోసారి బెంచ్‌కేపరిమితంకానుండగా అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ అభిషేక్‌శర్మ ఓపెనింగ్‌కు వస్తారు. రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెన్, మిడిలార్డర్ బాధ్యతలు పంచుకుంటారు. బ్రూక్‌కు మరో ఛాన్స్ ఇస్తే ఆతడు మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. నటరాజన్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడుకుంటారు. భువనేశ్వర్‌కుమార్ పేస్‌బాధ్యతలు తీసుకుంటే మయాంక్ మార్కండే స్పిన్నర్‌గా వస్తాడు. ఇక తుదిజట్టు అంచనాల్లో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, హ్యారీబ్రూక్, గ్లెన్‌ఫిలిప్స్, హెన్రిచ్‌క్లాసెన్, అబ్దుల్ సమద్, సన్వీర్‌సింగ్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్, భువనేశ్వర్‌కుమార్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండేలు ఉంటే ఇంపాక్ట్‌ప్లేయర్‌గా టి.నటరాజన్ వ్యవహరిస్తాడు.

# మళ్లీ మళ్లీ అదే తప్పుచేసారు..

## ముంబయి బౌలింగ్‌పై కోచ్ అసహనం

**ముంబయి:** లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి బౌలర్లు ధారాళంగా పరుగులు ఇచ్చుకోవడంపై జట్టు బౌలింగ్‌కోచ్ షేన్‌బాండ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. లక్నో 17 ఓవర్లకు 123/3 స్కోరుతో ఉంటే చివరి మూడు ఓవర్లలో ఏకంగా 54 పరుగులు రాబట్టింది. ముంబయి బౌలర్‌క్రిస్ జోర్డాన్ ఒకేఓవర్‌లో 24 పరుగులు ఇచ్చాడు. దీనితో లక్ష్యం ఒక్కసారిగా పెరిగింది.



ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ మార్నస్ స్టొయినిస్ కీలక ఇన్నింగ్స్ ఆడి 89 పరుగులుచేసాడు. దీనితో తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో 20 ఓవర్లకు 177 పరుగులు చేసింది. మూడు వికెట్లు నష్టపో యింది దీనిపై ముంబయి బౌలింగ్‌తీరుపై షేన్‌బాండ్ అసహనంవ్యక్తంచేసాడు. అనుకున్న ప్రణాళికలతో బౌలింగ్‌చేయడంలో మా బౌలర్లు విఫలంకావడం తీవ్ర నిరుత్సాహానికి గురిచేసింది. మార్నస్ వంటి బ్యాటర్‌క్రీజులో ఉంటే ఏంచేయాలనేదానిపై స్పష్టతతోనే ఉన్నాం. కానీ చివరిలో నిలకడగా బౌలింగ్‌చేయలేకపోయాం జట్టుప్లాన్‌ప్రకారం బ్యాటర్లు మన ప్లేస్‌మెంట్‌కు అనుకూలంగా షాట్లు కొట్టేలా బౌలింగ్‌చేయాలి. అప్పుడే వారికి పరుగులు రావడంకష్టంగా ఉంటుంది.స్టొయినిస్‌ను తీసుకుంటే ఆతడు స్ట్రెయిట్‌గా ఆడతాడు. ఆతడికిఅలాంటి బంతులు వేయకుండా ఉండాలి. ఇరుజట్లలో ప్రధాన వ్యత్యాసం చివరి ఓవర్లే. ప్రతి మ్యాచ్‌కు ముందు సన్నద్ధతతో పొరపాట్లగురించి గుణపాఠాలునేర్చుకుంటూ ఉంటాం. కానీ ఈమ్యాచ్‌లోమాత్రం చేసిన తప్పిదాలనే పునరావృతంచేసాం. ఇదే తీవ్రంగా నిరాశపరిచిందన్నాడు.

# ముంబయి టీమ్ వధేరాకు వింత పనిష్మెంట్!



**ముంబయి:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ఆటతోనేకాకుండా గ్రౌండ్ వెలుపల జరిగే విషయాలతోకూడా వార్తల్లోకి వస్తోంది. రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ చాహల్‌చేసే రీల్స్, ఇతర ఆటగాళ్ల సరదా వ్యవహారాలు అన్నీ ప్రేక్షకులకు చేరువచేస్తున్నాయి లీగ్‌ఫ్రాంచైజీలు. ముంబయి ఇండియన్స్ జట్టు ఆటగాడు నేహాల్ వధేరాకు ఆ టీమ్ ఒక వింత శిక్షను వేసింద.ఇ జట్టు మ్యాచ్‌కుముందుకానీ ప్రాక్టీస్‌కు ముందుకానీ టీమ్ మీటింగ్‌లు ఏర్పాటుచేస్తాయి. ముంబయి సైతం లక్నోతో మ్యాచ్‌కు ముందు బ్యాటర్లతో మీటింగ్ ఏర్పాటుచేసింది. అయితే ఈ సమావేశానికి నేహాల్ వధేరా ఆలశ్యంగా వచ్చాడట. దీనితోముంబయి టీమ్ నేహాల్‌కు వింతశిక్ష వేసింది. క్రికెట్ ఆడే సమయంలో ధరించే ప్యాడ్స్‌తో ఎయిర్‌పోర్టుమొత్తం తిరగాలని హుకుంజారీచేసింది. టీమ్ వేసిన శిక్షను ఆడుతూ పాడుతూ నవ్వుతూ పాటించేసాడు వధేరా. ఎయిర్‌పోర్టులో ప్యాడ్‌లతోనే అందరితోను కలియతిరిగాడు. ఈ విడియోలు ఇపుడు టీమ్ ఫ్రాంచైజీ సోషల్‌మీడియాలోవైరల్‌చేసింది. ఐపిఎల్‌సీజన్‌లో నేహాల్ వధేరా ముంబయి ఇండియన్స్ తరపున అరంగేట్రంచేసాడు. తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగి 214 పరుగులుసాధించాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌పై 64, ఆర్సీబీపై 52 పరుగులతో గుర్తింపు పొందాడు.

# నాన్నకోసమే ఈ మ్యాచ్ ఆడా

## మోహిసిన్‌ఖాన్ కన్నీటిపర్యంతం



**లక్నో:** ముంబయి ఇండియన్స్ లక్నో సూపర్‌జెయింట్స్‌మధ్య జరిగిన ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌కు మ్యాచ్‌పోకుండా లక్నో బౌలర్ మొహిసిన్‌ఖాన్ అద్భుత బౌలింగ్‌చేసాడు. ముంబయి జట్టు గెలవడానికి చివరి ఆరుబంతుల్లో 11పరుగులుచేయాల్సిరావడంతోమ్యాచ్‌ను కాపాడుకునేందుకు ఖాన్ అవిరళకృషి చేసాడు. హిట్టర్లు కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌క్రీజులో ఉన్న సమయంలోకూడా మెహిసిన్‌ఖాన్ మ్యాచ్ చేజారకుండాచూసాడు. కట్టుదిట్టంగా బంతులువేసాడు. చివరి ఓవర్‌లో ఐదు పరుగులే ఇచ్చాడు. ముంబయి ఇండియన్స్‌కు విజయాన్ని దూరంచేసాడు. మ్యాచ్ అనంతరం మొహిసిన్‌ఖాన్ కన్నీటిపర్యంతం అయ్యాడు. పదిరోజులుగా తన తండ్రి ఐసియులో ఉన్నాడని, అత్యవసర ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లు తెలిపాడు. నాన్నకోసమే ఈ మ్యాచ్ ఆడానని, ఆయన దాన్నిచూసి ఉంటాడనుకుంటున్నట్లు తెలిపాడు. గాయాలవల్ల ఏడాదికాలంగా తానుసైతం క్రికెట్‌కు దూరం అయ్యానని, గడ్డుపరిస్థితులను ఎదుర్కొన్నానని, అన్నాడు. వాటన్నింటినీ అధిగమించేలా మ్యాచ్‌ను కాపాడుకోడం ఆనందంగా ఉందన్నాడు.

# ట్రోలింగ్ మాహక్కు అన్నట్లు చేస్తున్నారు..

## సోషల్‌మీడియాపై రాహుల్ ఆవేదన



**ముంబయి:** టీమిండియా క్రికెటర్ కెఎల్‌రాహుల్ సోషల్‌మీడియా ట్రోలింగ్‌పై ఆవేదన చెందాడు. ఏడాదికాలంగా రాహుల్ లక్ష్యంగా సోషల్‌మీడియాలో విపరీతమైన ట్రోలింగ్‌జరుగుతోంది. చాలవరకూ పట్టించుకోపోయినా ఏదో ఒక సమయంలో ట్రోలింగ్ తనపై ప్రభావంచూపుతున్నదని తానే స్వయంగా వెల్లడించాడు. ఐపిఎల్‌లో ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం గాయపడిన కెఎల్‌రాహుల్ టోర్నీకి దూరం అయ్యాడు. లండన్‌లో రాహుల్‌కు సర్జరీ జరిగింద.ఇ సర్జరీ అనంతరం రాహుల్ ది రణ్‌వీర్‌షోలో మాట్లాడుతూ ఈ ట్రోలింగ్ తనతోపాటు కొంతమంది ఇతర ప్లేయర్స్‌నుకూడా అప్పుడప్పుడూ ప్రభావితంచేస్తోందని అన్నాడు. ట్రోలింగ్ వారి హక్కు అన్నట్లు వ్యవహరిస్తున్నాడని అసహనం వ్యక్తంచేసాడు. మాకు మద్దతు అవసరమైన సమయంలో అభిమానులు తాము ఏది అనుకుంటే అదే అనే హక్కు అన్నట్లు వ్యవహరిస్తారు. కానీ ఆ వ్యక్తి ఎలాంటిపరిస్థితుల్లో ఉన్నాడని ఎవరూ ఆలోచించరు. మేమెవరం కూడా చెత్తగా ఆడాలనికోరుకోమని, ఇదే మా జీవితం అని మేం చేసేది ఇదే నాకు క్రికెట్ తప్ప మరేమీ తెలియదని వెల్లడించాడు. నేనుచేసేది క్రికెట్ ఆడటమే. నేను నాగేమ్‌పై సీరియస్‌గా లేనని లేదా కఠినంగా శ్రమించడంలేదని ఎవరైనా ఎలా అంటారు. స్పోర్ట్స్‌లో అలా కష్టానికి తగిన పలితం వచ్చే అవకాశం ఉండదని నేను ఎంత కష్టపడినా ఫలితం నాకు అనుకూలంగా రాకపోయే అవకాశాలు కూడా ఉంటాయని రాహుల్ అన్నాడు.

# అదానీపై సెబీకి సుప్రీం గడువు

**న్యూఢిల్లీ, మే 17:** అదానీ గ్రూప్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై దర్యాప్తును పూర్తి చేయడానికి బుధవారం సుప్రీం సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాకి ఆగస్టు 14 వరకు అదనంగా మూడు నెలల గడువు ఇచ్చింది. గౌతమ్ అదానీ నేతృత్వంలోని గ్రూప్ స్టాక్ ధరల తారుమారు ఆరోపణలపై దర్యాప్తునకు సంబంధించి తాజా స్థితి నివేదికను దాఖలు చేయాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సెబీని ఆదేశించింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం, ఈ విషయంలో కోర్టుకు సహకరించడానికి వీలుగా తమకు సమర్పించిన జస్టిస్ ఎఎం సప్రే కమిటీ నివేదికను అందరికి అందుబాటులోఉంచాలని సెబీకి స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జులై 11కు వాయిదా వేసింది. అంతకుముందు ఈఅంశంపై విచారణకు మరింత సమయం కావాలని సెబి జులై 25న సుప్రీం కోర్టు



ను కోరింది. జులై 31లోగా తన నివేదికను సమర్పించాలని రెగ్యులేటర్‌ని సుప్రీంగతంలో ఆదేశించింది. జనవరిలో అదానీ గ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి షేర్లను కృత్రిమంగా కొనిపిస్తూ వాటి ధరలను పెంచుకుంటూ పోయిందని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీని కారణంగా అదానీ గ్రూప్ షేర్లు 70శాతం వరకు పడిపోయాయి. అంతేకాకుండా ఇన్వెస్టర్లు కూడా లక్షల కోట్ల మేర సంపదను కోల్పోయారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ వ్యవహారంపై కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో తమకు నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశిస్తూ 2నెలలు గడువు విధించింది.

## యేడాది దాటినా కోలుకోని ఎల్‌ఐసి షేర్లు

**ముంబై, మే 17:** భారత ఈక్విటీ మార్కెట్లో ఎల్‌ఐసి లిస్టింగ్‌ను గేమ్ చేంజర్‌గా అభివర్ణించారు. రూ.21వేల కోట్ల సమీకరణతో భారత ఐపిఒ చరిత్రలో అతిపెద్ద ఇష్యూగా రికార్డులోకి ఎక్కింది. బీమా పరిశ్రమ దిగ్గజంగా అభివర్ణించారు నిపుణులు. తిరుగులేని మార్కెట్ వాటా ఎల్‌ఐసి సొంతమన్నారు. అనలిస్టులు ఇలా రకరకాల విశ్లేషణలు చెప్పారు. దీర్ఘకాలం కోసం సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని సూచించారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐపిఒ ఇష్యూ ధరపై రిటైల్ ఇన్వెస్టర్లు, పాలసీదారులకు అదనపు డిస్కౌంట్ కూడా ఇచ్చారు. అసలు ఇష్యూ ధర రూ.949. దీనిపై రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.45 డిస్కౌంట్, పాలసీదారులకు



రూ.60 డిస్కౌంట్ ఇచ్చారు. డిస్కౌంట్ పోను రిటైల్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరు రూ.904, పాలసీదారులకు రూ.889 పడింది. 2022 మే 17న లిస్ట్ అయింది. రూ.920 గరిష్టాన్ని నమోదు చేసింది. ఇక అంతే, ఆ తర్వాత తిరిగి ఆ ధరను ఇంత వరకు చేరుకోలేకపోయింది. అక్కడి నుంచి రూ.530 వరకు పడిపోయింది. ప్రస్తుతం రూ.568 వద్ద ట్రేడవుతోంది. సుమారు 38శాతం తక్కువకే ఎల్‌ఐసి షేరు ఇప్పుడు అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు మార్కెట్ విలువపరంగా రూ.2.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. గత యేడాది కాలంలో నష్టాలు తెచ్చిపెట్టిన బ్లూ చిప్ స్టాక్స్‌లో ఇదీ ఒకటిగా నిలిచింది. మార్చి త్రైమాసికంలో మ్యూచువల్ ఫండ్స్ ఎల్‌ఐసిలో తమ వాటాను కొంతమేర అమ్మేశాయి. ఎఫ్‌ఐఐలు కూడా వాటాలు తగ్గించుకున్నారు. మంచి చౌక బేరమూ అన్నట్లు రిటైల్ ఇన్వెస్టర్లు తమ వాటాని 1.92 శాతం నుంచి 2.04శాతానికి పెంచుకున్నారు. జియోజిట్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇప్పటికీ దీర్ఘకాలం కోసం ఈ షేరును సిఫారసు చేస్తోంది. కాకపోతే పరుగులు పెట్టేంత లాభాలను ఆశించొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

# వాణిజ్యం

## ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు

**ముంబై, మే 17:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు తగ్గాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ స్కీములు ఏప్రిల్‌లో రూ.6,480 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గత నెలతో పోలిస్తే మూడోవంతు పెట్టుబడులు తగ్గాయి. ఇది గత 12 నెలల సగటు కంటే 47శాతం తక్కువ. గత యేడాది నవంబర్ తర్వాత ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు తగ్గుతున్నాయి. లార్జ్‌క్యాప్‌ఫండ్లలోకి పెట్టుబడులు భారీగా తగ్గాయి. మార్చి నెలలో రూ.911 కోట్లుగా ఉన్న పెట్టుబడులు ఏప్రిల్‌లో రూ.53 కోట్లకు పడిపోయింది. స్మాల్ క్యాప్ ఫండ్లలో మార్చిలో రూ.2,430 కోట్లుగా ఉండగా, ఏప్రిల్‌లో రూ.2,218 తగ్గింది. మిడ్‌క్యాప్ ఫండ్లలో మార్చిలో రూ.2,182 కోట్ల పెట్టుబడులు రాగా, అవి ఏప్రిల్‌కు రూ.1,782 కోట్లకు తగ్గాయి. గత కొన్ని సంవత్సరాలలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు అస్థిరంగా ఉన్నాయి. ఏప్రిల్ 2022లో రూ.15,890 కోట్ల ఇన్‌ఫ్లోలు రాగా, ఏప్రిల్ 2021, 2020లో ఇన్‌ఫోలు వరుసగా 3,437 కోట్లు, 6,213 కోట్లుగా ఉన్నాయి. అయితే ఏప్రిల్ 2020 కొవిడ్ సంక్షోభం బలహీనంగా ఉంది. నెలవారీ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు స్వల్పంగా తగ్గి 13,727 కోట్లకు పడిపోయింది. ఏప్రిల్‌లో నమోదైన కొత్త సిప్‌ల సంఖ్య 1.9 మిలియన్లుగా ఉంది. మ్యూచువల్ ఫండ్ ఫోలియోలు 146.4 మిలియన్ల ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి.

## భారత్‌కు టెస్లా ప్రతినిధుల రాక!

**న్యూఢిల్లీ, మే 17:** అత్యాధునిక టెక్నాలజీ, స్వచ్ఛ ఇంధనం, నాణ్యతతో కూడిన కార్లకు టెస్లా పెట్టింది పేరు. ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్లకు ఉన్న క్రేజే వేరు. చైనా, అమెరికా మార్కెట్లలో వీటి హవా కొనసాగుతోంది. అయితే ఇప్పటి వరకు భారత్‌లోకి మాత్రం ఇవి ప్రవేశించలేదు. మన దేశ రోడ్లపై వీటి ప్రయాణాన్ని ఆస్వాదించాలని చాలా మంది ఆసక్తిగా వేచి చూస్తున్నారు. కానీ ధర పెద్ద అడ్డంకిగా మారింది. ఈ క్రమంలో భారత్‌లో టెస్లా ప్రవేశంపై గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. తాజాగా దీనిపై ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. టెస్లాకు చెందిన కొంతమంది సీనియర్ ఉన్నతోద్యోగులు ఈ వారంలోనే భారత్‌లో పర్యటించనున్నట్లు తెలిసింది.



కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన కీలక అధికారులతోనూ వీరు భేటీ అయ్యే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. అయితే దీనిపై ఇటు ప్రభుత్వం నుంచి కానీ, అటు టెస్లా నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. భారత్‌లో టెస్లా తమ కార్లను నేరుగా విక్రయించడం లేదు. అలాగే ఇక్కడతయారీ కూడా చేపట్టడం లేదు. కానీ కార్ల తయారీకి కావాల్సిన కొన్ని పరికరాలను మాత్రం భారత్ నుంచి సమకూర్చుకుంటోంది. దీని మరింత విస్తరించే దిశగా తాజాగా చర్చలు జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది. భారత్‌లో సోనా గ్రూప్ టెస్లాకు డిఫరెన్షియల్ గేర్లను అందిస్తోంది. అలాగే సంధార్ టెక్నాలజీస్ పలు ఇతర పరికరాలను అందిస్తోంది. పరిశ్రమవర్గాలు మాత్రం టెస్లా ప్రతినిధుల రాకకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. టెస్లా ప్రతినిధులు కేవలం పరికరాల సేకరణ విస్తరణకు మాత్రమే పరిమితం కాకపోవచ్చని భావిస్తున్నారు.

## 'ఫ్యూచర్' రేసు నుంచి తప్పుకున్న రిలయన్స్, అదానీ!

**ముంబై, మే 17:** దేశంలోని రెండు అతిపెద్ద సంస్థలు రిలయన్స్ రిటైల్, అదానీ గ్రూప్‌లు దివాలా ప్రక్రియలో ఉన్న ఫ్యూచర్ రిటైల్ (ఎఫ్‌ఆర్‌ఎల్) కోసం తుది బిడ్డింగ్ ప్రక్రియ నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది. ఫ్యూచర్ రిటైల్‌ను దక్కించుకునేందుకు అంతగా తెలియని కంపెనీల నుంచి చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆరు బిడ్డు వచ్చాయని పలు నివేదికలు తెలిపాయి. వాటిలో రియాల్టీ సంస్థ స్పేనస్ మంత్ర కంపెనీ అత్యధిక మొత్తానికి వేలం వేసింది. మిగిలిన బిడ్డర్లలో పినాకిల్ ఎయిర్, పాల్గన్ టెక్ ఎల్‌ఎల్‌సి, లెహర్ సొల్యూషన్స్ కంపెనీలు విడివిడిగా ఫ్యూచర్ రిటైల్ కొనుగోలు కోసం దరఖాస్తులను సమర్పించాయి. అలాగే గుడ్‌విల్ ఫర్నీచర్, సర్వాభిష్ట ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇతర బిడ్డర్ల జాబితాలో ఉన్నాయి. ఫ్యూచర్ రిటైల్ కోసం మొత్తం 49 ఆసక్తి వ్యక్తీకరణలు వచ్చాయి. గతంలో రిలయన్స్ రిటైల్, అదానీ గ్రూప్ కంపెనీలు ఇఓఐని సంపరించిన బిడ్డర్లలో ఉన్నాయి. గత నెలలో కార్పొరేట్ దివాలా పరిష్కార



ప్రక్రియను పూర్తి చేసేందుకు ఫ్యూచర్ రిటైల్‌కు అదనంగా 90 రోజుల సమయాన్ని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ మంజూరు చేసిన విషయం విదితమే.

## స్టాక్ సూచీలకు రెండో రోజూ నష్టాలే


**ముంబై, మే 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. మీడియా, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తగా, వాహన, ఎఫ్ఎంసిజి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. చివరికి సెన్సెక్స్ 371.83 పాయింట్ల నష్టంతో 61,560.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104.75 పాయింట్లు క్షీణించి 18,181.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీఎయిర్‌టెల్, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్



పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్ బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పారాదీప్ ఫాస్ఫేట్స్ ఆదాయం మార్చితో ముగిసిన త్రైమాసికంలో దాదాపు రెండింతపై 3,713.62 కోట్లరూపాయలకు చేరింది. అదేసమయంలో నికర లాభం మాత్రం 73.4 శాతం తగ్గి రూ.9.47 కోట్లకు పరిమితమైంది. కంపెనీ షేరు బుధవారం 4.05 శాతం క్షీణించి రూ.53.25 వద్ద నిలిచింది. బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో ఆరియోన్‌ప్రో సొల్యూషన్స్ షేరు బుధవారం 10శాతం ర్యాలీ చేసి రూ.582.45 వద్ద నిలిచింది.

## భారత్‌పైనే గ్లోబల్ కంపెనీల ఫోకస్

**ముంబై, మే 17:** కరోనా సమయంలో సెమీకండక్టర్ చిప్‌ల కొరత వల్ల చాలా కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా దిగుమతి ఆధారపడి భారత్ ఆటోమొబైల్ కంపెనీలు చాలా ఇబ్బందులు పడ్డాయి. దీంతో భారత్‌లో సెమీ కండకర్ చిప్ తయారు చేయాలని కొన్ని కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ప్రధాన గ్లోబల్ సెమీకండక్టర్ కంపెనీలు భారత్‌లోని ప్రతిష్టాత్మక సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌పై ఆసక్తిని వ్యక్తంచేశాయి. సమీప భవిష్యత్తులో అధికారికంగా ఆసక్తిని వ్యక్తంచేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



దీనికి సంబంధించి వచ్చే వారంలోగా ప్రకటనలు వచ్చే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. సెమీకండక్టర్ తయారీని ఆకర్షించడానికి భారత దేశం ప్రకటించిన ఇతర ప్రయోజనాలతో పాటు, ఫెడరల్, స్టేట్ సబ్సిడీలలో 10 బిలియన్ డాలర్లకుపైగా పోటీదారుల పరంగా ఇది ఫీల్డ్‌ను విస్తృతం చేస్తుంది. గ్లోబల్ సెమీకండక్టర్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలితాలను ఇచ్చాయి. కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్‌టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, సిలికాన్ వ్యాలీలో మూడు రోజులు పర్యటనలో సెమీకండక్టర్ స్పేస్‌లో 60కిపైగా కంపెనీలతో సమావేశమయ్యారు. భారతదేశం సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌పై భారీ విశ్వాసం ఉంది. మేము అనేక పెద్ద ఆటగాళ్ల నుంచి ఆసక్తిని పొందాము. మొత్తం పర్యావరణ వ్యవస్థ భారతదేశానికి రావాలని కోరుకుంటోంది అని రైల్వే మంత్రి వైష్ణవ్ అన్నారు. ఆర్థిక ప్రోత్సహకాలు, అధిక నాణ్యత ప్రతిభ, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు, కోర్‌చిప్ తయారీదారులలో మాత్రమే కాకుండా పరిశ్రమకు మద్దతు ఇచ్చే అనుబంధ యూనిట్లలో కూడా పెద్ద పెట్టుబడులను ఆకర్షించడానికి అనుకూలమైన విధానాలతోసహా సులభతరం చేస్తామనిప్రభుత్వం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.